తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 20.06.2024 | సంపుటి : 10 సంచిక : 341 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370







తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



14 రకాల పంటలకు
## స్వల్ప మద్దతు

అత్తెసరు ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం

ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్రమంత్రివర్గంలో నిర్ణయం

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** ఖరీఫ్ నేపథ్యంలో కేంద్ర సర్కారు 14 రకాల పంటలకు స్వల్ప మద్దతు ప్రకటించింది. వరితో పాటు 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయం

మిగతా 2లో..

## జూన్‌లో లోటు వర్షమే..



20 శాతం తక్కువ నమోదు:ఐఎండీ

**దిల్లీ(జనంసాక్షి):** జూన్ 1న రుతుపవనాల ఆగమనం తర్వాత ఈ నెలలో ఇప్పటివరకు 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్లు 'భారత

మిగతా 2లో..

ఎగ్గొట్టే బడా పారిశ్రామిక వేత్తలకు
# రుణాలు
మరి రైతులపై వివక్ష ఎందుకు?



## బ్యాంకర్లను నిలదీసిన మంత్రులు

- నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావాలి
- బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి
- వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి
- వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు
- డిప్యూటి సీఎం భట్టి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



బ్యాంకర్ల సమావేశంలో వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల

**హైదరాబాద్(జనంసాక్షి):** బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని , రుణాలు ఎగవేసే పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే బ్యాంకర్లు రైతులపై ఎందుకు వివక్ష చూపుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని , వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక

మిగతా 2లో..

## విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా!

- వివరాలు ఉంటే ఇవ్వొచ్చుకదా
- విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి
- కేసీఆర్ తీరుపై డీప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం

2లో



# రేపు మంత్రివర్గ సమావేశం

## రుణమాఫీపై నిర్ణయం

- జులై 17నుంచి పక్రియ ప్రారంభించే అవకాశం
- ఆగస్టు 15 కల్లా పూర్తి చేసే దిశగా ప్రణాళికలు
- ఇప్పటికే కార్యాచరణ సిద్ధంచేసిన అధికారులు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రుణమాఫీ చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం చేసింది. ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడింది. ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని తెలుస్తోంది. వీటిపై నిర్ణయం తీసుకునేందుకు 21 రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. 21న జరిగే తెలంగాణ మంత్రిమండలి భేటీలో ముఖ్య అంశంగా రుణమాఫీ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఎవరెవరికి రుణమాఫీ చేయాలి, నిధుల సమీకరణకు ఏం చేయాలనే విషయంపై కూలంకుశంగా చర్చించనున్నారు. జులై17 రుణమాఫీ పక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. జులై నుంచే వ్యవసాయ ఎనులు ఊపందుకోనున్నాయని అప్పటి నుంచి రుణాలు మాఫీ చేస్తే రైతులకు

మిగతా 2లో..



## ఢిల్లీలో ఠారెత్తిస్తున్న ఎండలు

- వడదెబ్బ ధాటికి 10 మందికిపైగా మృతి
- రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో మరికొందరికి చికిత్స
- మరో 24 గంటలపాటు వడగాలుల తీవ్రత:ఐఎండీ హెచ్చరిక

2లో

నీట్ కుంభకోణంపై
# కాంగ్రెస్ పోరుబాట

## 21న దేశ వ్యాప్త నిరసన



**దిల్లీ(జనంసాక్షి):** నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు, విపక్షాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 21న యోగా డే రోజున నీట్‌లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. జూన్ 21న దేశవ్యాప్తంగా అన్ని పార్టీ యూనిట్లలో నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయని చెప్పడానికి బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులే నిదర్శనమని ఆయన అన్నారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థీకృత అవినీతి స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్షల్లో జరిగే ఇటువంటి అక్రమాలు పరీక్ష ప్రక్రియల విశ్వసనీయతను దెబ్బ తీస్తాయన్నారు. దీని వల్ల ఎందరో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కఠిన చట్టాలను అమలు చేస్తామని, యువత భవిష్యత్తుకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే విద్యార్థులకు న్యాయం అందేలా చేయడం కోసం తాము దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వైద్య సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశం కోరుకునే విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే ఏకైక ప్రవేశ పరీక్ష నీట్–యూజీ ఈ సంవత్సరం మే 5న నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 24లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. జూన్ 4న ఫలితాలు ప్రకటించారు. కాగా

మిగతా 2లో..



కాళేశ్వరం ఎస్ఐ
## కీచక పర్వం

గన్‌తో బెదిరించి మహిళా కానిస్టేబుల్‌పై అత్యాచారం

సీఎం రేవంత్ సీరియస్


కఠిన చర్యలకు ఆదేశం

అరెస్టు..

ఉద్యోగం నుంచి తొలగింపు

వార్త 2లో

# ఛత్తీస్‌గడ్ ఒప్పందం ఖజానాకు భారీ నష్టం



80శాతం కూడా విద్యుత్ సరఫరా చేయలేదు

కాంపిటీట్ విధానంలో వెళ్లకపోవడం వల్ల అధిక నష్టం

కమిషన్‌తో విద్యుత్ రంగ నిపుణులు తిమ్మారెడ్డి, వేణుగోపాల్

**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** గత ప్రభుత్వ హయాంలో ఛత్తీస్‌గడ్‌తో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాల అవకతవకలపై రాష్ట్రప్రభుత్వం నియమించిన జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్ విచారణ కొనసాగుతోంది. బుధవారం బీఆర్కే భవన్‌లో విద్యుత్ రంగ నిపుణులు తిమ్మారెడ్డి, వేణుగోపాల్‌లు జస్టిస్ నరసింహారెడ్డిని కలిసి పలు అంశాలపై వివరాలు అందజేశారు. గత ప్రభుత్వం 2014లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో విద్యుత్ కొనుగోళ్లు చేసుకుందనీ, అప్పటికే సింగరేణి, జూరాలలో విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని విద్యుత్ రంగ నిపుణుడు తిమ్మారెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గడ్ నుంచి 1000 మెగావాట్ల పవర్‌ను కొనడానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ 80 శాతం సరఫరా కూడా చేయలేదని ఆరోపించారు. తద్వారా అదనపు విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వచ్చిందని, తద్వారా రూ.630 కోట్ల అదనపు భారం పడింది అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఛత్తీస్‌గఢ్‌తో కొన్న విద్యుత్ ఖర్చు కూడా రూ.5.45పైసల వరకు పెరిగిందని వెల్లడించారు. ఇది బయట మార్కెట్‌తో పోలిస్తే ఎక్కువ ధర అన్నారు. భద్రాద్రి విద్యుత్ నిర్మాణ వ్యయం 40 శాతం అధికం అయ్యిందన్నారు. ఛత్తీస్‌గడ్ విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు కాంపిటీట్ విధానంలో వెళ్లకపోవడం వల్ల అధిక నష్టం వాటిల్లిందని విద్యుత్ రంగ నిపుణుడు వేణుగోపాల్ ఆరోపించారు. తద్వారా అదనంగా వందల కోట్లు నష్టం వాటిల్లిందన్నారు.



నకిలీ బెదిరింపులపై
## సీరియస్

దోషులుగా ఐదేళ్ల విమాన ప్రయాణంపై నిషేధం

ఏవియేషన్ సెక్యూరిటీ నిర్ణయం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** విమానాశ్రయాలు, విమానయాన సంస్థలకు నకిలీ బాంబు కాల్స్ తరచూ రావడంపై విమానయాన సంస్థ సీరియస్‌గా తీసుకుంది. కాల్స్ కారణంగా దాంతో యాజమాన్యాలు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న సందర్భాలు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి ది బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ కఠిన చర్యలు తీసుకునే దిశగా ఆలోచనలు చేస్తోంది. నకిలీ కాల్స్ కేసుల్లో దోషులుగా తేలితే.. ఐదేళ్ల పాటు విమానాల్లో ప్రయాణించకుండా నిషేధం విధించాలని యోచిస్తున్నట్లు

మిగతా 10లో..

ఓఆర్ఆర్, రీజినల్ రింగ్‌రోడ్డు మధ్య
# రేడియల్ రోడ్లు

విజయవాడ, హైదరాబాద్ మధ్యన ఆరులేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే

కేంద్రమంత్రి గడ్కరీతో భేటి తర్వాత తుదిరూపు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):** ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. అలాగే విజయవాడ, హైదరాబాద్ మధ్యన ఆరులేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్ర మంత్రి గడ్కరిని కలుస్తానని అన్నారు. సచివాలయంలో ఆర్అండ్ బీ అధికారులతో మంత్రిసమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడంపై ప్రధానంగా దృష్టి పెట్టామని అన్నారు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ కు యుటిలిటీ చార్జీలు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయని చెప్పారు. తాను కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి యుటిలిటీ చార్జీలు చెల్లిస్తామని చెప్పానని, దాంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఏ రోడ్డు చెడి పోయినా కేవలం కాంట్రాక్టరే బాధ్యుడు కాదని, సం బంధిత అధికారి కూడా బాధ్యత వహించాల్సి ఉం టుందని సూచించారు. అంబర్ పేట ఫ్లై ఓవర్ పను లు త్వరలోనే పూర్తి కాబోతున్నాయని, నెల రోజుల్లో ప్రారంభిస్తామని ఈఎన్సీకి మంత్రికి చెప్పారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ తర్వాత మరో 4.4 కిలోమీటర్ల 6 లేన్ల రహదారి విస్తరణ 82 శాతం పూర్తయ్యిందని, అటవీ అనుమతుల

మిగతా 2లో..



## నలంద విశ్వవిద్యాలయం దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నం

పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించింది • కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

**పట్నా(జనంసాక్షి):** బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, ముఖ్య మంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాటాడుతూ నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని పేర్కొన్నారు. పురాతన శిదిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు. ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాలయానికి అప్పట్లో ప్రపంచంలోని

మిగతా 2లో..

## కలిసి ఎదిరిస్తాం

మా జోలికొస్తే ఊరుకునేది లేదు

పాశ్చాత్య దేశాలకు పుతిన్-కిమ్ జోడీ హెచ్చరిక

**సియోల్(జనంసాక్షి):** ఉత్తర కొరియా పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆ దేశ నియంత కిమ్‌తో పలు ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పాశ్చాత్య దేశాల నుంచి తమ రెండు దేశాల్లో ఎవరిపై దాడి జరిగినా పరస్పర సహాయం చేసుకుంటామని స్పష్టం చేశారు. అయితే, ఏ తరహా సహాయం ఉంటుందనే విషయం స్పష్టంగా వెల్లడించ నప్పటికీ.. 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' అని మాత్రమే పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై దీర్ఘకాలం

మిగతా 2లో..



## ఢిల్లీలో ఠారెత్తిస్తున్న ఎండలు

**వడదెబ్బ ధాటికి 10మందికిపైగా మృతి**
**రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో మరికొందరికి చికిత్స**
**మరో 24 గంటల పాటు వడగాలుల తీవ్రత : ఐఎండీ హెచ్చరిక**

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :**దేశ రాజధాని ఢిల్లీని ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటడంతో వేడి గాల్పులకు జనం అల్లాడిపోతున్నారు. వడదెబ్బకు ఇప్పటివరకు 10మందికిపైగా మరణించగా.. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. అధిక ఎండల వల్ల ఢిల్లీవాసులు ఆసుపత్రి పాలవుతున్నారు. మే 27 నుంచి సుమారు 45 మంది రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో చేరారు. గత రెండు మూడరోజుల్లో దాదాపు 30 మంది అడ్మిట్ కాగా వడదెబ్బ వల్లనే పలువురు మరణించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. కొందరి రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. కూలీలుగా పని చేసే వారే ఎక్కువగా వడదెబ్బ బారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారని వెల్లడించారు. వడదెబ్బకు గురైన వారు చాలా ఆలస్యంగా ఆసుపత్రిలో చేరడం కూడా మరణాలు ఎక్కువగా ఉండటానికి కారణమని అన్నారు. కాగా, ఉత్తరాదిలో మరికొన్ని రోజులు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. అయితే ఎండల వల్ల హీట్‌స్ట్రోక్ కేసులు పెరుగుతుండటంపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వడదెబ్బ ప్రభావిత రోగులకు ప్రాధాన్యత ఇచ్చి చికిత్స అందించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రులకు సూచనలు జారీ చేసింది.

## కాళేశ్వరంఎస్ఐ కీచక పర్వం

**భూపాలపల్లి(జనంసాక్షి):**
కాళేశ్వరంలో ఓ కీచక ఎస్సై లైంగిక వేధింపుల ఆరోపణ వెలుగులోకి వచ్చాయి. కాటారం సబ్ డివిజన్లోని ఓ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ.. మహిళా కానిస్టేబుల్ ను లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదు చేసింది. ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఎస్సై సర్వీస్ రివాల్వర్ డీఎస్పీ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్ఐ భవానీసేన్‌పై తెలంగాణ సర్కార్ చర్యలు తీసుకుంది. భవానీసేన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.మహిళా కానిస్టేబుల్ ను లైంగికంగా వేధించినట్లు నిర్ధారణ కావడంతో సర్కార్ యాక్షన్ తీసుకుంది. కాళేశ్వరం భవానీ సేన్ సర్వీస్ రివాల్వర్ ఎక్కుపెట్టి తనపై లైంగిక దాడి చేశారని ఆరోపిస్తూ అదే ఠాణాలో పనిచేస్తున్న మహిళా కనిస్టేబుల్ 18న రాత్రి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేకి ఫిర్యాదు చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు నిన్న అర్ధరాత్రి ఎస్సై భవానీ సేన్ ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి భూపలపల్లి జిల్లా ఠాణాకు తరలించి పూర్తి స్థాయిలో విచారణ చేశారు. అతని దగ్గరి నుంచి సర్వీస్ రివాల్వర్ ను స్వాధీనం చేసుకుని డిస్మిస్ చేశారు. 311 ఆర్టికల్ ప్రకారం సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈయనపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఓ మహిళా సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఓ మహిళా కానిస్టేబుల్ పై వరుసగా అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులు అందాయి. ఎవరికైనా ఈ విషయం చెప్తే గన్ తో కాల్చి చంపేస్తానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలు అధికారులకు ఫిర్యాదు చేసింది. ఇటీవల జిల్లా ఎస్పీని కలిసి మహిళా కానిస్టేబుల్ తన గోడును వెళ్లబోసుకుంది. దీంతో దీనిపై విచారణ జరపాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లను వేధించినట్లు నిర్ధారించినట్టుగా తెలిసింది.

# ఎగ్గొట్టే బడా పారిశ్రామికవేత్తలకు రుణాలు

రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాల తో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్ప పాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపునిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నీకల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళు తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. దిగిపో అనాల్సిన పనేముంది అని మండిపడ్డారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు.ఈ సందర్భంగా హరీష్ రావు కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్డడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు.ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.

## 14 రకాల పంటలకు స్వల్ప మద్దతు

తీసుకుంది. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్రమంత్రివర్గం సమావేశమై.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్ సీజన్‌లో 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచనున్నట్లు ప్రకటించింది. వరికి మద్దతు ధరను రూ.117 పెంచింది. దీంతో వరి ధాన్యం క్వింటాలు ధర రూ.2,300కు చేరింది. అలాగే రాగి, బజ్రా, జొన్న, మొక్కజొన్న , పత్తితో సహా మొత్తం 14 ఖరీఫ్ సీజన్ పంటలపై కనీస మద్దతు ధర పెంచేందుకు మోదీ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదం తెలిపింది. పెంచిన ధరలను ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పంట ఉత్పత్తి ధరకు పెంచిన ఎమ్మెస్పీ కనీసం 1.5శాతంగా ఉన్నట్లు చెప్పారు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తాజాగా కేంద్ర కేబినెట్ 14 పంటలకు మద్దతు ధర పెంచడంతో క్వింటాలు వరి ధర రూ.2,300కు చేరగా.. కంది పప్పు కనీస మద్దతు ధర రూ.7,550కు చేరింది. మినుములు క్వింటాలు ధర రూ.7,400 కాగా.. పెసలు రూ.8,682కు, వేరు శనగ ధర క్వింటా రూ.6783కు చేరింది. పత్తి కనీస మద్దతు ధర రూ.7,212కు, జొన్న ధర రూ.3.371కు చేరింది. దీంతో పాటు గుజరాత్, తమిళనాడులో మొత్తం 7వేల 453 కోట్లతో ఒక గిగావాట్ ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలోని వధావన్‌లో గ్రీన్‌ఫీల్డ్ డీప్ డ్రాఫ్ట్ పోర్టును 76వేల కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

## కలిసి ఎదిరిస్తాం

గా యుద్ధం చేస్తోన్న రష్యాకు.. ఉత్తర కొరియా ఆయుధ సామగ్రిని అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇదే విషయంపై మాట్లాడిన పుతిన్.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకునే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు. భద్రత, అంతర్జాతీయ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఈ ఒప్పందం శాంతిపూర్వక, రక్షణాత్మక రీతిలో ఉందని కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నట్లు రష్యా వార్తా సంస్థ వెల్లడించింది. కొత్త బహుళధ్రువ ప్రపంచాన్ని సృష్టించడంలో ఇది చోదక శక్తిగా మారుతుందనడంలో సందేహం లేదని కిమ్ చెప్పినట్లు పేర్కొంది. వీటితోపాటు ఆరోగ్యం, వైద్య విద్య, సైన్స్ విభాగాల్లో ఇరు దేశాలు సహకారం అందించుకునేందుకు వీలుగా పలు ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపింది.ఓవైపు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం, మరోవైపు కొరియా సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ పుతిన్, కిమ్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాకుండా 24ఏళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించడం గమనార్హం.

## నలంద విశ్వవిద్యాలయం దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నం

**పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించింది**
**పుస్తకాలు కాలిపోవచ్చు.. కాని జ్ఞానం కాదు**
**కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ**



వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్‌లను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా ప్రకటించింది.

# కేంద్రమంత్రి పదవి కరీంనగర్ ప్రజల బిక్షే..

**కార్యకర్తలారా కృషి వల్లే ఈ స్థాయి ఎదిగాను • మీ లాఠీదెబ్బలు, కేసులు, జైళ్లతోనే నాకీ గుర్తింపు**
**కార్పొరేటర్ నుండి కేంద్ర మంత్రి దాకా ఎదగడం బీజేపీలోనే సాధ్యం • మోదీ..అమిత్ షా, జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు**
**రాష్ట్రాభివృద్ధి , కరీంనగర్‌కు అధిక నిధులు తెచ్చేందుకు కృషి • కేంద్రమంత్రి బండికి నగర ప్రజల, నాయకుల ఘన స్వాగతం**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 19 (జనంసాక్షి) :**
తనకు కేంద్ర మంత్రి పదవి దక్కడం కరీంనగర్ ప్రజలతోపాటు కార్యకర్తలు పెట్టిన భిక్షేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "కార్యకర్తలారా… ఆనాడు నాతో కలిసి మీరు కేసీఆర్ మూర్ఖపు పాలనపై పోరాడితే లాఠీదెబ్బలు తిన్నరు , కేసులు ఎదుర్కొన్నారు. జైళ్లకు వెళ్లారు, రక్తం చిందించారు, ప్రజా సంగ్రామ యాత్రలో నాతో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా 155 రోజులపాటు 1600 కిలోమీటర్లకుపైగా నడిచారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఈరోజు నాకీ పదవి వచ్చింది. ఈ పదవి మీరు పెట్టిన భిక్షే , ప్రజలకు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నా"అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన బండి సంజయ్ కు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కరీంనగర్ లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ…కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు వచ్చాను. ఈ సందర్భంగా కరీంనగర్ కు, తెలంగాణ రాష్ట్రానికి సెల్యూట్ చేస్తున్నా అని ఈ పదవి వచ్చిందంటే కరీంనగర్ ప్రజలు పెట్టిన భిక్షే , ప్రజలు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించడంవల్లే ఈరోజు మంత్రిగా మీ ముందున్నానని తెలిపారు.కార్పోరేటర్ నుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగానంటే… ఇది కేవలం బీజేపీవల్లే సాధ్యమైంది. అమ్మవారి ఆశీస్సులతోనే సాధ్యమైందన్నారు. ముఖ్యంగా నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం , బీజేపీ కార్యకర్తలపై ప్రయోగించిన లాఠీదెబ్బలకు నాకు గుర్తింపు వచ్చింది. బీఆర్ఎస్ మూర్ఖత్వ పాలనను నిరసించిన కార్యకర్తలను జైలుకు పంపడం ద్వారా నాకు గుర్తింపు వచ్చిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ కార్యకర్తలపై రౌడీషీట్లు తెరిచినందున నాకు గుర్తింపు వచ్చిందని ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కి.మీలు తిరిగితే నా అడుగులో



అడుగు వేసిన కార్యకర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చిందాని అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితం అన్నారు. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే, లాఠీదెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదని కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో , అక్రమంగా సంపాదించుకోవడానికో కాదని దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తా అని రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పదవిని ఉపయోగిస్తానని తెలిపారు.నేను సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తను, దేశం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తానని మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకు పనిచేస్తానని కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎన్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానని తెలిపారు. గురువారం కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళుతున్నానని ' సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నానన్నారు.

# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా!

**హైదరాబాద్(జనంసాక్షి):**జ్యుడీషియల్ విచారణను మాజీ సీఎం కేసీఆర్ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అధికారిని దిగిపో అనాల్సిన పనేముంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. కేసీఆర్ ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు.తెలంగాణ లో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్లడే వ్యక్తులను ఉక్కుపాదంతో అనిచివేస్తామన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.÷ఖజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్లో పెట్టదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి అభి అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు.

# ఓఆర్ఆర్, రీజినల్ రింగ్‌రోడ్ల మధ్య రేడియల్ రోడ్లు

1.1 కి.మీ వల్ల ఆగిందని, అటవీ అనుమతులు కాగానే పనులను పూర్తి చేస్తామని ఈఎన్సీకి మంత్రికి వివరించారు. డిసెంబరులోపే హైదరాబాద్-విజయవా డ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ -65) విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రహదారులపై సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రానికి కీలకమైన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. ఔటర్ రింగ్‌రోడ్డు, శంషాబాద్ విమానాశ్రయంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. నల్గొండ బైపాస్ రోడ్డు గురించి కేంద్రమంత్రి గడ్కరీతో చర్చించా. ఆర్ఆర్ ఆర్‌ను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర మంత్రి చెప్పారు. యుటిలిటి ఛార్జీలు భరించేందుకు భారాస ప్రభుత్వం ఇష్టపడలేదు. దీంతో ఆ ప్రాజెక్టు కొంతకాలం ఆగింది. యుటిలిటి ఛార్జీలు భరిస్తామని మేం చెప్పడంతో మళ్లి కదలిక వచ్చింది. ఈసారి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. నాగ్‌పూర్-మంచిర్యాల హైవే నిర్మాణంపై కూడా కేంద్రంతో చర్చించాం. విజయవాడ- హైదరాబాద్ హైవేను డెత్ రోడ్డు అని కేంద్రమంత్రి గడ్కరీ పేర్కొన్నారు. ఎన్‌హెచ్-65పై 17 బ్లాక్ స్పాట్‌లను గుర్తించి మరమ్మతులు చేపట్టాం. విజయవాడ-హైదరాబాద్ హైవేను ఆరు లేన్లుగా మార్చే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాం. డిసెంబరులోపే ఎన్‌హెచ్ 65 విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారుఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగడంపై ఆరా తీశారు. కాంట్రాక్టర్ వల్లే అని అధికారులు చెప్పగా.. ఈ అంశాన్ని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్‌ను మార్చడం లేదా, పనులు వేగవంతం చేయించాలన్నారు

## రేపు మంత్రివర్గ సమావేశం

మేలు జరుగుతుందని భావిస్తున్నారట. జులై మధ్యలో రుణమాఫీ పక్రియను ప్రారంభించి.. ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు. పీఎం కిసాన్ పథకంలో ఉన్న రూల్స్ ప్రకారమే మొత్తం మూడు విడతల్లో అప్పులు తీర్చేయనున్నారని టాక్. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ప్రజాప్రతినిధులు, ఐటీ కడుతున్న వాళ్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇప్పుడు రుణమాఫీ కూడా వారి వచ్చే ఛాన్స్ లేదంటున్నారు.

## నీట్ కుంభకోణంపై కాంగ్రెస్ పోరుబాట

1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలురావడంతోదేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## జూన్‌లో లోటు వర్షమే..



వాతావరణ విభాగం వెల్లడించింది.జూన్ 12 - 18 మధ్య రుతుపవనాల కదలికల్లో పెద్దగా పురోగతి కనిపించలేదని తెలిపింది. అయితే, రానున్న 3-4 రోజుల్లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కోస్తాంధ్ర, బిహార్, ఝార్ఖండ్‌లలో పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది.జూన్ 1-18 మధ్య భారత్‌లో 64.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో సగటున 80.6 మి.మీ. వర్షపాతం కురవాల్సి ఉందని పేర్కొంది. జూన్ 1 నుంచి భారత వాయువ్య ప్రాంతంలో 10.2 మి.మీ. (సాధారణం కంటే 70 శాతం తక్కువ), మధ్య భారత్‌లో 50.5 మి.మీ (సాధారణం కంటే 31 శాతం తక్కువ), దక్షిణాదిలో 106.6 మి.మీ (సాధారణం కంటే 16 శాతం అధికం), తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో 146.7 మి.మీ (సాధారణం కంటే 15 శాతం తక్కువ) వర్షపాతం నమోదైనట్లు ఐఎండీ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు నికోబార్ ప్రాంతంలోకి మే 19న ప్రవేశించాయి. మే 30 నాటికి దక్షిణ, మధ్య భారత్‌లో కొన్ని ప్రాంతాలతో పాటు ఈశాన్య రాష్ట్రాల వరకు విస్తరించాయి. సాధారణం కంటే ఆరు రోజులు ముందుగానే రావడం విశేషం.జూన్ 12 నాటికి కేరళ, కర్ణాటక, గోవా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, సిక్కిం, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత వాటి కదలికల్లో పెద్దగా పురోగతి కనిపించలేదని ఐఎండీ తెలిపింది. భారత్‌లోని 11 వాతావరణ ఉప విభాగాల పరిధిలో జూన్ 1-18 మధ్య సాధారణం, సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. మరో 25 ఉప విభాగాల పరిధిలో తక్కువ నుంచి అతితక్కువ వర్షం కురిసినట్లు తెలిపింది.మొత్తంగా జూన్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువ; వాయువ్యం, మధ్య భారత్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండొచ్చని తెలిపింది. దేశంలోని అత్యధిక వర్షాధార వ్యవసాయ ప్రాంతాలను కవర్ చేసే జోన్‌లో ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. భారతదేశంలో సాగుకు రుతుపవనాలు కీలకం. నికర సాగు విస్తీర్ణంలో 52 శాతం వీటిపైనే ఆధారపడి ఉంది. తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన రిజర్వాయర్లను నింపడానికి కూడా ఇది చాలా కీలకం. జూన్, జులైలను వ్యవసాయానికి అత్యంత ముఖ్యమైన రుతుపవన నెలలుగా పరిగణిస్తారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయము,**
**భద్రాద్రి కొత్తగూడెజిల్లా**

**ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ ఆహ్వాన నోటీసు**

ఆర్‌వోసీ. నం.సీ1/161/2024 తేది: 19.06.2024

మణుగూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిల్, మణుగూరు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ కింద దిగువ తెలిపిన పనులకు ఆసక్తిగ ల ఏజెన్సీ నుంచి కోటేషన్లు ఆహ్వానించడమైనది. కారు అద్దె కోసం(టాక్స్‌ప్లేట్) తేది జులై 2024 నుండి మార్చి 2025 వరకు జీతాలు మరియు అన్ని మేయింటేనెన్స్ & ఇన్‌సిడెంటల్ చార్జీలు తదితరమైనది. ప్రతి నెలకు రూ.33,000 వేలు. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ డాక్యుమెంట్లు తేది: 24.06.2024 సా॥ 5గం॥ల వరకు మణుగూరు మున్సిపాలిటీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యాలయంలో దాఖలు చేయాలి. సంప్ర: 9849 909514

**సం/- కమిషనర్, మణుగూరు మున్సిపాలిటీ**

DIPR No.844-PP/CL/ADVT/1/2024-25

# సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం

- గిరిజన ప్రాంతాలలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయండి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




**ములుగు బ్యూరో, జూన్19 (జనం సాక్షి):** సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ములుగు జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పరచుకున్న లక్ష్యము 2024 సంవత్సరానికి సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించాడానికి అవగాహన కార్యక్రమం, సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల కారక్రమాన్ని సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సికిల్ సెల్ వ్యాధి రాకుండా చూసుకోవాలని, రక్తమార్పిడి లాంటివి చాలా కష్టంగా ఉంటాయని, ఈ వ్యాధితో ఎవ్వరూ చనిపోకూడదని, వ్యాధి వచ్చిన వారికి, నిర్ధారణ జరిగిన వారికి, కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో వైద్య సిబ్బంది డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు, రోగనిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక వైద్యశాలలో వైద్యులు అలర్ట్ గా ఉండాలని, ఎవరిని కూడా ఇతర జిల్లా ఆసుపత్రి కి రెఫర్ చేయకూడదని, ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని, వైద్యశాలలో డాక్టర్స్ లేరనే వార్తలు రాకూడదని తెలిపారు. వైద్యులు సమయపాలన పాటించాలని, నాణ్యమైన వైద్య సేవలు గిరిజన ప్రజలకు అందించాలని, అంకిత భావంతో సేవలు అందించినట్లయితే గిరిజనులు వైద్య సిబ్బందిని తమ గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యుక్త వయసు అమ్మాయిలలో ఎక్కువగా సికిల్ సెల్ వ్యాధి వస్తుందని, జిల్లాలో 2300 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందికి వచ్చిందని సికిల్ సెల్ వ్యాధి మీద అందరికీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వ్యాధి రాకుండా నియంత్రించాలని, ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపించకుండా కట్టడి చేయాలని తెలిపారు. సికిల్ సెల్ జన్యు పరంగా వస్తుందని, దాన్ని రాకుండా చూసుకోవాలని, నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని, ప్రజలను కోరారు. డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా వస్తుందని, తల్లిదండ్రులలో ఇద్దరికీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లయితే పిల్లలకు వస్తుందని, ఒకవేళ తల్లిదండ్రులలో ఒకరికి సికిల్ సెల్ వ్యాధి ఉండి ఇంకొకరికి లేనట్లయితే 25% వ్యాధి వస్తుందని, లేదా రాకపోవచ్చు అని, సికిల్ సెల్ ఎర్ర రక్తకణం కొడవలి రూపంలో ఉండి,రక్తహీనతకు దారితీస్తుందని, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, రక్తహీనత,కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, తరచుగా జ్వరం వస్తుందని, చాతినొప్పి అరుదుగా ఉంటుందని, ఆయాసం వస్తుందని తెలిపారు. చికిత్సలో భాగంగా హైడ్రాక్స్ యూరియా, రక్తమార్పిడి, మూలగ మార్పిడి, పోలిక్ యాసిడ్ మాత్రలు ఉంటాయని తెలిపారు. సికిల్ సెల్ జబ్బు ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని,ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవాలని, దీనిపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు,ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఈ సికిల్ సెల్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలని, ఇద్దరిలో సికిల్ సెల్ ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని,గిరిజనులలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుందని, పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని కోరారు.అనంతరము అక్కడ ఏర్పాటు చేసిన సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్ లో మంత్రి రక్త పరీక్ష నమూనా ఇచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. రవీందర్,డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్స్ దుర్గారావు,సంపత్,భాస్కర్ ,సంపత్ రావు, రాయని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ రద్దు చేసే వరకు పోరాటం

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** నీట్ పరీక్షను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో సిగ్నిచర్ కాంపెయిన్ ప్రోగ్రామ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సిగ్నిచర్ క్యాంపైన్ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ అభిజీత్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ వైస్ ప్రెసిడెంట్ నాయకులు సురచందన రెడ్డి, ఓయూ ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ మెడ శ్రీను ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ నీట్ పరీక్ష రద్దు చేయడం తో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన వారికి తగిన శిక్ష వేయాలన్నారు. ఈ అంశంపై ప్రధాని మోడీ మౌనం వహించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ నీట్ ఎగ్జామ్ రాసిన 24లక్షల మంది విద్యార్థులకు,వారి తల్లి తండ్రులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు.

# అనారోగ్యంతో శిరీష్ భరద్వాజ్ కన్నుమూత

**హైదరాబాద్, జూన్19 (జనంసాక్షి) :** నటుడు చిరంజీవి చిన్నకూతురు శ్రీజను ప్రేమించి పెళ్లిచేసుకుని, విడాకులు కూడా ఇచ్చిన శిరీష్ భరద్వాజ్ కన్నుమూశాడు. అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. లంగ్స్ దెబ్బతినడంతో కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి చనిపోయినట్లు తెలుస్తుంది. శిరీష్ భరద్వాజ్ చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజను ప్రేమ పెళ్లి చేసుకున్నారు. ఆ సమయంలో పెద్ద వివాదం జరిగింది. వీరి ప్రేమ పెళ్లికి గుర్తుకు వీరికి ఓ కుమార్తె ఉన్నది. కొన్నేళ్ల తర్వాత వీరిద్దరూ విడిపోయారు. విడాకులు తీసుకున్నారు. ఆ సమయంలో శిరీష్ భరద్వాజ్ పెద్ద సంచలనం అయ్యారు. చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజకు విడాకులు ఇచ్చిన తర్వాత.. శిరీష్ భరద్వాజ్ మరో పెళ్లి చేసుకున్నారు. 2014లో చిరంజీవి చిన్న కుమార్తెతో విడాకుల తర్వాత.. 2019లో శిరీష్ భరద్వాజ్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్ విహనను వివాహం చేసుకున్నారు.

# భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య



**నల్లబెల్లి జూన్ 19 (జనం సాక్షి):** భర్త వేధింపులు భరించలేక భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన వీర్ల రమేష్ కూతురు వైష్ణవి (25) ను ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన రెడ్డి పవన్ కుమార్ (ప్రశాంత్) కు మూడు నెలల క్రితం ఇచ్చి ఘనంగా వివాహం చేశారు. కోటి రూపాయలు విలువ చేసే ఎకరం భూమి, 25 తులాల బంగారం, రూ. 20 లక్షల నగదును వరకట్నం కింద ముట్ట చెప్పారు. రెండు నెలల కాపురం అనంతరం పవన్ కుమార్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం ఏర్పరచుకుని ఇంటికి అర్ధరాత్రి వేళల్లో వచ్చేవాడు. ఇట్టి విషయంపై భర్తను నిలదీయగా నా ఇష్టం వచ్చినట్లు తిరుగుతాను ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. భర్త విషయము అత్త మామ మరిదులకు చెప్పిన పట్టించుకోలేదు. దీంతో భర్తతో కలిసి అనంత పురం జిల్లాలో కాపురం పెట్టారు. అయినప్పటికీ ప్రేమించిన అమ్మాయితో తిరుగుతూ వైష్ణవి ని చిత్రహింసలకు గురి చేసేవాడు. భర్త పెట్టే చిత్రహింసలు భరించలేక తన తల్లిగారి ఊరైన నల్లబెల్లి కి మంగళవారం సాయంత్రం వచ్చింది. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేపింది. కుటుంబ సభ్యులు వైష్ణవి కి ధైర్యం చెప్పి మాట్లాడదామని సర్ది చెప్పి పడుకున్నారు. బుధవారం తెల్లవారుజా మున వైష్ణవి ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి వీర్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

# మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, జూన్ 19(జనంసాక్షి) :** వరంగల్ శివనగర్ మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని 34 వ డివిజన్ శివనగర్ లోని చారిత్రాత్మక నేపథ్యం గల మెట్ల బావిని పర్యాటక, పురావస్తు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మెట్లబావి పునరుద్ధరణకు చర్యలు చేపట్టుటకు గాను మెట్ల బావి ప్రాంతంలో అధికారులతో కలియ తిరుగుతూ సాంకేతికతతో సాంప్రదాయమైన పద్ధతిలో చేపట్టాల్సిన నవీకరణ పనులపై ఈ సందర్భంగా కలెక్టర్ చర్చించి పునరుద్ధరణకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో మెట్ల బావి పునరుద్ధరణ పనులకు 50 లక్షల రూపాయలతో చేపట్టే పనులపై ఆరా తీసి, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు మల్లు నాయక్, మల్లేశం, జిడబ్ల్యూఎంసి ఈ ఈ శ్రీనివాస్, డి ఈ ఓ వాసంతి చరిత్ర కారుడు అరవింద్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# 8 నూతన వరివంగడాలు విడుదల

**హైదరాబాద్, జూన్19 (జనంసాక్షి) :** ఆయా పంటలకు సంబంధించి 8 నూతన వంగడాలను ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసింది. వరి, మొక్కజొన్న, రాగి, సజ్జ, జొన్న పంటలకు సంబంధించి మొత్తం 8 రకాలను విడుదల చేసినట్లు విశ్వవిద్యాలయ ఉప కులపతి ఎం.రఘునందన రావు, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి వెల్లడించారు. అందులో నాలుగు వరి వంగడాలున్నాయని తెలిపారు. అగ్గితెగులు, సుడి దోమ, ఉల్లికోడులను తట్టుకునే రకాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వీటిని అందుబాటులో తెచ్చిం దన్నారు. రాజేంద్రనగర్ వరి పేరిట ఆర్ఎన్ఆర్ - 28361 అనే దొడ్డు గింజల రకాన్ని, కెఎన్ఎం-7037 పేరిట సన్నని పొడవైన గింజ, తక్కువ నూక శాతం తదితర లక్షణాలు కలిగిన మరో రకాన్ని, అలాగే సుడిదోమ, అగ్గి తెగులు, తెగులును తట్టుకునే తెలంగాణ వరి -1289 (డబ్ల్యుజీఎల్-1289)ని విడుదల చేశామన్నారు. ఉల్లికోడు బయోటైప్‌లను తట్టుకునే వరంగల్ వరి-119ను కూడా విడుదల చేశామన్నారు.

# వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి కృషి

- నగర మేయర్ గుండు సుధారాణి
- మేయర్ కమిషనర్ ను కలిసిన మాల్దీవ్స్ కౌన్సిల్ బృంద సభ్యులు



**వరంగల్ ఈస్ట్, జూన్ 19 (జనం సాక్షి) :** నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) సమావేశ మందిరంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులకు నగరంలో చేపట్టబడి కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జి డబ్ల్యూ ఎం సి శానిటేషన్ విభాగం లో అవలంబిస్తున్న విధానాలు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపట్ట పడుతున్న పనులు స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టబడిన పనులు మెప్మా సంబంధించి స్వయం సహాయక మహిళ సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న వివిధ పథకాలు బల్దియా సమకూర్చుకుంటున్న ఆర్థిక వనరుల గురించి ఆయా విభాగాల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాల్దీవుల కౌన్సిల్ సభ్యులకు వివరించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూబల్దియా సమకూర్చుకునే ఆదాయ వనరులైన పట్టణ ప్రణాళిక, పన్నుల వసూళ్ల ద్వారా ఆర్థిక వనరులను పెంపొందించుకోవడం జరుగుతుందని, జీ డబ్ల్యూ ఎం సి అందరించి అవలంబిస్తున్న సానిటేషన్ నిర్వహణకు విధి విధానాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగిందని, ఉద్యానవన విభాగము చక్కని పనితీరును కనబరుస్తున్నదని, ఎవెన్యూ మీడియన్ బ్లాక్ ప్లాంటేషన్ల తో పాటు పార్క్ లు నర్సరీ ల నిర్వహణ చేస్తున్నదని, ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు నిధులు కేటాయిస్తున్నామని, ఇంజనీరింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి స్మార్ట్ సిటీలో భాగంగా నగరవ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారని, ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పనితీరు అద్భుతంగా ఉందని, అన్ని విభాగాలను సమన్వయం చేస్తూన్నారని గత రెండు నెలలుగా ఎన్నికల విధుల్లో ఉన్నప్పటికిని ఉత్తమ పనితీరును కనబరిచారని, నగరం లో 66 మంది కార్పొరేటర్లు ఉన్నారని వారు కూడా వివిధ అభివృద్ధి పనులలో సహకారం అందిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతిక వారసత్వమైన వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఇట్టి నగరానికి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే జోన్ లతో కనెక్టివిటీ ఉందని గతంలోనే ఏర్పాటు అయి ఉన్న ఎయిర్ పోర్ట్ ను తిరిగి పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి నగరం ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య స్టాామ్ వాటర్ డ్రైన్ ల లేమి అని, వాటిని నిర్మించడానికి ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి కింద రూ .250 కోట్లు కేటాయించిందని, ప్రతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నదని అన్నారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పన్నుల వసూళ్లు నీటి సరఫరా ప్రజా రవాణ వ్యవస్థ ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను ఒకే చోట కేంద్రీకృతం చేసి వీక్షించి తగు సలహాలు సూచనలు అందించేలా బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ (ఐ సి సి సి)ను ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు.ఈ సందర్భంగా మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను మేయర్ కమిషనర్లు శాలువాలతో సత్కరించి పూల మొక్కలను అందించారు.అనంతరం మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు మేయర్ కమిషనర్ లతో పాటు ఉన్నతాధికారులకు జ్ఞాపికలను ప్రధానం చేశారు.అనంతరం మాల్దీవు కౌన్సిల్ సభ్యులు నగరంలో అవలంబిస్తున్న అత్యున్నత పద్ధతులను క్షేత్ర స్థాయిలో రాంపూర్ బయో మైనింగ్ ప్లాంట్ ను, ప్రగతినగర్ లో మురుగునీటి శు ద్దికారణ కేంద్రాన్ని పరిశీలించారు. తమ దేశంలో వీటి అమలుకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

# కాంగ్రెస్‌లో చేరడం లేదు.. పుకార్లను నమ్మొద్దు

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**జోగులాంబ గద్వాల, జూన్19 (జనంసాక్షి) :** తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాననే వార్తలు పూర్తిగా అవాస్తమని బీఆర్ఎస్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొట్టిపడేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పత్రికలలో, సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు తనపై ఒత్తిడి తీసుకొచ్చి నప్పటికి ఆ పార్టీలో చేరబోనన్నారు. చివరి వరకు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

# 'నీట్' లీక్‌తో దేశం పరువు పోయింది

- కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో దేశం పరువుపోయిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ వివాదంపై ఆయన స్పందించారు. కేంద్రలోని బీజేపీ పాలనలో వ్యవస్థలు అన్ని కుప్పకూలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో లోటుపాట్లు, అవకవతకలను దాచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. నీట్ పరీక్షలో అవకతవకలపై ప్రధాని మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడి ఉన్న అంశంపై ప్రధాని మాట్లాడకపోవడం సిగ్గు చేటన్నారు. నీట్ పేపర్ లీకేజీపై సూప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



**వెంకటాపూర్(రామప్ప) జూన్19 (జనం సాక్షి):** రామప్ప దేవాలయం ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం నుంచి 2023 బ్యాచ్ కి సంబంధించిన ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు రామప్ప దేవాలయాన్ని సందర్శించారు.ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మండపంలో శాలువాలతో సన్మానించారు, వీరికి ఆలయ ప్రాముఖ్యతను,కాకతీయుల చరిత్రను అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్,టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ లు వివరించారు వీరి వెంట మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ శ్రీనివాస్,టూరిజం మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస రావు,రవి,ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితం సరే.. బస్సులు పెంచండి

- ఉచితంతో ప్రయాణికుల రద్దీ
- బస్సు ఎక్కలేకపోతున్నాం మమ్మల్ని పరిగణించండి
- పురుష ప్రయాణికుల ఆవేదన



**కాటారం, జూన్ 18 (జనంసాక్షి) :** గోదావరిఖని టు భూపాల్ పల్లి భూపాలపల్లి టు గోదావరిఖని చాలా లాంగ్ జర్నీ ప్రయాణికులు తెలివిగా బస్సు స్టార్టింగ్ ప్లేస్ లోనే అధికంగా ఉండి బస్సు నిండా వస్తున్నారు భూపాల్ పల్లి నుంచి వచ్చే బస్సులు కొత్తపల్లి కానీ కాటారం కానీ కొయ్యూరులో కానీ లాస్ట్ కు మంథని బస్సు ఎక్కితే ప్రయాణికులకు సీట్లు బస్టాండ్ లో కూడా బస్సు ఎక్కితే ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదు ముఖ్యంగా హాస్పిటల్కు వెళ్లేవారు గర్భిణీ స్త్రీలు ముసలి వాళ్లకు చంటి పిల్లల తల్లులకు చాలా ఇబ్బంది అవుతుంది ఈ ప్రాంతం అంతా పేదరిక కుటుంబాల ప్రాంతమే ఎవరు సొంతగా కారు గాని వెహికల్ గాని కిరాయి తీసుకొని వెళ్లలేరు కావున అధికారపక్షం స్పందించి ప్రజలకు మేలైన సుఖవంతమైన ప్రయాణాన్ని అందించాలి వీలైనంతవరకు ఎక్కువ బస్ సర్వీస్ లను భూపాలపల్లి టు గోదావరిఖని రూట్లో నడిపించాలి ఎందుకంటే ఇది గ్రామీణ ప్రాంతాల నియోజకవర్గం కావున అధిక మొత్తంలో బస్సులో రవాణా నడుస్తోంది ఇకనైనా బస్సుల సంఖ్యను పెంచి ప్రజలను ప్రయాణానికి సుఖంగా ఉండేట్లు చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రాహుల్‌కు ప్రధాని యోగం ఉంది

- ఎంపీ మల్లు రవి



**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** రాహుల్ ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రాహుల్ జన్మదినం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోతుందని తెలిపారు. చంద్రబాబు నితిష్ కు కోపం వస్తే ఎన్డీఏ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్ల రవి మాట్లాడారు. మిత్రపక్షాల దయాదాక్షిణ్యాలపై మోదీ ప్రభుత్వం ఉందని విమర్శించారు మల్లు రవి. ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేవని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరుగులేదని తెలిపారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని వెల్లడించారు.

జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 20 జూన్ 2024

# శరణార్థులను ఆదుకోవడం కనీస బాధ్యత



యుద్దాల వల్ల, కుల మత వర్ణ వివక్షత వల్ల లేదా మరోయితర కారణంగా హింసాత్మక చర్యలను సృష్టించడం ద్వారా కొంతమంది వ్యక్తులు లేదా కుటుంబాలు ప్రాణభయంతో సొంత దేశాలను వదిలి వేరేదేశాలకు వెళ్లి అక్కడ నివసించే వారిని "శరణార్థులు" అని అంటారు. ఇటు వంటి సంఘటనలు రెండవ ప్రపంచ యుద్ధ సమయములు ఎక్కువగా ఉన్నా కూడా ప్రస్తుతం కూడా ఎక్కడో ఒక చోట ఆహారం కొరకు, నివాసం కొరకు బతుకు పోరాటం చేస్తూనే ఉన్నారు శరణార్థులు.

ఇలాంటి వారిని ఆదుకోవడం కొరకు ప్రపంచ శరణార్థుల దినోత్సవం ప్రతి సంవత్సరం "జూన్20న" ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ప్రపంచంలోని శరణార్థుల గురించి అవగాహన కలిపించడంకోసం ఈ దినోత్సవంను జరుపుతున్నారు. శరణార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1950 డిసెంబర్ 14న ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో అనేక దేశాల్లో నిరంతరం జరుగుతున్న యుద్దాలు, అంతర్గత పోరాటాల ఫలితంగా అనేకమంది ప్రజలు నిర్వాసితులై శరణార్థులుగా మారుతూనే ఉన్నారు. ఈ పరిణామాల కారణంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2000, డిసెంబరు 4న సమావేశమై ప్రతి సంవత్సరం జూన్ 20న "అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం" జరపాలన్న తీర్మానాన్ని ఆమోదించింది. 2001లో తొలిసారి జరుగగా అప్పటి నుండి, ఈ రోజు శరణార్థులందరినీ గౌరవించడం, వారి గురించి అవగాహన పెంచడం, వారికి మద్దతు తెలపడం వంటి కార్యక్రమాలు విశ్వవ్యాప్తంగా జరుగుతున్నాయి.

ఇతర అంతర్జాతీయ దినోత్సవాల మాదిరిగా ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే రోజు కాదని, శరణార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు, అమానవీయ పరిస్థితులు, వాటి వెనుక ఉన్న కారణాలు, వీటన్నిటిని గురించి ప్రపంచ మానవ సమాజానికి తెలియజేసి అవగాహన కల్పించేందుకు ఈ సందర్భాన్ని వినియోగించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి , ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ ('యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ – యుఎన్‌హెచ్‌సిఆర్) పిలుపుమేరకు ప్రతి సంవత్సరం జూన్ 20న, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక పౌర సంఘాలు ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. యుద్ధం, హింస కారణంగా వారివారి స్వస్థలం నుండి పారిపోయి వచ్చిన వారిని ఆదరించి వారికి బతుకుదెరువు చూపెట్టాలని, వారిని కూడా తమ వారీగా గుర్తించి, ప్రభుత్వాలు అండగా ఉండాలని, ప్రజలు వీరికి మద్దతుగా ఉండాలని ప్రచారం చేస్తున్నారు.

ప్రపంచ శరణార్థుల దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం, ప్రపంచ శరణార్థుల దినోత్సవ వీడియోలను చూడటం వాటికి ఇతరులకు పంపించడం, సోషల్ మీడియాలో శరణార్థులపై అవగాహన పెంచడం, శరణార్థుల పట్ల అహింస లేకుండేలా చూడడం లాంటి వాటిని అందరూ చేయవచ్చు. శరణార్థుల పేరుతో వచ్చి హింసను ప్రేరేపించే వారిపట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం కూడా ఉంది. శరణార్థులకు నివాస సౌకర్యాలు సరిగా లేక పోవడం,పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం, జీవనోపాధి కొరత, స్థావరాలలో అంటూవ్యాధులు రావడం, స్త్రీలు , బాలికలపై స్థావరాలలో లైంగిక వేధింపులు ఉండడం లాంటి సమస్యలు శరణార్థులు ఎదుర్కోవడం జరుగుతుంది. 1951 కన్వెన్షన్ శరణార్థులకు నివసించే హక్కు, ఇండ్లను నిర్మించుకునే హక్కు, విద్యను అభ్యసించే హక్కు, సామాజిక స్వేచ్ఛ మరియు భద్రత, మతస్వేచ్ఛ, న్యాయస్థానాలను సంప్రదించే హక్కు, గుర్తింపుమరియు ప్రయాణపత్రాలను పొందేహక్కు లాంటివి కల్పించబడ్డా కూడా ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్న శరణార్థులు ఎందరో ఉన్నారు. శరణార్థులు ప్రపంచవ్యాప్తంగా విస్తరింపబడినప్పటికీ, ఎక్కువుగా ఆఫ్ఘనిస్తాన్ ,ఇరాక్ నుంచి రాగా మిగతా వారు సోమాలియా, సుడాన్, డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో నుంచి రావడం జరుగుతుంది. శరణార్థులు ఎక్కువ దూరం వెళ్లకుండా తమ పొరుగు దేశాలకు వెళ్లడం,80% శరణార్థులు పేదదేశాలలో స్థావరాలు ఏర్పర్చుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

శరణార్థుల రకరకాలుగా ఉంటారు.కొందరు వారి సొంత దేశాలు ధ్రువీకరించనప్పటికీ వీరు కూడా రెఫ్యూజీల వలె తమదేశాల నుంచి పారిపోయి వచ్చినట్లు చెప్పుకోవడం, మరికొందరు మిగతా వారిలాగా దేశ సరిహద్దులను దాటకుండా, అదే దేశంలో మరో ప్రాంతానికి తరలి వెళ్ళడం,ఇంకొందరు జాతీయత, ఒకదేశ మంటూ ఉండకుండ ఎటువంటి గుర్తింపు పత్రాలు ఉండకపోవడం మూలాన ప్రభుత్వం నుంచి వచ్చే వైద్య, విద్య లాంటి సేవలను పొందకుండా ఇబ్బందులు పడుచు ఉంటారు. అంతర్జాతీయంగా ఉన్న శరణార్థులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో, అంతర్జాతీయ కార్యాచరణను రూపొందించి విశ్వవ్యాప్తంగా ఉన్న దాదాపు 34 మిలియన్ శరణార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ప్రయత్నిస్తుంది. ఈశరణార్థులు, వేరే దేశాలలో ఉండేందుకు అర్హత లభించినప్పటికీ శరణార్థుల పిల్లలకు సరియైన విద్యను అందించడం లేదని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటి ప్రపంచంలో హింసాత్మక ఘటనల వల్ల వేల కుటుంబాలు వేరే దేశాలకు పారిపోయి శరణార్థులుగా మారుతున్న వారికి అండగా ప్రతిఒక్కరు నిలబడడానికి ప్రయత్నిద్దాం.

(జూన్ 20 ప్రపంచ శరణార్థుల దినం సందర్భంగా..)



గడప రఘుపతిరావు
9963499282
raghupatiraog
@gmail.com

# నిలదీస్తే 'ఉపా'? ఇదేమి రాజ్యం?

***తప్పు, అన్యాయం చేసారని నిలదీస్తే చాలు, అన్యాయంను ప్రశ్నిస్తే చాలు 'ఉపా ' కేసు!ఇదేమి రాజ్యం? ఇదేమి న్యాయం?రాజ్యాంగం ఇచ్చిన, ప్రజాస్వామ్యం ఇచ్చిన ఎన్నో హక్కులను కేంద్రం కాల రాస్తున్నది. నిజం మాట్లాడవద్దు!భావ ప్రకటన స్వేచ్ఛ మీద 'ఉపా' తో దాడి చేస్తుంది, కేంద్రం!ప్రముఖ రచయిత్రి, సామాజిక కార్యకర్త అరుంధతిరాయ్ మీద ఎప్పటిదో 14 ఏండ్ల కింద కేసు ను తోడి తాజాగా ఎన్డిఏ సర్కార్, పీఎం మోడీ ఉపా కేసు పెట్టి విచారణ కు ఢిల్లీ ఎల్జీ ఆదేశాలు జారీ చేయడం ద్వారా ఇంకా సర్కార్ విధానాలు మారలేదు, అనిపిస్తున్నది. అరుంధతి రాయ్ తో పాటు ప్రొఫెసర్ శౌకత్ హుస్సేన్ మీద ఉపా( యూఏపిఏ ) పెట్టారు. ఆజాది లాంటి ఎన్నో అద్భుతమైన పుస్తకాలు రాసిన, తన అభిప్రాయం ను ఎలాంటి జంకు, బొంకు లేకుండా, చెప్పే మాట్లాడే, రాసే అరుంధతి రాయ్ కు తన రచనలకు గాను, అంతర్జాతీయ, ప్రతిష్టాత్మకం బుఖర్ ప్రైజ్,టైమ్స్ మ్యాగజైన్ ఇచ్చే అవార్డ్స్ లభించాయి. ప్రముఖ సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ తో కలిసి, నర్మదా బచావో లాంటి ఉద్యమాల్లో రాయ్ పాల్గొన్నారు.***

పౌరహక్కుల, మానవ హక్కుల, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు ఎవరు కూడ ప్రభుత్వం కు వ్యతిరేకంగా మాట్లాడవద్దు! రైతుల హక్కుల ను, వారి పై నిర్భంధాలను, వారి ఆత్మహత్య ల ను, మహిళల మీద దాష్టికాలను ప్రశ్నించొద్దు! అడగొద్దు, సిఏఏ, ఎన్ఆర్సి లను వ్యతిరేకిస్తే కూడ కేసులే, అదే లౌకిక రాజ్యం లో, ప్రజాస్వామ్య దేశంలో, బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం రద్దు చేస్తామని బహిరంగంగా మాట్లాడిన వారి మీద, మతం పేరిట విద్వేషపు ఉపన్యాసాలతో ప్రజలను ఓట్ల కోసం, అధికారం కోసం విడ దీసి, చీల్చే వారి మీద కేసులు ఉండవు!అబద్దాల తో రాజకీయ పబ్బం గడిపే వారి మీద కేసులు ఉండవు! ప్రతీ ఉపన్యాసం లో క్రైమ్ కనిపించే, ఉండే వారి మీద కేసులు ఉండవు!

**మార్పు కనిపించడం లేదు!**

అధికారం లో ఉండే వారు, ప్రతిపక్షం నేతల మీద ఈడీ, సిబిఐ, ఐటి కేసులు పెట్టి సీఎం లను సైతం జైల్లో పెడుతున్న కేంద్రం కనీసం ఈసారి గట్టి విపక్షం, ప్రతిపక్షం ఉన్న కారణంగా కొంతలో కొంత అయినా మార్పు ఉంటుంది, అని భావించిన జనానికి అరుంధతి రాయ్, ప్రొఫెసర్ శౌకత్ హుస్సేన్ ల పైన ఉపా కేసు పెట్టడం తో ఆందోళన వ్యక్తం అవుతున్నది.ఇండియా కూటమి నేతలు విషయం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ, ఖండించారు.పీఎం మోడీ, బీజేపీ ప్రభుత్వం కు అసలు మెజారిటీ స్వతహాగా లేని పరిస్థితి ఉన్నది.ఈ సందర్భంలో కొంతలో కొంత అయినా, ఏ విషయం లో నైనా టీడీపీ, జెడియూ ల తో సూచనలు సలహాలు ఉంటాయని భావించారు. దేశమంతా నిరసన వ్యక్తం అవుతున్న విషయం లో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీష్ కుమార్ లు ఎలా స్పందిస్తారో చూడాలి! అరుంధతి రాయ్, శౌకత్ హుస్సేన్ ల మీద ఉపా కేసుల విషయం మీద వారి స్పందన ఎలా ఉంటుంది? వారు ఎలా స్పందిస్తారో చూడాలి!ఏది ఏమైనా పీఎం మోడీ ఇంకా తన బలం మీదనే ప్రభుత్వం నడుస్తుందని భావిస్తున్నట్లు కనిపిస్తుంది.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223



**ఆజ్ నహీ తో ఫిర్ కభీ నహీ!**

అరుంధతి రాయ్, శౌకత్ హుస్సేన్ ల మీద ఉపా కేసులు నమోదు చేయడం ను బుద్ధి జీవులు ఖండించాలి!భావప్రకటనను తప్పు పట్టడాన్ని నిరసిద్దాం!ఆజ్ నహీతో ఫిర్ కభీ నహీ!ఏదో ఒక నెపం తో ప్రశ్నించే గొంతులను నిర్భందించడం వల్ల జరిగే ప్రయోజనం ఏమీ లేదు! వాస్తవంగా ఫేక్ ఆరోపణల తో నమోదు చేసే కేసు ల వల్ల జైళ్లలో మగ్గుతున్న వారెందరో ఆందోళన చెందుతున్నారు. ఆయా కుటుంబాలు బయట ఉండి నరకయాతానను అనుభవిస్తున్నాయి. ఉపా లో బెయిల్ కూడ దొరకడం కష్టంగానే ఉన్నది!




## దేశంలో 5,900 ఉపా కేసులు!

దేశంలో 5,900 వరకు ఇలాంటి కేసులు నమోదు చేశారు. ఓమర్ ఖాలిద్ లాంటి సామాజిక కార్యకర్త మూడేండ్లు దాటినా ఇంకా జైలు లోనే ఉన్నాడు. స్టాన్ స్వామి లాంటి వృద్ధ ప్రీస్ట్ జైలు లోనే మరణించడం చూసాము.వరవరరావ్ లాంటి వాళ్ళు అరెస్ట్ అయి చాలా కాలం జైలులో ఉన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా ఇలా చాలా మంది నిర్భందాలకు గురి అయి, జైలులో తీవ్ర అనారోగ్యం పాలు అయ్యారు. జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్ రెండేండ్ల పాటు జైలులో ఉన్నాడు!ఉపా పెట్టారంటే చాలు, జైలు ఈజ్ ది రూల్ అనే పరిస్థితి ఉన్నది. కేవలం 2 శాతం కేసులే ఇందులో రుజువు అయినవి ఉన్నాయి. చాలా మట్టుకు రుజువులు లేనివే, భావప్రకటన ను టెర్రరిస్ట్ అని, దేశ ద్రోహమని కేసులు పెట్టేస్తారు.కాశ్మీర్ మనది కాదని మాట్లాడారని 2010 అక్టోబర్ లో ఒకరి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.ఇప్పుడు దానికి ఎల్జీ ఆదేశం మేరకు ఉపా కింద నమోదు చేశారు. 14 ఏండ్ల తర్వాత ఉపా కేసు పెట్టడం లో మతలబు ఏమిటి?2018 లో 1421 కేసులు దేశంలో నమోదు అయ్యాయి. 2019 లో 1948 కేసులు నమోదు చేశారు. ఇలా చాలా మందిని జైల్లో పెట్టేసారు. కొందరు బెయిలు మీద ఉండగా, సంవత్సరాల తరబడి కొందరు బెయిలు దొరకక ఇంకా జైలులోనే ఉన్నారు. భీమా కోరేగావ్ కేసులో అయితే చాలా మందిని అరెస్ట్ చేసారు,రచయితల మీద ఇలాంటి కేసులు అంటే వారి అభిప్రాయం ను స్వేచ్ఛగా చెప్పే అధికారం లేనట్లే కదా!అభిప్రాయం చెబితే టెర్రరిస్ట్ లు, దేశ ద్రోహులు అయిపోతారా? యూఏపిఏ లో సెక్షన్ 15, సెక్షన్ 35 ప్రకారం టెర్రరిస్ట్, దేశ ద్రోహి, అనవచ్చు, అరెస్ట్ చేసి జైల్లో పెట్టేయవచ్చు, 2019 లో ఉపా లో కొన్ని మార్పులు చేసి బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అరెస్ట్ లు చేయడం కేసులు పెట్టడం జరిగింది.

# బొగ్గు బ్లాకులతోనే మనుగడ!

ఇప్పటికే కొత్త బ్లాకులు లేక గత పది ఏండ్లుగా అపార నష్టం జరిగింది.రాజకీయాలు పక్కన బెట్టి, బొగ్గు బ్లాక్ల సాధింపు కు కృషి చేయాలి. బొగ్గు గనుల ప్రాంతం నుంచి ఎంపిక అయిన ఎంపీలు కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని రావాలి! వేలంలో పాల్గొనకుండా బ్లాకులు వచ్చే పరిస్థితి ఉన్నదా?దేశంలోని కోల్ ఇండియా, సింగరేణి సహా ఎదురుకుంటున్న ఈ బ్లాక్ ల కేటాయింపు సమస్య ను పరిష్కారం చేయడానికి దేశంలోని బొగ్గు గనుల పరిధి లోని 25 మందికి పైగా ఉన్న ఎంపీలు ఆలోచించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వేలంపాట ద్వారా అయినా సరే కొత్త బ్లాకులు అత్యవసరం, అనివార్యం!అనే పరిస్థితి వచ్చింది. లేని పక్షంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం అసాధ్యం అవుతుంది. పోరాటాల పేరుతో సింగరేణి భవిష్యత్తును అడ్డుకోవద్దు అంటున్నది యాజమాన్యం. 2021లో మూడు రోజుల పాటు సమ్మె చేశాం. అయినా సరే ఇల్లందు, సత్తుపల్లి బ్లాక్ ల వేలం ఆగలేదు, వేలంలో సింగరేణి పాల్గొనని కారణంగా ఆ బ్లాక్ లను సింగరేణి కోల్పోయింది. ఇప్పటికైనా కంపెనీ కోసం ఆలోచించాలి. లేకపోతే మిగిలిన బ్లాక్ల ను కోల్పోతాం! బ్లాక్లు లేకపోతే సింగరేణి గోస పడుతుంది.సింగరేణి మనుగడ దృష్ట్యా కొన్ని కొత్త బ్లాకులను సింగరేణి అత్యవసరంగా చేపట్టవలసి ఉంది, అంటున్నారు, అధికారులు,అవసరమైతే బొగ్గు శాఖ నిర్వహించే వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించుకోవాల్సిన అవసరం ఉంది. అలా కానట్లయితే సింగరేణి భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. గతం లో సింగరేణి ప్రాంతంలోని కొన్ని కొత్త బ్లాకులను కేంద్ర బొగ్గు శాఖ వేలం పాటలో ఉంచగా, ఈ వేలం పాటలో పాల్గొనకూడదని సింగరేణి నిర్ణయించిన కారణంగా అత్యంత లాభదాయకమైన కోయగూడెం ఓపెన్ కాస్ట్ 3, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను సింగరేణ సంస్థ కోల్పోయింది. ఇది కంపెనీ మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతోంది.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వేలంపాటలో పాల్గొనడం ద్వారా కూడా కొత్త బొగ్గు బ్లాకులు సాధించుకోవాలని ఆలోచన చేస్తున్నారు.

2015లో గనుల వేలం చట్టం తీసుకొచ్చినప్పుడు సమర్ధించిన అప్పటి రాష్ట్ర పాల కులు దాని పర్యవసనాలను ఆలోచించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కానీ, గత 10



ఏళ్లలో సింగరేణిపై అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన విధానాల వల్ల కలిగిన నష్టాలను, దీర్ఘకాలంలో ఎదుర్కోబోయే సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ప్రభుత్వం గనుల వేలంలో సాకారాత్మక ఆలోచన విధానంతో సాగుతోండటం మంచి పరిణామం అని మైనింగ్ నిపుణులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పట్లో గనుల చట్టంలో మార్పులు వచ్చే అవకాశం లేదని. అది మారనంత వ రకు బొగ్గు బ్లాక్ ల కేటాయింపు వేలంలో తప్పితే దక్కించుకోవడం కష్టమని వారు అంటున్నారు.ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం వేలంపాట మార్గం ద్వారా సింగరేణి ప్రాంతంలోనే కాక ఇతర రాష్ట్రాలలో లాభదాయకంగా ఉన్న ఇతర బ్లాకులను కూడా చేపడితే బాగుంటుందని వారు సూచిస్తున్నారు.

మేధావుల సూచనలను, సింగరేణి కార్మికుల భవిష్యత్ను పరిగణనలోకి తీసుకుని పలుమార్లు కేంద్రంతోనూ మాట్లాడిన తర్వాతే సింగరేణి సుస్థిర భవిష్యత్ను కాపాడాలన్న ఉద్దేశంతో వేలం దిశగా ఆలోచన చేయడం జ రుగుతోంది, అంటున్నది యాజమాన్యం! వాస్తవ పరిస్థితులు ఈ విధంగా ఉండగా కొన్ని యూనియన్ల వారు బొగ్గు వేలం పాట ను అడ్డుకుంటామని, సింగరేణి దీనిలో పాల్గొనకూడదని హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో కూడ ఇదే సమస్యపై కొద్ది రోజులు సమ్మె కూడా చేసిన కార్మికసంఘాలు తద్వారా సింగరేణి మనుగడ కోసం అదనంగా చేకూర్చిన ప్రయోజనం ఏమీ లేదు.మరో ముఖ్యమైన విషయం ఏంటంటే సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్ లు వస్తాయ న్న ఉద్దేశంతో వేల కోట్ల రూపాయాలతో సత్తుపల్లి, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో సీహెచ్పీలు, రైల్వే లైన్లు, ఇతర అనేక మౌలిక సదుపాయాలు క ల్పించుకోవడం జరిగింది. ఇప్పుడు మనం కనీసం వేలంలో పాల్గొనడం ద్వారానైనా మిగిలిన బ్లాక్ ను దక్కించుకోగలిగితే మన మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోగలుగుతాం అంటున్నారు అధికారులు,ఒకవేళ మళ్లీ వేలానికి దూరంగా ఉంటే ఉన్న బ్లాక్ లను ప్రైవేట్ వారు ద క్కించుకుంటారు. ఇప్పుడు కొత్త బ్లాకులు చేపట్టకపోతే 2027 తర్వాత సింగరేణిలో లో ప్రస్తుత ఉన్న 40 బొగ్గు గనుల్లో బొగ్గు నిల్వలు తరగిపోయి కేవలం 30 మాత్రమే మిగిలి ఉంటాయి.2040 నాటికి కేవలం 12 గనులు మాత్రమే మిగులుతాయని చెబుతున్నారు. కనుక సింగరేణి సంస్థకు ఏ విధంగా అయినా సరే ఇప్పుడు అత్యవసరంగా కొత్త బ్లాక్ ల కేటాయింపు జరగాలని, కొత్త బ్లాకులో రాకతోనే సింగరేణి సంస్థ మనుగడ ముడిపడి ఉంటుంది.కాబట్టి వేలం లో పాల్గొనకుండా బ్లాక్ లను ఇప్పించే పని మన తెలంగాణ నుంచి ఎంపీ గా గెలిచి కీలక కేంద్ర బొగ్గు శాఖ మంత్రి అయిన కిషన్ రెడ్డి చేయాలి! ఆయన చేతిలో సింగరేణి భవిష్యత్తు ఉన్నది!

**శ్రావణపల్లిని తప్పించాలి!**

మందమర్రి సమీప శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్ ను మరోసారి కేంద్రం వేలం జాబితాలో పెట్టింది. గత నాలుగేళ్ల క్రితం సింగరేణి కి ఈ బ్లాక్ వల్ల ఆర్థిక ప్రయోజనం ఉండదని, 70 శాతం అడవి, 30 శాతం మామిడి తోటలు ప్రైవేట్ భూములు ఉన్నాయని, సింగరేణి వదిలేసింది. ఒక ప్రైవేట్ సంస్థ ఈ బ్లాక్ కు దరఖాస్తు చేసుకున్నా, ఒక్కరే వేశారు కాబట్టి ఇవ్వలేదు. ఇప్పుడు మళ్ళీ వేలం జాబితాలో శ్రావణ్ పల్లి వచ్చింది. చుట్టుపక్కల గ్రామాల్లో అక్కడ తమ భూములు ఇచ్చేది లేదని, అక్కడ బొగ్గు తవ్వకానికి అంగీకరించేది లేదని ఆయా గ్రామాల ప్రజలు తెగేసి చెబుతున్నారు. టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి శ్రావణపల్లి బ్లాక్ ను వేలం జాబితా నుంచి మినహాయించాలని కోరారు. స్థానిక బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే, గడ్డం వివేక్,ఎంపీ గడ్డం వంశీ లను కూడా ఈ విషయంలో శ్రద్ద తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ, రైతుల పంట భూములను కాపాడాలని కోరుతున్నారు.గని వద్దంటే, వద్దు అని ప్రజలు అంటున్నారు!

- ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223.

# శరణార్థులను ఆదుకుందాం




***ప్రపంచ శరణార్థుల దినోత్సవం ప్రతి ఏట జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ప్రపంచంలోని శరణార్థుల గురించి అవగాహన కలిపించడం ఈ రోజు లక్ష్యం. "శరణార్థులను స్వాగతించే ప్రపంచం కోసం శరణార్థులకు సంఘీభావంపై దృష్టి పెట్టాలి" అనే నినాదాన్ని ఈసంవత్సరం ఇతివృత్తంగా తీసుకున్నారు.ఇతర అంతర్జాతీయ దినోత్సవాల మాదిరిగా ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే రోజు కాదు. శరణార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు, అమానవీయ పరిస్థితులు, వాటి వెనుక ఉన్న కారణాలు, వీటన్నిటిని గురించి ప్రపంచ మానవ సమాజానికి తెలియజేసి అవగాహన కల్పించేందుకు ఈ రోజును వినియోగించుకుంటారు. యుద్ధం, హింస కారణంగా వారివారి స్వస్థలం నుండి పారిపోయి వచ్చిన వారిని ఆదరించి వారికి బతుకుదెరువు చూపెట్టాలని ప్రజలకు తెలుపుతారు.***

స్వదేశంలో వేధింపులు లేదా హాని భయం కారణంగా మరొక దేశంలో రక్షణ కోరుకునే వ్యక్తులను శరణార్థులు అంటారు. యుద్ధం, అణచివేత, ప్రకృతి వైపరీత్యాలు వాతావరణ మార్పులు లాంటివి శరణార్థులుగా మారడానికి కారణాలు. 1951లో రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలోని యుద్ధ సంబంధిత శరణార్థుల హక్కులను పరిరక్షించేందుకు ఐక్యరాజ్యసమితి శరణార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. 1967లో ప్రకృతి విపత్తుల వలన కూడా మరో దేశానికి వెళ్లిపోయిన వారిని కూడా శరణార్థులుగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. భూకంపాలు, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు కూడా ప్రజలను పారిపోయేలా చేస్తాయి. ఇటువంటి వారిని పర్యావరణ శరణార్థులనంటారు.

2023 సం.చివరి నాటికి ప్రపంచ శరణార్థుల సంఖ్య 4.34 కోట్లకు చేరుకుంది. ఇది గత ఏడాది కంటే ఏడు శాతం ఎక్కువ. ఈ పెరుగుదలకు సూడాన్ మరియు ఉక్రెయిన్ దేశాలలో కొనసాగుతున్న సంఘర్షణలే కారణం. దశాబ్దం క్రితంతో పోలిస్తే శరణార్థుల సంఖ్య మూడు రెట్లు పెరిగారు. వీరిలో ఆఫ్ఘనిస్తాన్, సిరియా దేశాలకు చెందినవారు అధికంగా ఉన్నారు. 75 శాతం మంది శరణార్థులు తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు. ప్రపంచంలోని శరణార్థుల్లో 85 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన వారే. అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి చాలా మంది శరణార్థులు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఉదాహరణకు, ఆఫ్ఘనిస్తాన్‌లోని సంఘర్షణ నుండి శరణార్థులు తరచుగా పాకిస్తాన్, ఇరాన్ లేదా ఐరోపాకు వెళ్తున్నారు.

2023కి ముందు: రెఫ్యూజీ కన్వెన్షన్ 1951 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 21 లక్షల మంది శరణార్థులు ఉన్నారు. 1980సం.కి వీరి సంఖ్య ఒక కోటికి చేరింది. 1980లలో ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియాలో జరిగిన యుద్ధాల కారణంగా 1990 నాటికి రెండు కోట్లకు పెరిగింది. తదుపరి రెండు దశాబ్దాలలో వీరి సంఖ్య స్థిరంగా ఉంది. అయితే 2001లో ఆఫ్ఘనిస్తాన్ మరియు 2003లో ఇరాక్‌పై యునైటెడ్ స్టేట్స్ దండయాత్ర , దక్షిణ సూడాన్ మరియు సిరియాలో అంతర్యుద్ధాలతో పాటు 2021 చివరి నాటికి శరణార్థుల సంఖ్య మూడు కోట్లకు మించిపోయింది. మొత్తం శరణార్థులలో 72 శాతం కేవలం ఐదు దేశాల నుండి వచ్చారు. ఆఫ్ఘనిస్తాన్ (64 లక్షలు), సిరియా (64 లక్షలు), వెనిజులా (61 లక్షలు), ఉక్రెయిన్ (60 లక్షలు) మరియు పాలస్తీనాలు (60 లక్షలు) ఈ ఐదు దేశాలు. ప్రపంచవ్యాప్తంగా శరణార్థులు ఇరాన్ (38 లక్షలు), టర్కీ (33 లక్షలు), కొలంబియా (29 లక్షలు), జర్మనీ (26 లక్షలు) మరియు పాకిస్తాన్ (20 లక్షలు) దేశాలలో ఎక్కువగా ఉన్నారు. గత దశాబ్దంలో టర్కీ మినహా ఈ ప్రధాన అతిధేయ దేశాలలో శరణార్థుల సంఖ్య పెరిగింది. ఇరాన్ మరియు పాకిస్తాన్‌లోని దాదాపు శరణార్థులందరూ ఆఫ్ఘన్‌లు కాగా, టర్కీలో ఎక్కువ మంది శరణార్థులు సిరియన్లు. చాలా మంది శరణార్థులు తమ దేశానికి సమీపంలోనే ఉన్నారు. 69 శాతం మంది వారి పొరుగు దేశాలలో ఆతిథ్యం పొందుతున్నారు. శరణార్థుల మూల దేశాలకు సరిహద్దు లేని ఏకైక ప్రధాన ఆతిథ్య దేశం జర్మనీ. 2023 సంవత్సరం చివరి నాటికి జర్మనీలో అత్యధిక మంది శరణార్థులు ఉక్రెయిన్ (11 లక్షలు), సిరియా (7,05,800), ఆఫ్ఘనిస్తాన్ (2,55,100) మరియు ఇరాక్ (146,500) నుండి వచ్చారు.

శరణార్థులు వారి దేశం నుండి పారిపోయే సందర్భాలలో అత్యాచారం, హింస, కిడ్నాప్, ఏకపక్ష నిర్బంధం, దోపిడీ మరియు మానవ అక్రమ రవాణా లాంటి అనేక ప్రమాదాలకు లోనవుతున్నారు. కొంత మంది మరణించారు కూడా. 2021 నుండి 2023 సం.ల మధ్య సహారా ఎడారిని దాటుతున్నప్పుడు 950 మంది మరణించారు. అయినప్పటికీ వాస్తవ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చు. అదే సమయంలో తరలింపులో ఉన్న 7,600 మంది మధ్యధరా సముద్రంలో తప్పిపోవడమో లేదా మరణించడమో జరిగింది. శరణార్థులు ప్రస్తుతం వారు ఉంటున్న దేశాలలో ఆర్థిక సమస్యలు, అన్ని రకాల వనరులు అందుబాటులో లేకపోవడం, ఉపాధి కొరకు అన్వేషణ, స్థానిక ప్రజల నుండి మద్దతు లేకపోవడం, సాంస్కృతిక విబేధాలు, ఒంటరితనం, చట్టాన్ని అమలు చేసే వారి నుండి వేధింపులు, సామాజిక స్థితిని కోల్పోవడం వంటి సమస్యలను ఎదుర్కుంటున్నారు.

అంతర్జాతీయ చట్టాలను అనుసరించి అన్ని దేశాలు వీరిని చెరదీయాలి. వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా భావించకుండా సౌకర్యాలను కల్పించాలి. స్థానిక ఇబ్బందుల నుండి రక్షించాలి. మానవత్వంతో వ్యవహరించాలి.

(జూన్ 20 ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా..)



డీజే మోహన్‌రావు
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

## నెత్తురు ఊరుతుంది..!!

అధికార భద్రత కోసం
ఉక్కుపాదం మోపిన
నేల దండకారణ్యం...!
ఏ గూడెంను కదిలించినా
రక్తం స్రవిస్తుంది
ఎక్కడ త్రవ్వినా
నెత్తురు ఊరుతుంది...!
ఏర్లూ వాగులూ వంకలన్ని
రక్త ప్రవాహాలే..! దాడులకు ఆకులు
అల్లల్లాడుతున్నాయి
నెత్తుటి దుప్పటి కప్పుకున్న
నేడు దండకారణ్యం కత్తుల కోలాటంతో
కదుల్తూనే ఉంటుంది యుద్ధ సంగీతాన్ని
మ్రోగిస్తూన్నాం.....!!!

శోభరమేష్
కాకతీయ విశ్వవిద్యాలయం
8978656327

## కల్లు గీతకార్మికులను ఆవేదన ఎవ్వరికి పట్టదా?

బీరు బ్రాండి రాజ్యమందు ఉండి గీతబతుకులలో మార్పులేక పాలకులకు చిన్న చూపుకు ఎక్కి ఎక్కి ఏడ్చున కష్టజీవులకల్లుకుండ ఏమిపాపంచేసిందాని గీతకార్మికులు ఆవేదన పడుతున్నారు. నేటి గీతకార్మికుల స్థితిగతులు చిద్రమై, అస్తవ్యస్తంగా ఉన్నాయి. గౌడకులవృత్తి అదమ పాతాళంలో పడిపోయింది. నిత్యం గౌడన్నల మరణవార్త లు చూడని పేపర్లు లేవు.ఆ దయనీయమైన బతుకుల ప్రమాదపు వార్తలు తెలుపని, చూపని చానళ్ళులేవు. ఇవిచూస్తూ ఏమిచేయలేని నిస్సహాయా స్థితిలో గౌడజాతి ఉందనడంలో ఏలాంటి సందేహంలేదు. ఈవృత్తిని 19ఏళ్ళ నుంచి దాదాపు 75 సంవత్సరాల వయస్సు కలవారు సైతం ఈవృత్తిని చేస్తున్నారు. బతుకు జీవన పోరాటంలో ప్రతి రోజుఏదో ఒక మూలన పిట్టలా రాలిపోతున్నారు. తాడు ఎక్కే క్రమంలో మోకుజారిన, కాలుజారిన, చెట్టువిరిగిన పురుగు ముట్టిన మరుక్షణం ప్రాణం గాలిలో కలుస్తుంది.ప్రాణానికి విలువలేదు.బతుకు మీద నమ్మకంలేదు.ఇంత ప్రమాదమైన వృత్తిని వదులుకోలేక ,కుటుంబాలను పోషించలేక జీవచ్చవంలా బతుకుతున్నారు. గీతన్నల శరీరం ఓదెబ్బల కొలిమై,వారిచేతులు నెర్రెలువారి పగుళ్ళుతో ఉంటాయి. వృత్తిచేసేవారి కుటుంబాలలో బాధలు వర్ణాతీతం. మరణించిన వారు ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి బతుకులు ఆగం అయినవారు కొందరైతే వికలాంగులుగా మారినవారు మరికొందరు. అవిటివాళ్ళుగామారి అనాదలైనవారు మారేందరో ఉన్నారు.బతుకు భరోసా అయిన భర్త లను కోల్పోయి వితంతువులు మరికొందరు ఇలా ఎన్నో ఇబ్బందుల నడుమ గీతకార్మికుల సతమతవుతూన్నారు. అనాదిగా వస్తున గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా చూసి ప్రభుత్వాలు వృత్తి రక్షణ కల్పించాలి. ప్రతి గౌడసొసైటికి 10 ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాల పెంపకానికి నీటివసతి కల్పించాలి. హైబ్రీడ్ తాటి ,ఈతచెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి. గీతకార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే పదిలక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ప్రతి గీతకార్మికునికి వృత్తిపరంగా 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలి. నీరాస్టాల్ ఏర్పాటు చేసి వాటికి గౌడకులస్థులను భాగస్వామ్యులను చేయాలి.

- కామిడి సతీశ్ రెడ్డి,జడల్ పేట,జయశంకర్ భూపాలపల్లి

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**

**కొడంగల్ జూన్ 19 (జనం సాక్షి):**

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్అండ్‌బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని, భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో నిర్మించే అతిథి గృహమునకు సంబంధించి నమూనాను రూపొందించి టెండర్లకు పిలవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని తాండూర్ ఆర్డీవోకు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్,కొడంగల్ తాహసిల్దార్ బి.విజయ్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహం




**పెచ్చులు ఊడి పడుతున్న భవనం**

**చేవెళ్ల జూన్ 19 (జనం సాక్షి)**

చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బాలుర వసతిగృహం భవనం శిథిలావస్థకు చేరి స్లాబ్ పెక్కులు ఊడి కింద పడుతున్నాయని...దానికి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. అలాగే వసతి గృహంలో బోరు పనిచేయడం లేదని నీటి సమస్య కూడా ఉందని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు హాస్టల్ భవనాన్ని సందర్శించి నూతన భవనం మంజూరు చేయాలని లేదా మరమ్మత్తులు చేయాలని నీటి సమస్య పరిష్కారం చేసే విధంగా చొరవ చూపించాలని అన్నారు. లేనిపక్షంలో ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్ వసతిగృహం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## చెట్టు నరికివేత పై అధికారుల నోటీసులు

**జనం సాక్షి కథనానికి స్పందించిన అధికారులు**

**రాజేంద్రనగర్, జూన్ 19(జనం సాక్షి)**

మణికొండ మున్సిపాలిటీ తిరుమల హిల్స్‌లో ప్రకృతికి విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా పచ్చని చెట్టు నరికివేత పై ఎలక్ట్రిసిటీ అధికారులు, రంగారెడ్డి జిల్లా డిఎఫ్ఓ ఉన్నతాధికారులు స్పందించారు. జూన్ 9న మణికొండ మున్సిపాలిటీ లో పచ్చని చెట్లకు శాపం అనే జనం సాక్షి కథనానికి స్పందించిన అధికారులు. తిరుమల హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పి. అవినాష్ ఫిర్యాదుతో సదరు వ్యక్తిపై అటవీ శాఖ 1967, వాల్టా చట్టం 2002 ల జీవ వైవిధ్య ఉల్లంఘన చట్టం ప్రకారం నోటీసులు జారీ చేశారు. తిరుమల హిల్స్ ప్లాట్ నెంబర్ 56 సర్వేనెంబర్ 87,119 నందు సదరు వ్యక్తి ఇంటి ఎదుట 10 సంవత్సరాల పచ్చని చెట్టును నరికివేతపై చర్యలు తీసుకుంటామని దీనిపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాల్సిందిగా కోరారు. అలాగే సదరు వ్యక్తి పర్సనల్ ట్రాన్స్ఫారం తన ఇంటి పరిసరాల్లో కాకుండా అక్రమంగా ఇంటి ఎదుట ఉన్నందుకు టీజీఎస్పీడీసీఎల్ ఇబ్రహీంబాగ్ విద్యుత్ అధికారులు అక్కడి నుంచి 30 రోజుల్లో తొలగించాలని లేని యెడల విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని నోటీసులు జారీ చేశారు.

## జూన్ 19న ఫాల్కన్ టెక్నోప్రాజెక్ట్స్ ఐపీఓ ప్రారంభం

**ఖైరతాబాద్, జూన్ 19 (జనం సాక్షి) :**

ఫాల్కన్ టెక్నోప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.13.69 కోట్ల వరకు సమీకరించాలని యోచిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ..జూన్ 19న ఐపీఓ ప్రారంభం కానుందని తెలిపారు. ముంబైకి చెందిన ఫాల్కన్ టెక్నోప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ పెట్రోలి యం రిఫైనరీలు, హౌసింగ్ ఎస్టేట్స్, న్యూక్లియర్ పవర్, కన్స్ ట్రక్షన్ వంటి రంగాల్లో క్లయింట్లకు మెకా నికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలను అందించడంలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. తన ఎస్ఎంఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.13.69 కోట్ల వరకు సమీ కరించాలని యోచిస్తోందన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్ఫామ్లో పబ్లిక్ ఇష్యూను ప్రారంభించడానికి కంపెనీ ఆమోదం పొందిందన్నారు. పబ్లిక్ ఇష్యూ జూన్ 19న ప్రారం భమై జూన్ 21న ముగుస్తుందని తెలిపారు. పబ్లిక్ ఇష్యూ ద్వారా వచ్చిన మొత్తాన్ని వర్కింగ్ క్యాపి టల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరా లతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులను వినియోగించనున్నట్లు చెప్పారు. కెఫిన్ టెక్నాల జీస్ లిమిటెడ్ ఈ ఇష్యూకు లీడ్ మేనేజర్ గా వ్యవ హరిస్తోందని అన్నారు.



## నిరుపేదలకు అండగా కాంగ్రెస్

**కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్ జూన్ 19 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతు నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న భౌరంపేటకు చెందిన సుజాత కు ఆర్థిక సహాయ నిమిత్తం బుధవారం సీఎం సహాయ నిధి నుండి రెండు లక్షల 50 వేల రూపాయలను ఆమె భర్త నాగరాజుకు ఎల్ వో సి మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్లో పేదలకు వైద్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి తగు ప్రాధాన్యతను ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, సుద్దనోళ్ల సంజీవరెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, గణేష్, నర్సింగ్ రావు, ప్రసన్నకుమార్, నరేష్, అమీర్ అలీ, స్వాతి, శ్రీలత ముదిరాజ్, ఫారిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ లక్ష్యాన్ని చేరుకోవాలి..!

**హైదరాబాద్ జూన్ 19 (జనం సాక్షి)**

రెవెన్యూపై నిర్దేశించిన లక్ష్యాల్ని ఈ నెలాఖరులోపు చేరుకోవాలని ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో రెవెన్యూపై ఎండీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి జలమండలి పరిధిలోని డివిజన్ల పరంగా రెవెన్యూ కలెక్షన్‌పై వివరాలు తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాల్ని ఈ నెలాఖరులోపు చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొండి బకాయిలు, కమర్షియల్ వినియోగదారుల బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటిదాకా ఉన్న పెండింగ్ బిల్స్‌పై ఆరా తీశారు. బిల్లులు చెల్లించని వారికి.. బిల్లు చెల్లించేలా మెసేజ్ పంపించాలన్నారు. అందులో వారు కట్టాల్సిన మొత్తం వివరాలు ఉండాలని చెప్పారు. వారు స్పందించని పక్షంలో మరోసారి హెచ్చరిక సందేశం పంపాలన్నారు. అయినా.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వినియోగదారుల నల్లా కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ - 1 అజ్మీరా కృష్ణ, ఆపరేషన్ డైరెక్టర్ - 2 స్వామి, అన్ని సర్కిళ్ల సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

**సీపీ తరుణ్ జోషి**

**డ్రగ్స్ మీద పోరాటంలో యువత పాలుపంచుకోవాలి**




**మల్కాజిగిరి,జూన్ 19 (జనం సాక్షి)**

జూన్ 26న ప్రతి ఏటా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం సందర్భంగా నేరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో నిషేధిత మత్తుపదార్థాల వ్యతిరేక ప్రచార పోస్టర్లను కమిషనర్ తరుణ్ జోషి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా సరే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద క్రమంతప్పకుండా చేస్తున్న తనిఖీలతో పాటు, ప్రత్యేక ఎస్ఓటి బృందాల ద్వారా ఎన్నో గంజాయి, ఓపియం, హెరాయిన్ వంటి నిషేధిత డ్రగ్స్ సరఫరా ముఠాలను పట్టుకొని ఎన్ పిఎస్ చట్టం-1985తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ ఎస్బి కరుణాకర్, ఏసిపి ఐటీ సెల్ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# హోంగార్డుల నియామకాలకు సీఎం ఆదేశాలు హర్షణీయం



**ఖైరతాబాద్, జూన్ 19 (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర సీఎం హోంగార్డుల నియామకం చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం హర్షణీయం అని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రస్తుతం సర్వీసులో ఉన్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని సీఎంను నేరుగా కలిసి బాధలు చెప్పుకునే అవకా శం కల్పించాలని, వినతి పత్రం అందజేసి తాండూ రు ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్రం హోంగార్డు చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డిని తన నివాసంలో కలిసి కోరినట్లు తెలంగాణ హోంగార్డుల సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఓడి విభాగాలలో పనిచేసే హోంగార్డులకు రెగ్యులర్ డ్యూటీలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం చేపట్టబోతున్న నియామకా లలో రాష్ట్రంలోని మొత్తం ఓడీ హోంగార్డుల సంఖ్య ను పరిగణలోకి తీసుకొని వారికి రెగ్యులర్ డ్యూటీ లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన హోంగార్డు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఇందులో అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కరించక పోవడంతో హోంగార్డ్స్ రమేష్, రవీందర్ ఆత్మహత్య లాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రస్తుత సీఎం గాంధీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమాలలో తమకు అండగా నిలబడి తమ సమస్యలు పూర్తి స్థాయిలో తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కుమారస్వామి ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ గోపాల్ నాయక్ పాల్గొన్నారు. తెలంగాణ హోంగార్డుల సంక్షేమానికి కృషి చేసి వాళ్ల సాధక బాధలు ఎమ్మెల్యేకు విన్నవించినట్లు తెలిపారు.



## చేవెళ్ళ అభివృద్ధికి కృషి చేస్తా

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**వికారాబాద్ రూరల్ జూన్ 19 (జనం సాక్షి)**

చేవెళ్ల పార్లమెంటు సభ్యులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో పౌరసన్మాన కార్యక్రమంలో భాగంగా ఎంపీని సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ అసెంబ్లీ ప్రజలు. పౌరసన్మానం కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు శివరాజ్ సదానంద రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఆర్టిఏ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు ఆపి రెడ్డి, దేవుళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ లీగల్ కన్వీనర్ రమేష్ ముదిరాజ్, రాజు నాయక్, నవీన్ కుమార్, వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు బిజెపి అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొడంగల్‌లో పనులు వేగవంతం చేయాలి

**పేట, వికారాబాద్ కలెక్టర్లు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై ఇద్దరు కలెకర్లు కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను ఆదేశించారు. నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్ మండలాలలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోస్గి పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం కోసం స్థల సేకరణ సేకరణ ఎంత వరకు వచ్చిందని అరా తీయగా పట్టణ సమీపంలోని సర్వే నంబర్ 1665లో 4 ఎకరాలకు పైగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు కోస్గి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అలాగే కొస్గి కి ఒక డిగ్రీ కళాశాల కూడా మంజురైందని ఆయన కలెక్టర్ కు వివరించారు. మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు



డబుల్ రోడ్డు నిర్మాణానికి, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయి ప్రస్తుతం అగ్రిమెంట్ దశలో ఉన్నాయని నారాయణపేట ఆర్అండ్‌బి ఈఈ రాములు తెలిపారు.వీటితో పాటు మద్దూరు, కోస్గి ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, సరిపడా వస్తు సామగ్రి కావాల్సి ఉందని నారాయణపేట జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ..జిల్లాలో కొత్తగా ఏర్పడిన గుండుమాల్, కొత్తపల్లి మండలాలలో కొత్త పిహెచ్‌సిలను ఏర్పాటు చేయాలని, అలాగే కోస్గి పట్టణంలో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. వీటికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.ఇక ఆ రెండు మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులు పూర్తయిన పాఠశాలలలో పెయింటింగ్ వేయాల్సి ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని కోరారు.స్పందించిన కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి వెయిటింగ్ చేయాల్సిన పాఠశాలల జాబితా ఇవ్వాలని డీ ఈ ఓ ను ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రభాకర్ రావు మాట్లాడుతూ మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో జూన్ నుంచి 12,400 మంది వినియోగదారులకు గృహజ్యోతి పథకాన్ని అమలు చేయడం జరిగిందని, మిగతా అర్హులను గుర్తించి వారికి కూడా గృహజ్యోతిని అమలు చేస్తామని ఆయన తెలిపారు. మద్దూరు కోస్గి కొత్తపల్లి గుండుమల్ మండలాలకు సంబంధించి రెండు 33 కేవి సబ్ స్టేషన్‌ల కోసం ప్రతి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని తెలిపారు. వచ్చే వేసవికాలంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కడ అధికారి వెంకట్ రెడ్డి మిషన్ భగీరథ ఈఈను అదేశించారు.మిషన్ భగీరథ ఏంట్రా ఈఈ రంగారావు మాట్లాడుతూ కోస్గి మద్దూర్ మండలాల్లో 139 పనులను ప్రతిపాదించడం జరిగిందని చెప్పారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో రూ.165 కోట్ల నిధులతో అంతర్గత రహదారులు డ్రైనేజీల నిర్మాణం, ఇతర పలు అభివృద్ధి పనులకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను త్వరితగట్టిన పూర్తి చేయాలని, ప్రతిపాదించిన పనులకు టెండర్లు పిలవాలని, టెండర్లు పూర్తయిన వాటి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కొత్త చట్టాలపై పోలీసులు అవగాహన పెంచుకోవాలి

## డిసి ఆర్బీ డీఎస్పీ మహేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జులై ఒకటి నుండి కొత్త చట్టాల అమలు కానున్న సందర్భంగా పోలీసులు ఆ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని డిసి ఆర్బి డీఎస్పీ మహేష్ అన్నారు. బుధవారం భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డిసి ఆర్బి డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్, నారాయణపేట సిఐ శివశంకర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్త చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం-2023 ఈ నూతన చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలమని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. నూతన చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించి, నేరస్తులకు శిక్షలు వేయించగలమని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏ ఎస్సైలు, ఎచ్ సిలు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటతో విద్యార్థుల్లో ఉత్తేజం

- ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్య
- ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు అధిరోహించారు
- జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ





**కొల్చారం జూన్ 19 (జనం సాక్షి)**
విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి అని రాష్ట్ర అటవీ పర్యావరణం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కుల్చారం జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ రాహుల్రాజ్‌లతో కలిసి మంత్రి అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్థానిక శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యతోనే అంతరాలు పోవాలని, ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. చదువును కొనకండి, చదువుకోండని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమైన మొదటి రోజే రాష్ట్రంలో ఎన్నడు జరగని విధంగా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, యూనిఫామ్‌లు విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రికి విద్యాశాఖ విద్యా పట్ల ఉన్న ఆసిక్తి నిదర్శనమని అన్నారు. అనంతరం మంత్రి, స్థానిక శాసనసభ్యులు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య, పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసామన్నారు మహిళ సంఘాలచే కుట్టించిన ఏకారుప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పాఠశాలల అభివృద్ధి పనులలో నేను అనుకున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో 90 శాతం పనులు పూర్తయినాయని, వారంలోగా వంద శాతం పుర్తవుతాయని అన్నారు. నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. అనంతరం కుల్చారం మండలంలో రూ. 120,00 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్తు భవనాన్ని ప్రారంభించారు. పోతంశెట్టిపల్లిలో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి కి రూ. 2.5కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజుల కాశినాథ్, జడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ నాయకులు శేషశయన రెడ్డి, సుహాసిని రెడ్డి గ్రంథాల సంస్థ మాజీ అధ్యక్షులు చంద్ర గౌడ్ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఎంపిటిసి జిల్లా ఫోరం అధ్యక్షులు ఉదయ వేమారెడ్డి, మాజీ ఎంపీపీ సావిత్రమ్మ, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రోత్సహించాలి

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి బ్యూరో జూన్ 19 (జనం సాక్షి)**
బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పదో తరగతి లో ప్రతిభ కనబర్చిన బాలికలకు వీఐపీ సంస్థ తరపున రూ.5వేల నగదు బహుమతి, రూ.20 వేల ఫిక్స్ డిపాజిట్ లను ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, పాఠశాలకు, గ్రామ పంచాయతీ కి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పేదరికం, అక్షరస్యత రెండింటికి పరస్పర సంబంధం ఉంటుందని, పేదరికాన్ని అక్షరాస్యత ద్వారా నిర్మోలించగలమని అన్నారు. బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కష్టపడి చదివితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చున్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన బాలికలు ఇంటర్‌లో కూడా టాపర్స్‌గా నిలవాలన్నారు. ఏ రంగంలో ఉన్న అందరికంటే ముందుండాలనే సంకల్పం ఉండాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ రోజు వనపర్తి లో అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి, కానీ, ఒక్క వెటర్నరీ కి సంబంధించి ఎలాంటి విద్యా సంస్థ లేదు కాబట్టి వెటర్నరీ కాలేజీ తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యలో ఇంకా ఈ ప్రాంతాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ రోజు ప్రభుత్వం టాటా గ్రూప్ తో ఒప్పందం చేసుకుని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, తద్వారా 30 లక్షల ఉంద్యోగాలను సృష్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తి తో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీఐపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమని అన్నారు.

### ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్నతనిస్తోంది:ఎమ్మెల్యే మేఘారెడ్డి

వీఐపీ సంస్థ ఎన్నో ఏళ్ళ నుంచి జిల్లా లో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహింస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అన్ని దానాలలోకెల్లా విద్యాదానం గొప్పదని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ అన్నారు. ఆ దిశగా వీఐపీ సంస్థ బాలిక విద్యను ప్రోత్సాహించడం ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్ లో కూడా వీరు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, వీఐపీ సంస్థ ఈడి నాగేంద్ర స్వామి, డిఈఓ గోవింద రాజులు,మునిసిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ ఛైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులు బీ కృష్ణ, కదిరే రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలి

## ఎంపీడీఓ కోటేశ్వర్

**వనపర్తి, జూన్ 19, (జనం సాక్షి)**
పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలనిఎంపీడీఓ కోటేశ్వర్ ఉపాధ్యాయులను కోరారు. వనపర్తి జిల్లా పరిధిలోని పాన్ గల్ మండలం మాధవరావు పల్లి ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ తనిఖీ చేశారు బుదవారం మధ్యాహ్న భోజన ఏర్పాట్లను,ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు శాతం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకొని పాఠశాల అభివృద్ధిని సాధించాలని అన్నారు. పాఠశాల ఆవరణలోనే సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించి మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్న హెడ్మాష్టర్ తీరును ప్రశంసిచారు.

# ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి

## కలెక్టర్ బదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జూన్19(జనం సాక్షి):**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్ భూసమస్యలను రానున్న పది రోజుల్లో పరిష్కరించాలని నాగర్ కర్నూల్ నూతన కలెక్టర్ బదావత్ సంతోష్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావుతో కలిసి ఆర్డీవోలు తాసిల్దారులతో ధరణి పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామారావుని జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధిలోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. తను ప్రతిరోజు ధరణి దరఖాస్తుల పరిష్కారంపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. తాహసిల్దార్లు నిబద్ధతతో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్లో ఉన్న మండలాల అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసిల్దారుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు నాగరాజ్, శ్రీనివాసులు, మాధవి, కలెక్టరేట్ సూపరింటెం డెంట్‌లు జాకీర్ అలీ శ్రీనివాసులు, కార్తీక్ కుమార్, ఈడియం నరేష్, ధరణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికత పెంచాలి

## లాభసాటి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

## జెడ్పీ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి



**వనపర్తి , జూన్ 19 (జనం సాక్షి):**
రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా లాభసాటి వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి సూచించారు. వ్యవసార శాఖ అధికారులకు సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చాలా సారవంతమైన భూములు, వ్యవసాయానికి అనువైన వాతావరణం ఉందనీ, వ్యయసాయ శాఖ రైతులతో నిరంతర సమావేశాలు ఏర్పాటు చేసి వ్యవసా రంగంపై తగిన సూచనలు సలహాలు ఇస్తుండాలని కోరారు. ఆశించిన దిగుబడులు రాకుండా పంటల్లో నష్టాలు వస్తే రానున్న కాలంలో వ్యవసాయం కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అధిగమించాలంటే విద్యార్థులను క్షేత్రస్థాయిలో వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థి దశలో పిల్లలను క్షేత్ర స్థాయి ప్రదర్శనలు తీసుకెళ్ళే విధంగా పాఠ్యాంశాల్లో పొందుపరచాలని కోరారు. వచ్చే తరం వ్యవసాయాన్ని ఆధునిక, సాంకేతికతతో లాభసాటి వ్యవసాయం చేసేవిధంగా ఇప్పటి నుంచే చొరవ తీసుకోవాలని సూచించారు. పామాయిల్, పప్పు ధాన్యాలు, కూరగాయలు వంటి పంటల వైపు రైతులను మల్లించాలని, అందుకు రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి కొయ్యాలను కాల్చకుండ సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని సూచించారు. భూసారం పెంచి, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పత్తులలో దేశం స్వయం సమృద్ధి సాధించే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతాంగానికి వ్యవసాయం పట్ల మక్కువ పెరగాలంటే ప్రభుత్వాలు బ్యాంకులు పెట్టుబడుల కోసం ఆర్థిక సాయం అందించాలన్నారు. రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోకుంటే 11 నుండి 12 శాతం వడ్డీ వేస్తారని దానితోపాటు సిబిల్ స్కోర్ పడిపోయి బిడ్డల చదువులకు సైతం బ్యాంకులు రుణాలు ఇవ్వరని అన్నారు. అందువల్ల వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేయించాలని ఇందుకు బ్యాంకులు సైతం ముందుకు వచ్చి వడ్డీలు మాత్రమే తీసుకొని రుణాలు రెన్యువల్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని బ్యాంకు అధికారులను కోరినట్లు చెప్పారు. పంటల బీమా పై రైతులకు అవగాహన కల్పించి అన్ని పంటలకు భీమా చేయించాలని, వనపర్తిలో కూరగాయలు నర్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు తెలిపారు.





# పలు జిల్లా కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం (కలెక్టరేట్)లోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అన్ని జిల్లా కార్యాలయాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన గదులు, వసతులు, తదితర వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటి, రెండవ ఫ్లోర్ లలో, గ్రౌండ్ ఫ్లోర్ లో గల ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, కలెక్టరేట్ సేక్షన్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్ని కార్యాలయాలలో అనవసరంగా ఉన్న సామాగ్రిని వెంటనే తీసివేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, డిఆర్ఓ కెవివి రవి కుమార్, కలెక్టరేట్ ఏవో శంకర్ తదితరులు ఉన్నారు.

# పేదల విద్య, ఆరోగ్య రక్షణకు భారత సేవాశ్రమ సంఘం చేయూత

## లక్ష్మీ పల్లి పాఠశాలకు నోటు పుస్తకాల పంపిణీ

## రాష్ట్ర కార్యదర్శి మునీశ్వరనందజీ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
పేదల విద్య, ఆరోగ్య సంరక్షణకు భారత సేవాశ్రమ సంఘం చేయూత నిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునీశ్వరనంద జీ అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు 300 నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునీశ్వరనంద జీ మాట్లాడుతూ పేదల్లో విద్యా వ్యాప్తి, ఆరోగ్య సంరక్షణ యే ఏకైక లక్ష్యంగా భారత సేవాశ్రమ సంఘం పనిచేస్తుందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తూ విద్యా పరంగా తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలందిస్తునట్లు తెలిపారు. సంఘం సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోని ఎదగాలని కోరారు. కరోనా క్లిష్ట పరిస్థితుల్లో సైతం ప్రజలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించినట్లు స్వామి జీ పేర్కొన్నారు.




### సేవలు ప్రశంసనీయం

### రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ నటరాజ్

భారత సేవాశ్రమ సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ నటరాజ్ అన్నారు. గత 15 ఏళ్లు గా జిల్లాలో నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినంద నీయమని అన్నారు.

### పేద విద్యార్థులకు సంఘం చేస్తున్న సేవలు అభినందనీయం

### పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్

భారత సేవాశ్రమ సంఘం పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. ప్రభుత్వంతో పాటు భారత సేవాశ్రమ సంఘం, రెడ్ క్రాస్ సంస్థల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ యం మెంబర్, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త బాబుల్ రెడ్డి, లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా స్వరాజ్యం


గురువారం
20 జూన్ 2024
తెలంగాణ
జనంసాక్షి
www.janamsakshi.org




# ఆరోగ్య దిక్సూచి యోగా





యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్యోద్దేశం. యోగా అనే పదం సంస్కృతంలోని యుజ అనే దాని నుంచి వచ్చింది. యుజ అంటే చేరడం లేదా ఏకంచేయడం అని అర్థం. శరీరం, మనసును ఏకచేయడమే యోగాలోని పరమార్థం. దాదాపు 5000 ఏళ్ల చరిత్ర కలిగిన యోగశాస్త్రం ప్రపంచానికి భారతీయులు అందించిన అద్భుతమైన కానుక.'శాంతి కోసం యోగా' అనే నినాదంతో ఈ ఏడాది యోగా దినోత్సవం నిర్వహించనున్నారు.

పతంజలి అష్టాంగయోగంలో ఎనిమిది మెట్లు ఉంటాయి. వీటి ద్వారా మనోశక్తిని పెంపొందించుకోవచ్చు. అవే.. యమ, నియమం, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి.

పూర్వకాలంలో స్త్రీలు పురుషులు పిల్లలు అనేక రకాల పనులు చేస్తూ దినచర్యను ప్రకృతికి అనుగుణంగా చేసేవారు. అలా చేసే ప్రతి పనిలోనూ యోగాసనాలు ఉండేవి. దానివల్ల వారి యొక్క ఆయుష్షు ఆరోగ్యము అలాంటి విషయాల్లో వారు దృఢంగా ఉండేవారు.కానీ నేటి సమాజంలో కలి ప్రభావం చేత ప్రతి ఒక్కరూ ఉరుకులు పరుగుల ప్రపంచంలో అన్ని యంత్రాలతో పనులు చేస్తున్నారు తినే ఆహారము గాలి నీరు అంతా కూడా కలుషితం కావడం వల్ల ఆరోగ్యాలు జీవన ఆయుష్షు చాలా తగ్గిపోయింది. కాబట్టి ఇప్పుడు ప్రతిరోజు కూడా అరగంట నుంచి ఒక గంట సమయం మెడిటేషన్ యోగాసనాలు చేయడం జరుగుతుంది.

యోగా అనేది చాలా పురాతనమైన అభ్యాసం, ఇది చాలా పురాతన కాలం నుండి భారతదేశంలో అనుసరించబడు తుంది.దీని మూలాన్ని ఆది యోగి (మొదటి గురువు) అని కూడా పిలుస్తారు

మరియు ప్రపంచంలోని యోగులందరికీ గురువుగా పిలువబడే పరమశివుని నుండి గుర్తించవచ్చు.అయితే, నేడు, యోగాను రోజువారీ ప్రాతిపదికన ఆచరించే దేశం యొక్క ఆవశ్యకతను భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా భావించారు.


“భారతదేశంలో మనకు ప్రకృతి పట్ల గౌరవం ఆధ్యాత్మికతలో అంతర్భాగం. ప్రకృతి ప్రసాదించిన వరాలను మనం పవిత్రంగా భావిస్తాం. యోగా అనేది భారతదేశ ప్రాచీన సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతి. యోగా మనస్సు మరియు శరీరం యొక్క ఐక్యతను కలిగి ఉంటుందిబీ ఆలోచన మరియు చర్యబీ నిగ్రహం మరియు నెరవేర్పుబీ మనిషి మరియు ప్రకృతి మధ్య సామరస్యంబీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం సమగ్ర విధానం. ఇది వ్యాయామం గురించి కాదు, మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడం.

మన జీవనశైలిని మార్చడం మరియు స్పృహను సృష్టించడం ద్వారా, ఇది వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో మరియు మన శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పాటించేందుకు కృషి చేద్దాం, ప్రాయోజిత దేశాల ఏకాభిప్రాయం ద్వారా ఈ ప్రతిపాదన ఆమోదించబడింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో మోదీ ప్రసంగిస్తూ, “మా ప్రతిపాదనకు ఎలాంటి అపూర్వ స్పందన లభిస్తుందో నాకు తెలియదు. ఉత్తర అర్ధగోళంలో సంవత్సరంలో అత్యంత పొడవైన రోజుగా జూన్ 21 తేదీని ప్రతిపాదించడానికి గల కారణాన్ని మోదీ పేర్కొన్నారు.

మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 21 జూన్ 2015న ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. ఈ దినోత్సవాన్ని రాజ్‌పథ్‌లో జరుపుకున్నారు మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకల్లో నరేంద్ర మోదీతోపాటు 84 దేశాలకు చెందిన ప్రముఖులు పాల్గొని 21 యోగాసనాలు వేశారు. రాజ్‌పథ్‌లో జరిగిన ఈ వేడుక రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. మొదటిది 35,985 మందిని కలిగి ఉన్నందున ప్రపంచంలోనే అతిపెద్ద యోగా క్లాస్ కావడం మరియు రెండవది గరిష్ట సంఖ్యలో పాల్గొనే జాతీయులను కలిగి ఉండటం, అంటే 84.

2015లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో మోదీ ప్రసంగిస్తూ, “నిరంతర సాధన ద్వారా శరీరం మరియు ఇంద్రియాలను నియంత్రించడం ద్వారా మానవ స్పృహను మార్చడానికి యోగా యొక్క ఆలోచన ఉపనిషత్తుల నుండి వచ్చింది. పరమాత్మ సాక్షాత్కారానికి శరీరమే వాహనం.” యోగా యొక్క లక్ష్యం శరీరాన్ని నయం చేయడమే కాదు, మూడింటిని శుద్ధి చేయడం: మనస్సు, శరీరం మరియు ఆత్మ. ఇది మనకు మరియు ప్రకృతి తల్లికి మధ్య సంబంధాన్ని సులభతరం చేస్తుంది, మన నిజస్వరూపాలకు దగ్గరగా ఉంటుంది. ఆధునిక యుగంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు వాటికి యోగా ఎలా నివారణగా ఉంటుందో నొక్కిచెప్పారు, “ఆధునిక జీవనశైలి యొక్క సమస్యలు అందరికీ తెలుసు. ప్రజలు ఒత్తిడి సంబంధిత రుగ్మతలు, మధుమేహం మరియు రక్తపోటు వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అంటువ్యాధుల నియంత్రణకు మార్గాలను కనుగొన్నాం, కానీ వ్యాధుల భారం నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు మారుతోంది. మనస్ఫూర్తిగా లేని యువకులు డ్రగ్స్, మద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. యోగా సాధన ఒత్తిడి మరియు దీర్ఘకాలిక పరిస్థితులను ఎదుర్కోవడంలో సహాయపడుతుందని అనేక ఆధారాలు ఉన్నాయి. శరీరం మనస్సు యొక్క దేవాలయమైతే, యోగా అందమైన ఆలయాన్ని సృష్టిస్తుంది.”

దేహమే దేవాలయం, అలాంటి దేవాలయాన్ని ఆరోగ్యంగా పరిరక్షించుకోవాలంటే మెడిటేషన్ యోగానే సరైన మార్గం




వీరవెల్లి శ్రీలత
ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్
నేరేడుచర్ల


# నేనొక భారత స్త్రీని



నేను భారత పౌరురాలిని! భారతీయ స్త్రీని! నాకు కులమనేది ప్రశ్న! నాకు మతమంటే మంచి. నేను మొదట నా దేశాన్ని కూడా నాకు జన్మనిచ్చిన తల్లిలా ప్రేమిస్తాను, నా ఊరిని కూడా అంతే ప్రేమిస్తాను. నేను స్త్రీగానో, పురుషుడిగానో పుట్టినందుకు కాకుండా

మనిషిగా పుట్టినందుకు, మనిషిగా బ్రతుకుతున్నందుకు సంతోషిస్తాను. సృష్టికి ప్రతిసృష్టి చేయగల స్త్రీగా పుట్టినందుకు గర్విస్తాను. ఘనమైన చారిత్రక సాంస్కృతిక వారసత్వం కలిగి ఉన్న భారతదేశపు భూమి పుత్రికగా జన్మించినందుకు సగర్వంగా తలెత్తి నడుచుకుంటాను.

మిత్రులారా! నాలో ఇప్పుడు భావోద్విగ్నతలు ఎగిసి పడుతున్నాయి. అన్ని కాలాల్లో, అన్ని సమాజాల్లో మృగాలూ, సైకోలు, శాడిస్టుల సంఖ్య, ఉన్మాదుల వీరవిహారం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. పూర్వం పితృస్వామ్యం ఏర్పడుతూనే స్త్రీ స్వామ్యాన్ని నేరపూర్వకంగా అణిచివేసింది. నాటి నుండే ఈ రోజు వరకూ ఆధిపత్య భావజాలంతో స్త్రీల పట్ల అధికారికంగా నేరాలను చేస్తూ నీచాతినీచంగా సమర్థించుకుంటూనే ఉంది. అయినా చట్టభద్రత, పాలక రక్షత, బలహీనుల సంక్షేమంపై పదే పదే నమ్మకం వమ్మవుతున్నా ఇంకా మనలో చాలామందిమి వాటిపై నమ్మకం కోల్పోవడం లేదు. మనకు న్యాయ వ్యవస్థ ఉంది. 'మా బాప్' లాంటి పాలనా వ్యవస్థ ఉందని విశ్వసిస్తూనే ఉన్నాం. ఏ సందర్భంలోనైనా స్త్రీల పాలిట లెక్కకొచ్చే శీలం, పవిత్రత, నీతులూ, నియమాలేవీ పురుషుడికి చెందినవి కానేరవు, ఆ అవసరమే ఉందనుకోరు. అర్ధనారీశ్వర తత్వం ఏ మురికి కాలువ పాల్జేసారో మరి. ఇక ఏ ఈక, తోకలు లాగైనా విధ్వంసాలు చెలరేగవచ్చు. మూర్ఖత్వం, మూఢత్వం వంటబట్టిన అంధకారంలో అకృత్యాలూ, దాడులకు పాల్పడేవాళ్ళూ అసల్కైన దేశభక్తులు! ఆధ్యాత్మిక రక్షకులు! కుల, జాతి, వర్గ బేధాల పాలకులు!

ఒక స్త్రీగా సర్వమానవ సమానతావాదిగా నేను నిన్నా, మొన్నా, ఈ రోజున ఇంతగా అలజడికి, ఆందోళనకు గురవుతున్నాను. కల్లోలిత భయానక జీవిత ప్రయాణం అశాంతి తుఫానులో చిక్కుకొని అల్లాడుతోంది. ఏ క్షణాన ఏం బీభత్సం జరగనుందో అని కంపించిపోతూ ఊపిర్లు బిగబట్టాల్సి వస్తోంది. హుందాగా, గౌరవప్రదంగా, ఆత్మవిశ్వాసంతో ఉండే జీవితకాలం గురించి ఆశ సన్నగిల్లుతోంది. సమ సమాజం గల ఆత్మాహుతికి నెట్టివేయబడుతోంది. స్త్రీలంటే రక్తమాంసాలున్న లైంగిక శరీరాలు మాత్రమే, మనిషి హోదాలేని భోగ విలాస వస్తువులు మాత్రమే అని పదే పదే బీభత్సంగా నిరూపించే ప్రయత్నం దౌర్జన్యంగా చేస్తూనే ఉన్నారు. ఈ భూమ్మీద స్త్రీల ఉనికే లేకుండా లక్షల కోట్ల సంఖ్యలో అదృశ్యుల్ని చేస్తున్నారు. నిత్య కన్నీటి నదులం మేము, నిత్య గాయాల కుంపట్లం మేము, రక్తపుష్పాలమై నేలపాలయ్యే బలిపశువులం మేము అని అనిపించేలా చేస్తున్నారు. స్త్రీలను గౌరవిస్తాం, పూజిస్తాం అని అబద్ధాలు పలుకుతూ కొత్త విధానంతో మిమ్మల్ని చంపి, ఫోటోలు పెట్టి దండలేస్తామని దబాయిస్తున్నారు.

అన్ని నీతులనూ, విలువలనూ, నైతిక నియమాలనూ కొల్లగొడుతూ ధ్వంస రచనలు, దహన కాండలు చేస్తూ మగతనానికీ, మర్దానగీకీ కొత్త అర్థాలు సృష్టించుకుంటూ దుష్టత్వాలతో నగ్న నాట్యాలు చేస్తున్నారు. ఈ కాలం తీరిపోయిన కాలదోషాల వ్యవస్థలో ఇక “సంస్కారవంతమైన రేపిస్టు”లను నిత్యం చూస్తూ వారికి సన్మానాలూ, పురస్కార వేడుకలూ జరుగుతుంటే 'సంభవామి యుగే యుగే! అత్యాచారాలు జగే జగే!' అని భజనలు చేస్తుండాలేమో.

ఎంత క్రియేటివిటీ! కొత్త భావాలు, కొత్త పదాలు, కొత్త అర్థాలు. భారత నారీశక్తుల్లారా, జయహో! మన ఉనికికి మూలమైన మన జన్మలకు అర్థం తెలుసుకోవాలమ్మా! మృగాలకు భక్షణగా, మృగాళ్ళ తృష్ణకు అర్పితమయ్యే పువ్వులూ, అరిటాకులూ, సున్నితులూ, వీర త్యాగ స్త్రీ మూర్తులుగా మన జన్మ పరమార్థం తెలుసుకోవాలమ్మా! అంతేనా!? మరి ముళ్ళమై గుచ్చుకునేదెప్పుడమ్మా!? అస్త్రధారులమై ఆత్మరక్షణ, లోకరక్షణ చేసే ఆలోచనా, ఆచరణా ఎప్పుడమ్మా? ఇంకెన్ని బలిదానాల మైలురాళ్ళు దాటాలో? మానవీయ సభ్య సంస్కార నాగరిక సమాజాన్ని ఎప్పుడు చూస్తామో!?

# నేనేంటో అభివృద్ధి చేసి చూపిస్తా..



- అభివృది పేరుతో దేవుడికే శఠగోపం పెట్టిన కేసీఆర్
- దేవుడిని మోసం చేస్తే తగిన శాస్తికి కేసీఆర్ సర్కారే నిదర్శనం
- రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 19 (జనంసాక్షి):**
కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన మంత్రి పదవి తీసుకున్న మొదటిసారి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వేములవాడ ఆలయానికి చేరుకోగానే జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,ఆలయ ఈవో లు పూల బోకేలు అందజేసి స్వాగతం పలికారు.స్వామివారికి ముందుగా కోడే మొక్కులు చెల్లించుకున్న పిదప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం నిర్వహించగా ఆలయ ఈవో స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల దేవుడైన ఏములాడ రాజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాని మోదీ కూడ వేములవాడకు వచ్చి మీ అభిమానానికి ముగ్దులయ్యారన్నారు. ముఖ్యంగా నన్ను ఆదరించిన వేములవాడ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. వారికి రుణపడి ఉంటా. కనీవినీ ఎరగని రీతిలో ఎంపీ ఎన్నికల్లో ఏకంగా 43 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపించిన మిమ్ముల్ని మర్చిపోనన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని తప్పనిసరిగా అభివృద్ధి చేసి తీరుతానని, కేంద్ర మంత్రిగా శక్తివంచన లేకుండా ఆలయ అభివృద్ధికి క్రుషి చేస్తనన్నారు. రాజన్నను మోసం చేసిన వాళ్లకు తగిన గుణపాఠం చెబుతారనడానికి కేసీఆర్ ప్రభుత్వమే నిదర్శనమన్నారు. ఎములాడ ఆలయ అభివృద్ధికి రూ.4 వందల కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి దేవుడికే శఠగోపం పెట్టిన మూర□పు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుందన్నారు.

రాజన్న,కొండగట్టు ఆలయాలను అభివృద్ధి చేసుకుందమని గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపాలని ఎంపీగా ఉన్నప్పుడు అనేకసార్లు కోరినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకుండా బీజేపీకి పేరొస్తుందని అనేక కుట్రలు చేశారని,రాజన్న ఆలయానికి వచ్చే వాళ్లలో అత్యధికులు పేదలే... ఇక్కడికి వస్తే సౌకర్యాల్లేక అల్లాడుతున్నారన్నారు. అందుకే దేవాలయ అభివృద్ధి చేయాలనే హామీకి కట్టుబడి పనిచేస్తానని, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారు. ఆలయ విస్తరణ విషయంలో కమిట్ మెంట్ తో పనిచేస్తానని, అభివృద్ధి చేసి నేనేంటో చూపిస్తానన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు డాక్టర్ చెన్నమనేని దీప వికాస్ రావు, ఎర్రం మహేష్, రేగుల సంతోష్ బాబు, రేగుల మల్లికార్జున్ బండ మల్లేశం యాదవ్ గోపు బాలరాజు, నామాల శేఖర్ పిన్నింటి హనుమాన్లతో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలాలు అందని ద్రాక్షే



ప్రపంచం ఓ కుగ్రామం అయిపోయింది. ఒకప్పుడు విదేశీయుల ఏలుబడిలో ఉన్న దేశాలు స్వాతంత్ర్యం సాధించుకున్నాయి. తమ పాలకులను, ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నాయి. కానీ కొన్ని దేశాల్లోని ప్రజలకు ఆ స్వాతంత్ర్య ఫలాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. బాధ వస్తే కన్నీళ్లు కార్చడం, ఆకలి వేస్తే పొట్ట చేత పట్టుకోవడం అక్కడ ప్రజలకు సర్వసాధారణం. ఎందుకంటే.. ప్రపంచంలోని అనేక దేశాల్లో నిరంతరం జరుగుతున్న యుద్ధాలు, అంతర్గత పోరాటాలు, జాతుల మధ్య ఘర్షణలు, హింస, సైనిక పోరాటాలతో ఎంతో మంది నిరాశ్రయులవుతున్నారు. అలాంటి అభాగ్యులు ఆశ్రయం కోసం సొంత దేశాన్ని విడిచి పరాయి దేశంలో 'శరణార్థులు'గా మారుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లమంది నిరాశ్రయులై ఏ దేశ పౌరసత్వం, గుర్తింపునకూ నోచుకోవడం లేదు. నివాసం, విద్య, ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి, ఆహారం కొరతతో అనునిత్యం సంఘర్షణకు గురవుతున్నారు. 2001 నుంచి ఐక్యరాజ్య సమితి, 100కి పైగా దేశాలు జూన్ 20న ప్రపంచ శరణార్థుల దినోత్సవాన్ని జరుపుతున్నాయి.

ప్రపంచ శరణార్థుల దినోత్సవం అనేది హింస లేదా వివక్ష కారణంగా తమ మాతృభూమిని విడిచిపెట్టవలసి వచ్చిన వ్యక్తులు ప్రదర్శించే దృఢత్వం మరియు ధైర్యసాహసాల ప్రపంచ స్మారక చిహ్నం. ప్రపంచ శరణార్థుల దినోత్సవం ఏటా జూన్ 20న జరుపుకుంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా శరణార్థులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించడానికి అంకితమైన అంతర్జాతీయ దినోత్సవం. ఈ ముఖ్యమైన రోజు సంఘర్షణ, హింస లేదా భీభత్సం కారణంగా తమ ఇళ్లను విడిచిపెట్టి పారిపోవాల్సిన లక్షలాది మంది వ్యక్తుల బలం, ధైర్యం మరియు స్థితిస్థాపకతను గౌరవించే వేదికగా ఉపయోగపడుతుంది. ప్రపంచ శరణార్థుల దినోత్సవం శరణార్థుల కష్టాలపై వెలుగునిస్తుంది. ఇది వారి అవసరాలు మరియు ఆకాంక్షలను పరిష్కరించడానికి మద్దతు మరియు వనరులను సమీకరించడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఆశ్రయం పొందుతున్న వారి కోసం మరింత సమగ్రమైన మరియు స్వాగతించే ప్రపంచాన్ని సృష్టించడంలో కరుణ, సానుభూతి మరియు అవగాహన యొక్క ప్రాముఖ్యతను ఈ రోజు మరింత నొక్కి చెబుతుంది. ఈ రోజున, సంస్థలు, ప్రభుత్వాలు మరియు సంఘాలు శరణార్థుల హక్కులు మరియు రక్షణ కోసం వాదించడానికి మరియు హెూస్ట్ సొసైటీలలో వారి ఏకీకరణను ప్రోత్సహించడానికి కలిసి వస్తాయి.

ప్రపంచ శరణార్థుల దినోత్సవం 2024 యొక్క అధికారిక థీమ్ “శరణార్థులను స్వాగతించే ప్రపంచం కోసం” . శరణార్థులకు గతంలో కంటే ఇప్పుడు మన సంఘీభావం చాలా అవసరం. సంఘీభావం అంటే మన తలుపులు తెరిచి ఉంచడం, వారి బలాలు మరియు విజయాలను సంబరాలు చేసుకోవడం మరియు వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబించడం. బలవంతంగా పారిపోవాల్సిన వ్యక్తులతో సంఘీభావం అంటే వారి దుస్థితికి పరిష్కారాలను కనుగొనడం – సంఘర్షణలను ముగించ డం, తద్వారా వారు సురక్షితంగా ఇంటికి తిరిగి రావచ్చు, వారిని స్వాగతించిన కమ్యూనిటీలలో అభివృద్ధి చెందడానికి వారికి అవకాశాలు ఉన్నాయని నిర్ధారించుకోవడం మరియు వారు చేర్చడానికి మరియు మద్దతు ఇవ్వడానికి అవసరమైన వనరులను దేశాలకు అందించడం. ఈ రోజు జరుపుకోవడానికి గల కొన్ని కారణాలు

**అవగాహన పెంచడం:** ఇది శరణార్థుల దుస్థితి మరియు రక్షణ మరియు సహాయం కోసం తక్షణ ఆవశ్యకతపై ప్రపంచ దృష్టిని తీసుకువస్తుంది.

**సంఘీభావాన్ని ప్రోత్సహించడం:** ఈ రోజు శరణార్థులతో సంఘీభావం మరియు సానుభూతిని పెంపొందిస్తుంది, వారికి మద్దతు ఇవ్వడానికి మరి యు స్వాగతించడానికి సంఘాలను ప్రోత్సహిస్తుంది.

**హక్కుల కోసం వాదించడం:** ఇది శరణార్థుల హక్కులు మరియు శ్రేయస్సు కోసం వాదిస్తుంది, న్యాయమైన చికిత్స మరియు అవసరమైన సేవలకు ప్రాప్యత అవసరాన్ని నొక్కి చెబుతుంది.

**విరాళాలను హైలైట్ చేయడం:** శరణార్థులు వారి ఆతిథ్య దేశాలు మరియు కమ్యూనిటీలకు చేసిన సానుకూల సహకారాలను ఈ రోజు గుర్తిస్తుంది.

**ప్రోత్సాహకరమైన చర్య:** ఇది శరణార్థులకు మద్దతుగా చర్యలు తీసుకోవడానికి మరియు స్థిరమైన పరిష్కారాల కోసం పని చేయడానికి ప్రభుత్వాలు, సంస్థలు మరియు వ్యక్తులను ప్రేరేపిస్తుంది. అవగాహనను పెంపొందించడం, హక్కుల కోసం వాదించడం మరియు సమగ్ర విధానాలను ప్రోత్సహించడం ద్వారా, ప్రపంచ శరణార్థుల దినోత్సవం శరణార్థులకు మరింత దయ మరియు సహాయక వాతావరణాన్ని సృష్టించడానికి సహాయపడుతుంది, వారు గౌరవంగా మరియు గౌరవంగా చూస్తారు. కాబట్టి ఇటువంటి వాటిని జరుపడం ద్వార శరణార్థుల గురించిన అవగాహన అందరికి తెలియజేయవచ్చు తద్వార వారికి మరింత సహాయపడావచ్చు.




ఇట్లు,
దుర్గ సోము


# 24న ఎపి కేబినేట్ భేటీ

- పలు అంశాలపై చర్చించే అవకాశం
- 21న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**అమరావతి, జూన్ 19 (జనంసాక్షి):**
ఏపీలో కొత్త ప్రభుత్వ కొలువుదీరిన తర్వాత తొలి కేబినెట్ భేటీకిముహూర్తం ఖరారైంది. ఈ నెల 24న సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21న సాయంత్రం 4 గంటల్లోపు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో సీఎం సంతకాలు చేసిన డీఎస్సీ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు వంటి నిర్ణయాలను ఆమోదించను న్నట్లు తెలుస్తోంది. మరోవైపు, నూతన మంత్రులు ఒక్కొక్కరుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. సచివాలయాల్లో తమకు కేటాయించిన బ్లాకుల్లో బాధ్యతలు స్వీకరిస్తున్నారు. బుధవారం డిప్యూటీ సీఎం, మంత్రిగా జనసేనాని పవన్ కల్యాణ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు.

ప్రత్యేక పూజల అనంతరం బాధ్యతలు చేపట్టగా.. వారికి నేతలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అలాగే, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తొలి సంతకం చేశారు. అనంతరం దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అటు, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ నెల 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 21, 22 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి.

ఈ క్రమంలో ప్రొటెం స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరిస్తారు. ఈ మేరకు ఆయనకు ఏపీ శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఫోన్ చేసి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాలని కోరారు. ప్రొటెం స్పీకర్‌గా గురువారం ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ నెల 21న ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. కాగా, స్పీకర్ పదవికి టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరు ఖరారైనట్లు సమాచారం.

# బిఆర్ఎస్‌ను జనమే తరిమికొడతారు

- అవినీతిని కప్పిపుచ్చుకున్న దాగుడు
- విమర్శకులకు షబ్బీర్ సమాధానం



**కామారెడ్డి, (జనంసాక్షి):** బిఆర్ఎస్ అక్ర మాలను ఎదిరించి కాంగ్రెస్ జెండా ఎగిరిందని, తెలంగాణలో ప్రజాస్వామ్యం నిలిచిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అయితే విపక్ష బిఆర్ఎస్ ఓటమిని తట్టుకోలేక, అక్రమాలు తన్నుకు వస్తుంటే ఎదురు దాడితో కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ పనైపోయిందన్న అప్పుడే విమర్శలు చేసిన వారికి రేవంత్ పాలనే సమాధానమని ఆయన చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్‌కు ప్రజలే దారిచూపారని ఆయన చెప్పారు. ఈ విజయం ద్వారా పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో ఎక్కడాలేని ఆత్మవిశ్వాసంవచ్చిందని పేర్కొన్నారు. ఎంపి ఎన్నికల్లో 8 స్థానాలు దక్కడంతో పాటు, బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కసీటు దక్కించుకోక పోవడంతో పార్టీలో నూతనోత్సాహాన్ని తీసుకొచ్చిందని మాజీ మంత్రి అన్నారు. ప్రధాని పదవిని వద్దన్న చరిత్ర గాంధీ కుటుంబానిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి సంగతి తెలుస్తామని చెప్పాక, అందుకు అనుగుణంగా విచారణ జరుగుతోందని, దీంతో బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని ననారు. త్వరలోనే కెసిఆర్ కుటుంబ అవినీతి సంపాదనను బయటపెడతామన్నారు. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన జనమే ఇప్పుడు ఆ పార్టీని తరిమి కొట్టారని హెచ్చరించారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేస్తామని అన్నారు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన దారిద్రపు పాలనని అభివర్ణించారు. తెలంగాణకు కాపాల కుక్కగా ఉంటానన్న కేసీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకుంటున్నారని మండిపడ్డారు. కవిత పై అనేక వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. కవిత,ఆమె భర్త పేరుపై ఉన్న ఆస్తులు ఎంతని ప్రశ్నించారు. అలాగే కవిత అపార్ట్ మెంట్ నుంచి కోట్ల విలువ చేసే విల్లాలోకి ఎలా మారారని ప్రశ్నించారు. ఏ వ్యాపారాలు చేయకుండా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారో కేసీఆర్ కూతురు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ కేసుల్లాంటివి చేయడం వల్లనే అవినీతితో అందలమెక్కారని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20 జూన్ 2024
తెలంగాణ

# ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా పొంగులేటి..

- మూడేళ్లలోపే పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తా..
- త్వరలోనే అర్హులైన వారందరికీ ఇళ్ళు, రేషన్ కార్డు, పెన్షన్ అందిస్తాం..



**కూసుమంచి జూన్ 19 (జనంసాక్షి ) :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం రోజున మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారిక పర్యటన చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇల్లు ఇస్తామని అర్హత ఉన్నవారికి రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజిలను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బేబీ స్వర్ణకుమారి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ వీరారెడ్డి, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టి గురవయ్య , మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జూకురి గోపాలరావు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఎడవల్లి రామ్ రెడ్డి, మారోజు భీష్మ చారి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురికి కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.



# ఒక్కసారిగా కుప్ప కూలిన మిర్చి ధరలు..

- కోల్డ్ స్టోరేజీల్లో కొండల్లా పెరిగిపోతున్న నిల్వలు..
- కోల్డ్ స్టోరేజీల్లో పేరుకుపోయిన మిర్చి నిలువలు..
- సరైన ధర లేక బిక్కుబిక్కుమంటున్న మిర్చి రైతులు..

**మధిర ఆర్.సి జూన్ 19.(జనంసాక్షి)** మధిర ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ లో మిర్చి నిల్వలు ఎక్కువగా ఉండి సరైన ధర లేక రైతుల కళ్ళల్లో కన్నీళ్లు కనపడుతున్నాయి. మళ్లీ పునాసకాలం రావడంతో రైతులు వ్యవసాయ పనులకు రెడీ అయ్యారు. కానీ గత సంవత్సరం వేసిన మిర్చి పంట సరైన ధర లేక కోల్డ్ స్టోరేజీలోనే నిల్వ ఉంచడంతో పెట్టుబడులకు డబ్బులు లేక ప్రభుత్వ ప్రైవేటు రుణాల కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆరుగాలం పాటు చమటోడ్చి పండించిన మిర్చి పంటను అమ్ముకుని నాలుగు కాసులు చూస్తామనుకున్న రైతుకు ధరలు పడిపోవడంతో నిరాశ ఎదురైంది. ఎగుమతులు ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.రాష్ట్రంలో మిర్చి ధరలు పతనమయ్యాయి. గత ఏడాది మేలో క్వింటాల్ మిర్చి కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.26,500 పలికాయి. ఈ ఏడది ధరలు తగ్గడంతో క్వింటాల్ కనీస ధర రూ.8 వేలు, గరిష్ట ధర 20,700కి పడిపోయింది. తేజ మంచి రకానికి చెందిన మిర్చీ మాత్రమే క్వింటాల్ రూ.19,500 ధర పలుకుతోంది. మిగిలిన అన్నిరకాల మిర్చి ధరలు గణనీయంగా తగ్గాయి. ఎగుమతులు ప్రారంభంకాకపోవడంతో కోల్డ్ స్టోరేజీల్లో మిర్చీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికే కొన్ని లక్షల కు పైగా మిర్చి బస్తాలు రాష్ట్రంలో నిల్వ ఉన్నాయి. మధిర ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా ఎక్కువగా ఉండటంతో ఇక్కడ స్టోరేజీల్లో మిర్చి పంట ఎక్కువగా నిల్వ ఉండి ధరలు లేక రైతులు బిక్కుబిక్కు మంటున్నారుఒక్కో బస్తా 40 కిలోలు ఉంటుంది. ఉత్పత్తి పెరడం వల్ల ధర రోజురోజుకీ తగ్గుతుండటం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.మళ్లీ మిర్చి దిగుబడులు వచ్చేవరకు సరైన ధర లేకపోతే రైతులు ధరతో పాటు కోల్డ్ స్టోరేజీలకే అద్దె చెల్లించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మిర్చి ధరలపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్..

**సంస్థాన్ నారాయణపురం. జూన్ 19. జనంసాక్షి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలం పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండా గే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పనిచేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫాం పుస్తకాల అందజేత పూర్తయిందని పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని అందుకు సంబంధించిన బడ్జెట్ ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు కలెక్టర్ తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ధరణి ఫైల్స్ పై జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే తాసిల్దార్లకు ధరణి సమస్యలు పరిష్కారం కోసం లాగిన్లు ఇచ్చామని, భూ సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యేందుకు తాసిల్దార్లు కృషి చేయాలని, సూచించారు. తాసిల్దార్ ఆర్డీవో స్థాయిల్లో కొన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, మరిన్ని సమస్యలు కలెక్టర్ సీసీఎల్ఏ స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, తెలిపారు.తాసిల్దార్లు ధరణి పోర్టల్ ద్వారా తమ లాగిన్ లోనికి వచ్చిన సమస్యను వారం నుంచి పది రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, స్థానిక తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్,ఎం ఈ ఓ నాగవర్ధన్ రెడ్డి, ఏపీవో యాదయ్య పంచాయతీ సెక్రెటరీ నరేష్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఉన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**చింతపల్లి జూన్ 19 (జనంసాక్షి):**



చింతపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే నివాసం లో 33 మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.100116/- ల చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ఇంటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,మాజి జడ్పిటిసి హరి నాయక్, ఇబ్రహీం, షఫీ బాబా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ టౌన్ జూన్ 19 (జనంసాక్షి)** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 166 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తో చెక్కుల పంపిణీ కాస్త ఆలస్యం అయిందని లబ్ధిదారులు వీలైనంత తొందరగా చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీతోనేఅన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేదల సంక్షేమానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమం లో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, ఎంపీపీ మల్లెల రాణి,చుండూరు వెంకటేశ్వర రావు, ప్రశాంతి, బొలిశెట్టి శిరీష, నాగేంద్రబాబు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ బాలన్న..



దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ నాయక్ మంచి మనస్సు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అన్నా.. అంటూ సాయం కోసం వచ్చిన వారికి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తారు బాలు నాయక్. అంతేకాక ప్రతి పేద గుండె చప్పుడును అర్థం చేసుకునే అసలైన జననేత బాలు నాయక్. సమస్య ఏదైనా సరే.. కష్టం అంటూ తన వద్దకు వచ్చిన వారికి ధైర్యం కల్పిస్తుంటారు. బుధవారం ఎమ్మెల్యే నివాసానికి తన సమస్య చెప్పుకోవడానికి వచ్చిన దివ్యాంగురాలును ఆప్యాయంగా పలకరిస్తూ ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యకు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.ఈ ఈ సందర్భంగా హ్యాట్సాఫ్ బాలన్న అంటూ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభలు

**ప్రారంభించిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**అమరవీరులకు సంతాపం తెలిపిన ప్రతినిధులు, టియూడబ్ల్యూజె పాట విడుదల**



**ఖమ్మం జిల్లా , జూన్ 19 (జనంసాక్షి):** టియూటబ్ల్యూజె రాష్ట్ర తృతీయ మహాసభలు బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్లోని కామ్రేడ్ అమర్నాథ్ ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జర్నలిస్టు అమరవీరులకు, ఇటీవల మృతిచెందిన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు ప్రతినిధులు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో టియూడబ్ల్యూజె గురించి రూపొందించిన పాటను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడుదల చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు జరిగిన అన్యాయం అందరికీ తెలిసిందేనన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఒక విధాన పరమైన నిర్ణయాన్ని రూపొందిస్తోందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తిపరమైన ప్రమాణాలు పాటిస్తూ సమాజ చైతన్యానికి పని చేయాలన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆహ్వానం సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం ఆతిధ్యమివ్వడం సంతోషకరమని, జర్నలిస్టు లు తమ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకుని ముందుకు పోవాలని కోరారు. ఇంకా మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు, ఐజెయూ జాతీయ నాయకులు ఎస్ఎన్ సిన్హా, దేవులపల్లి అమర్ తదితరులు మాట్లాడారు. పలు రాష్ట్రాల నుండి వచ్చిన సౌహార్ద్ర ప్రతినిధులు ప్రసంగించారు. మహా సభలు ఉత్సాహబరితంగా సాగాయి. మధ్యాహ్నం ప్రతినిధుల సభ జరిగింది. సాయంత్రం పలు అంశాలపై తీర్మానాలు చేశారు. –నగరంలో జర్నలిస్టుల సందడిటియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల సందర్భంగా 33 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. వీరితో పాటు ప్రారంభ సభ కు జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో నగరంలో సందడి నెలకొంది. ఎక్కడా చూసినా ప్లెక్సీలు, బ్యానర్లు కనబడడంతో మహాసభల గురించి ప్రత్యేక చర్చ జరిగింది. –నేటి ముగింపు సభకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎంనేడు జరుగనున్న టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల ముగింపు సభకు రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ ముగింపు సభలో ఆయన తో పాటు మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐజెయూ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు.



# కోమటి రెడ్డి కాదు కోడిగుడ్డు రెడ్డి

**ఆప్షన్ మార్చుకోవాలి నీకు మూడు రోజులు గడువు ఇస్తున్నాం**

**నల్గొండటౌన్, జూన్ 19(జనంసాక్షి)** మంత్రి అయ్యాక నల్లగొండలో పట్టుమని రెండు రోజులు లేవు,బైపాస్ నిర్మాణంలో ఆప్షన్ 3 నీకు లాభం,మంత్రి పై ఫైర్ అయిన నల్లగొండ బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా నాగం వర్షిత్ రెడ్డి నల్లగొండ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు వారు మాట్లాడుతూ నల్లగొండ ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసి నాగార్జున సాగర్ లో నీటి సంపులో 40 కోతులు పడి చనిపోయిన ఘటన మరువకముందే, నల్లగొండ జిల్లా కేంద్రంలో ఒక వ్యక్తి నీటి సంపులో పడి వారం రోజుల అయిన గుర్తించకుండా నల్లగొండ ప్రజలు ఆ నీటిని తాగిపించిన ఘనత మంత్రి ది అలాగే ఇంత వరకు మున్సిపల్ అధికారులు మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల ఆరోగ్యం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.దీనికి పూర్తి బాధ్యత నల్లగొండ మున్సిపల్ కమిషనర్ పూర్తి బాధ్యత వహించాలి అన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు లో భూమి కోల్పోతున్న వారు బిజెపి జిల్లా కార్యాలయం కు విచ్చేసి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్శిత్ రెడ్డిని కలిసి న్యాయం చేకూర్చాలని కలిసిన భూ నిర్వాసితులు రోడ్డు మ్యాప్ ను చూస్తూ వారిని ఉద్దేశించి మీడియా మిత్రులతో మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ రహదారి 656 ఔటర్ రింగ్ రోడ్డు ను వారి తోత్తుల కోసం ఆప్షన్ 1 అలాగే ఆప్షన్ 2 ను వదిలి ఆప్షన్ 3ను తీసుకోవడం వెనుక పెద్ద తతంగమే ఉంది అన్నారు.ఇంటర్ ఫెయిల్ అయ్యావ్,బీటెక్ ఫెయిల్ అయ్యావ్ నీకు చదువు రాదు రాకపోతే వచ్చిన వాళ్ళ దగ్గర సలహా తీసుకొమ్మని ఎద్దేవా చేశారు.మంత్రిగా నల్లగొండకు చేసిన అభివృద్ధి కోడిగుడ్డు అన్నారు.ఆప్షన్ 1 ఆప్షన్ 2 ప్రజలకు తక్కువ నష్టం జరిగేలా ఉన్నాయి వాటిని అమలు చేయాలి కానీ నీకు లాభం చేకూరేలా నిర్ణయాలు తీసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాదు కోడిగుడ్డు రెడ్డి అని ఆప్షన్ 3 తో సుమారు మూడు వేల కుటుంబాలు రోడ్డున పడతాయి అని అన్నారు.ఇల్లుకోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా అంటున్నవాని నీకు నల్లగొండలో ఇల్లు లేదు అని హైదరాబాద్ లో బెంగుళూరులో బంగ్లాలో ఉంటున్నావు అని ప్రజలకు అందరికి నీ బాగోతం తెలిసింది అన్నారు.మంత్రి అయ్యాక నల్లగొండ జిల్లా కేంద్రంలో 2 రాత్రులు కూడా లేవు అని నీ పరిపాలన పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని,ప్రజలు నీపై యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నారు అని నీవు ఆప్షన్ మూడు ని వెనక్కి తీసుకోకుంటే నిరాహార దీక్షలు చేస్తాం,ధర్నాలు చేస్తాం,నీ ఇంటిని ముట్టడి చేస్తాం అన్నారు.మంత్రి రియల్ ఎస్టేట్ వ్యాపారి అని నీ లబ్ది కోసం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని మూడు రోజులు గడువు ఇస్తున్నా అని కోడిగుడ్డును చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## విపణి



## సరికొత్త గరిష్ఠాలకు సూచీలు..
## 23,600కు చేరిన నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి.
ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 186 పాయింట్లు పెరిగి 77,487 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 40 పాయింట్లు లాభపడి 23,598 దగ్గర కొనసాగుతోంది. రెండు ప్రధాన సూచీలు ఆరంభ ట్రేడింగ్‌లోనే సరికొత్త గరిష్ఠాలకు చేరాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.85.34 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, టీసీఎస్, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టైటన్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎం అండ్ ఎం, ఎల్ అండ్ టీ, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. టెక్ స్టాక్స్‌లో వచ్చిన పరుగుతో అమెరికా మార్కెట్లు మంగళవారం రికార్డు గరిష్ఠాలకు చేరుకున్నాయి. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలూ అదే బాటలో పయనిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.2,570 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.1,556 కోట్ల వాటాలను కొన్నారు.



# తక్కువ ధరతో ఎక్కువ వ్యాలిడిటీ..
## ఎయిర్‌టెల్‌లో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్!



ప్రముఖ టెలికాం సంస్థ మరో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. రూ.279తో వస్తున్న ఈ ప్లాన్ వ్యాలిడిటీ 45 రోజులు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో రీఛార్జ్‌కు ఈ ప్లాన్‌ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చారు.
తక్కువ ధరలో ఎక్కువ వ్యాలిడిటీ ఇచ్చేలా దీన్ని రూపొందించారు. ఇప్పటికే ఈ తరహా ప్రయోజనాలతో రూ.395తో 70 రోజుల వ్యాలిడిటీ ప్లాన్‌ను ఎయిర్‌టెల్ తీసుకొచ్చింది.

**రూ.279 ప్లాన్ వివరాలు..**
ఈ ప్లాన్‌ను రీఛార్జ్ చేసుకున్నవారికి మొత్తంగా 2జీబీ డేటా లభిస్తుంది. ఇది అయిపోయిన ఒక్కో ఎంబీకి 50 పైసల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అపరిమిత వాయిస్ కాలింగ్ ఉంటుంది. 45 రోజుల్లో 600 ఎస్సెమ్మెస్‌లు వాడుకోవచ్చు. తర్వాత ఒక్కో మెసేజ్‌కు రూ.1 ఛార్జ్ వర్తిస్తుంది. వీటితో పాటు అపోలో 24/7 సర్కిల్, ఉచిత హలోట్యూన్‌లు, వింక్ మ్యూజిక్ వంటి అదనపు ప్రయోజనాలు ఉన్నాయి. డేటా పెద్దగా ఉపయోగించకుండా.. కేవలం వ్యాలిడిటీ కోసం చూసేవారికి ఈ ప్లాన్ సరిపోతుంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.00 | ₹ 5.02 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| ₹66,200 (22 క్యారెట్లు) | ₹72,220 (24 క్యారెట్లు) |
| --- | --- |

చెన్నై

| ₹66,960 (22 క్యారెట్లు) | ₹73,050 (24 క్యారెట్లు) |
| --- | --- |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 95,600

## పర్యావరణ హిత ఇంధనంలోకి మారడానికి 100 బిలియన్ డాలర్లు వెచ్చిస్తాం: అదానీ



పర్యావరణహిత ఇంధనంలోకి మార్పు చెందే ప్రాజెక్టులపై అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్లకు పైగా వెచ్చించనున్నట్లు కంపెనీ ఛైర్మన్ గౌతమ్ అదానీ బుధవారం వెల్లడించారు. 'ఇన్ఫ్రాస్ట్రక్చర్- ది క్యాటలిస్ట్ ఫర్ ఇండియాస్ ఫ్యూచర్' అనే కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి అవసరమైన ప్రతిఒక్క పరికరాన్ని తయారు చేసే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకొంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సంస్థ భారీఎత్తున సౌర, పవన విద్యుత్తు తయారీ ప్రాజెక్టులను నిర్మించింది. తాజాగా హైడ్రోజన్ నుంచి ఇంధనం ఉత్పత్తి చేసే ఎలక్ట్రోలైజర్స్, గాలిమరలకు సంబంధించిన టర్బైన్లు, సోలార్ ప్యానల్స్ తయారీపై దృష్టిసారించింది. పర్యావరణహిత ఇంధనంలోకి మార్పు, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో ట్రిలియన్ డాలర్ల వ్యాపార అవకాశాలున్నాయని అదానీ జోస్యం చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను ఇవి పూర్తిగా మార్చేస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత చౌకగా గ్రీన్ ఎలక్ట్రాన్‌ను తయారు చేయాలనుకొంటున్నట్లు వెల్లడించారు.
ఇప్పటికే తాము కచ్‌లోని ఖావుడాలో అతిపెద్ద పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టు చేపట్టిన విషయాన్ని అదానీ గుర్తు చేశారు. ఈ ఒక్కచోటే 30 గిగావాట్ల విద్యుత్తు తయారుచేస్తున్నట్లు వివరించారు. 2030 నాటికి దీనిని 50 గిగా వాట్లకు తీసుకెళతామన్నారు. పర్యావరణహిత ఇంధనంలోకి మార్పు రంగం విలువ 3 ట్రిలియన్ డాలర్లు ఉంటుందని అదానీ అంచనా వేశారు. ఇది 2030 నాటికి 6 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. ఇక డేటా ఇన్ఫ్రాపై అదానీ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతీ పనికి డేటా సెంటర్లు కేంద్రంగా మారతాయన్నారు. మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, డీప్ లెర్నింగ్ వంటివి మొత్తం వీటి ఆధారంగా పని చేస్తాయన్నారు.

## జులై నుంచి ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో ప్రీమియం ఎకానమీ సేవలు: ఎయిర్ ఇండియా



దేశీయంగా ఎంపిక చేసిన కొన్ని మార్గాల్లో జులై నుంచి ప్రీమియం ఎకానమీ సేవలు ఆరంభిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఓ ప్రకటనలో తెలియజేసింది.
దేశీయ సంస్థల్లో ప్రస్తుతం విస్తారా మాత్రమే డొమెస్టిక్ మార్గాల్లో ఈ శ్రేణి సేవలు అందిస్తోంది. ఇప్పటికే మూడు శ్రేణుల కాన్ఫిగరేషన్‌తో రెండు ఏ320 నియో విమానాల్లో మార్పులు చేయించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. వీటిల్లో 8 బిజినెస్ క్లాస్, అదనపు లెగ్ రూమ్‌లతో మరో 24 ప్రీమియం ఎకానమీ, 132 ఎకానమీ సీట్లు ఉండనున్నట్లు వెల్లడించింది. తమ అతిథులకు మెరుగైన ఆప్షన్లు ఉండాలనే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సంస్థ పేర్కొంది. తమ చిన్న శ్రేణి విమానాల్లో తొలిసారి ఎయిర్ ఇండియా ఇటువంటి సేవలను అందుబాటులోకి తెచ్చింది. "మా విమానాల్లో ప్రయాణ అనుభవాన్ని మెరుగుపర్చేలా చిన్నశ్రేణి విమానాల్లో ఇంటీరియర్‌లో మార్పులు చేసి త్రీక్లాస్ క్యాబిన్‌ను అందుబాటులోకి తెచ్చాం" అని ఎయిర్ ఇండియా సీఈవో, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్ పేర్కొన్నారు. కంపెనీ నిర్వహిస్తున్న దేశీయ, స్వల్పదూరం ప్రయాణించే అంతర్జాతీయ విమానాల్లో ఈ సౌకర్యాలను తొలుత అప్‌గ్రేడ్ చేయనున్నాయి. వీటిల్లో ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ బీ777 విమానాలు ఉండనున్నాయి. ఇక పెద్ద విమానాల్లో రానున్న రెండేళ్లలో ఇటువంటి అప్‌గ్రేడ్లు చేసే అవకాశం ఉంది. వచ్చే ఏడాదిలోపు ఎయిర్ ఇండియా త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌ను మొత్తం చిన్న ఆకారం విమానాల్లో సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఉన్న విమానాలను మెల్లగా రీఫిటింగ్‌కు పంపనున్నారు. కొత్తగా వచ్చేవి మాత్రం త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌తోనే వస్తాయి.



## అక్కడికి బదిలీ అయితే రూ.8 లక్షల ప్రోత్సాహకం..
### ఉద్యోగులకు ఇన్ఫోసిస్ ఆఫర్

బెంగళూరు: ప్రముఖ దేశీయ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ తమ ఉద్యోగులకు ఆకర్షణీయ బదిలీ ప్యాకేజీని ప్రకటించింది. కర్ణాటకలోని హుబ్బళ్లిలో నెలకొల్పిన డెవలప్‌మెంట్ సెంటర్‌లో పనిచేయడానికి ముందుకొస్తే రూ.8 లక్షల వరకు ప్రోత్సాహకం అందిస్తామని తెలిపింది.
ఈమేరకు ఉద్యోగులకు ఇటీవల ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని అందించింది. అభివృద్ధి చెందడానికి మెరుగైన అవకాశాలున్న హుబ్బళ్లిలో పనిచేసే ప్రతిభావంతుల కోసం వేచి చూస్తున్నామని అందులో పేర్కొంది.
ప్రాజెక్టు డెవలప్‌మెంట్ విధుల్లో ఉన్న బ్యాండ్-2, ఆ పైస్థాయి ఉద్యోగులకు బదిలీ ప్రోత్సాహకాలు అందిస్తామని ఇన్ఫోసిస్ తెలిపింది. భారత్‌లోని ఏ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచైనా ఉద్యోగులు ఇక్కడికి రావొచ్చంది. బ్యాండ్ 3, అంతకంటే దిగువస్థాయి ఉద్యోగులకు బదిలీ సమయంలో రూ.25,000 అందిస్తామని తెలిపింది. ఆ తర్వాత ప్రతీ ఆరు నెలలకు రూ.25 వేల చొప్పున రెండేళ్ల పాటు ఇస్తామని వెల్లడించింది. మొత్తం మీద వీరు రూ.1.25 లక్షల ప్రోత్సాహకాలు అందుకోనున్నారు. అలా బ్యాండ్ 4 ఉద్యోగులకు రూ.2.5 లక్షలు, బ్యాండ్ 5 రూ.5 లక్షలు, బ్యాండ్ 6 స్థాయి ఉద్యోగులకు రూ.8 లక్షల ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపింది.
హుబ్బళ్లి టైర్-2 సిటీగా పేరొందింది. ఇక్కడ పనిచేయడానికి ఎవరూ ఆసక్తి చూపకపోవటంతో కంపెనీ ఈ పాలసీని తీసుకొచ్చింది. ముఖ్యంగా ముంబయి-కర్ణాటక ప్రాంతాలకు చెందిన ఉద్యోగులను లక్ష్యంగా చేసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇటీవల కర్ణాటక అసెంబ్లీలో హుబ్బళ్లి ఇన్ఫోసిస్ క్యాంపస్‌కు సంబంధించి చర్చ జరిగింది. వేలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రారంభించిన ఈ కేంద్రంలో మొక్కలు మాత్రమే పెరుగుతున్నాయని ఓ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు అక్కడ కార్యకలాపాలు ప్రారంభం కాలేదన్నారు. ఉద్యోగ కల్పన జరుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం 58 ఎకరాలు కేటాయించిందని గుర్తుచేశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇన్ఫోసిస్ తాజా చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.
ఇన్ఫోసిస్ తాజాగా ప్రకటించిన ప్రోత్సాహక పాలసీని కర్ణాటక పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధి శాఖ మంత్రి ఎంబీ పాటిల్ కొనియాడారు. దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. టెక్ పరిశ్రమలో వినూత్న ఆవిష్కరణలు, ఉద్యోగుల సంక్షేమంలో ఇన్ఫోసిస్ నిబద్ధతకు ఇది నిదర్శమని ప్రశంసించారు.

## జులై నుంచి టాటా వాహనాల ధరలు పెంపు



ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ మరోసారి వాహనాల ధరల పెంపునకు సిద్ధమైంది. వాణిజ్య వాహనాల ధరలను పెంచనున్నట్లు బుధవారం ప్రకటించింది.
ఎక్స్‌షోరూం ధరలపై 2శాతం వరకు పెంపు ఉంటుందని పేర్కొంది. కొత్త ధరలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది.
నిర్వహణ వ్యయాలు, ముడి సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా మోటార్స్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. నిర్దిష్ట మోడల్, వేరియంట్ ఆధారంగా ధరల పెంపులో మార్పు ఉంటుంది. అయితే కంపెనీ వాణిజ్య వాహన ధరల్ని పెంచడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మరోవైపు కంపెనీ టాటా మోటార్స్‌ను రెండు వేర్వేరు నమోదిత సంస్థలుగా ప్రకటించింది. ఇకపై కమర్షియల్ వాహన విభాగం, దాని పెట్టుబడులు ఓ సంస్థగా ఉంటాయి. ప్యాసింజర్, ఎలక్ట్రిక్, జాగ్వార్ ల్యాండ్ రోవర్‌తో కూడిన ప్రయాణికుల వాహన విభాగం, దాని పెట్టుబడులు ఇంకో సంస్థగా ఉండనున్నాయి.

## ఆ ఐపీఓలో రూ.10వేలు పెట్టి ఉంటే.. ఇప్పుడు కోటీశ్వరులే!



వాషింగ్టన్: ప్రముఖ ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ సంస్థ ఎన్విడియా ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. బడా టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్‌ను అధిగమించి ఈ స్థానానికి చేరింది.
కృత్రిమ మేధకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఎన్విడియా షేర్ల డిమాండ్ క్రమంగా పుంజుకుంటోంది.
ఏఐ, రోబోటిక్స్, అటానమస్ వెహికల్స్ సహా అత్యాధునిక సాంకేతికతలో వాడే పలురకాల చిప్‌లను ఎన్విడియా అందిస్తోంది. ఈనేపథ్యంలో కంపెనీ వృద్ధిపై బలమైన విశ్వాసంతో ఉన్న మదుపర్లు ఈ షేర్ల కోసం పోటీపడుతున్నారు. మంగళవారం అమెరికా మార్కెట్లు ముగిసే సమయానికి స్టాక్ ధర 3 శాతం పెరిగి 135.58 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 110 బిలియన్ డాలర్లు పెరిగి 3.335 ట్రిలియన్ డాలర్లకు చేరింది.
ఎన్విడియా ఇటీవలే ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్‌ను అధిగమించి రెండో అత్యంత విలువైన సంస్థగా నిలిచింది. కొన్ని రోజుల వ్యవధిలోనే అక్కడి నుంచి తొలి స్థానానికి ఎగబాకడం విశేషం. మైక్రోసాఫ్ట్ విలువ ప్రస్తుతం 3.317 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. యాపిల్ మార్కెట్ క్యాప్ 3.286 ట్రిలియన్ డాలర్లుగా కొనసాగుతోంది. ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఇవి వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఎన్విడియా షేరు విలువ ఈ ఏడాది ఇప్పటివరకు మూడింతలు పెరగడం విశేషం. అదే సమయంలో మైక్రోసాఫ్ట్ షేరు ధర 19 శాతం పుంజుకుంది.


**1999లో ఐపీఓకు..**
ఎన్విడియా 1999లో ఐపీఓకి వచ్చింది. ఒక్కో షేరు ధరను అప్పట్లో 12 డాలర్లుగా నిర్ణయించింది. తర్వాత కాలంలో గేమింగ్ సహా కొత్తతరం టెక్నాలజీల కోసం చిప్‌లకు గిరాకీ పుంజుకోవటంతో కంపెనీ షేర్ల విలువ భారీగా పెరిగింది. ఒకవేళ భారతీయులెవరైనా అప్పట్లో ఈ కంపెనీ ఐపీఓలో రూ.10,000 ఇన్వెస్ట్ చేసి షేర్లను పొంది ఉంటే వారికి (అప్పటి డాలర్ మారకపు విలువను పరిగణనలోకి తీసుకొని) 19 షేర్లు దక్కి ఉండేవి. క్రమంగా స్టాక్ విలువ భారీగా పెరగడంతో రిటైల్ మదుపర్లకు అందుబాటులో ఉండేలా పలుమార్లు షేర్లను కంపెనీ విభజించింది. ఫలితంగా 2000 సంవత్సరానికి ముందున్న ఒక ఎన్విడియా షేరు కాస్తా ఇప్పుడు 480 షేర్లకు సమానమయ్యాయి. అంటే ఈ లెక్కన రూ.10,000తో సొంతం చేసుకున్న 19 షేర్ల సంఖ్య 9,120కు పెరిగి ఉంటుంది.
ఎన్విడియా ప్రస్తుత స్టాక్ ధర 135 డాలర్ల ప్రకారం 9,120 షేర్ల విలువ 1.231 మిలియన్ డాలర్లకు చేరి ఉంటుంది. ఇప్పుడున్న డాలర్ మారకపు విలువను పరిగణనలోకి తీసుకుంటే అది రూ.10.27 కోట్లకు సమానం. అంటే 25 ఏళ్ల క్రితం ఎన్విడియా కంపెనీ షేర్లలో రూ.10 వేలు ఇన్వెస్ట్ చేసి అట్టిపెట్టుకున్నవారు ఇప్పుడు కోటీశ్వరులుగా అవతరించి ఉంటారు.

**సీఈవోకు ఒక్కరోజే రూ.33.4 వేల కోట్ల లాభం**
ఎన్విడియా షేర్ల ధర పెరగడంతో కంపెనీ సీఈఓ జెన్సన్ హువాంగ్ ఫోర్బ్స్ రియల్‌టైమ్ బిలియనీర్ల జాబితాలో 11వ స్థానానికి చేరారు. మంగళవారం ఒక్కరోజే ఆయన సంపద 4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.33.4 వేల కోట్లు) పెరిగి 119 బి.డాలర్లకు చేరింది. 2019లో ఆయన ప్రపంచ ధనవంతుల జాబితాలో 546వ స్థానంలో ఉన్నారు. ఐదేళ్లలో ఆయన సంపద 2,250% పెరగడం విశేషం.

జనంసాక్షి
## జాతీయం అంతర్జాతీయం

## ఆరంభ లాభాలు ఆవిరి..
## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ఈ ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఆద్యంతం అదే జోరును కొనసాగించలేకపోయాయి.
కొత్త గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. నేటి ట్రేడింగ్‌ను సూచీలు మిశ్రమంగా ముగించాయి. సెన్సెక్స్ (%ావఅంవఞ%) 36 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ (%చీఱఫ్‌ఎ%) 41 పాయింట్లు నష్టపోయింది.
ఈ ఉదయం 77,543 పాయింట్ల వద్ద ఉత్సాహంగా మొదలైన సెన్సెక్స్ ఒక దశలో 77,851 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. అయితే, దేశీయంగా దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలను దెబ్బతీశాయి. దీంతో ఇంట్రాడేలో 76,954 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకు 36.45 పాయింట్ల స్వల్ప లాభంతో 77,337.59 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 23,412-23,664 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 41.90 పాయింట్లు నష్టపోయి 23,516 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు తగ్గి 83.45 వద్ద ముగిసింది.
బ్యాంకింగ్, ఐటీ మినహా దాదాపు అన్నిరంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. లోహ, చమురు, రియల్టీ, ఆటోమొబైల్ సూచీలు 1-3శాతం మేర కుంగాయి. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు రాణించగా.. టైటాన్ కంపెనీ, మారుతీ సుజుకీ, ఎల్ అండ్ టీ, హిందాల్కో, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20.06.2024



## ముఖ్యమంత్రిని కలిసిన చొప్పదండి ఎమ్మెల్యే

**చొప్పదండి (జనంసాక్షి):** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో మర్యాద పూర్వకముగా కలిశారు. నిరుద్యోగ సమస్యలపై ముఖ్యమంత్రినికి మర్యాదపూర్వకముగా కలిసి ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగుల పాత్రను గుర్తు చేసి ఈ నోటిఫికేషన్ వరకు గ్రూప్ 2,3 పోస్టులను పెంచాలని, డీఎస్సీ పరీక్ష తేదీలను మరొక 30 రోజులు పెంచి కొత్తగా టెట్ పాసైన వారికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన కలెక్టరును కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి).** రాజన్న సిరిసిల్ల జిల్లాకు నూతన కలెక్టర్ గా వచ్చిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేసి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రీయంబర్స్మెంట్స్ వెంటనే చెల్లించాలని శాంతి దీక్ష..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి).** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రియంబర్స్మెంట్ బకాయిలు రావాలని బుధవారం హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్ వద్ద శాంతి దీక్షను ప్రైవేట్ కళాశాల యజమాన్యం నిర్వహించారు.ప్రభుత్వం టోకెన్లు ఇచ్చినప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి నిధులను విడుదల చేయక పోవడంతో మాకు కళాశాలల నిర్వహణ చాలా ఇబ్బందికరంగా మారిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తొందరగా పెండింగ్ టోకెన్లను విడుదలన్నారు శాతవాహన యూనివర్సిటీ యాజమాన్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆయాచితుల జితేందర్ రావు,శేఖర్ రెడ్డి, గూండ శ్రీకాంత్,నీలి భూమేష్,విష్ణు పాల్గొన్నారు.

### విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**జమ్మికుంట(జనంసాక్షి):** ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజుల దోపిడీ చేస్తూ అక్షరాలతో విద్య వ్యాపారం చేస్తున్నారని, ఫీజుల దోపిడీ అరికట్టుటకు ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై, పేపర్ లీకేజి లపై సుప్రీం కోర్టు జడ్జి తో విచారణ జరిపించాలని 24లక్షల విద్యార్థుల జీవితాలతో ఎన్డీఏ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రధాని మోడీ ఇప్పటికీ స్పందించకపోవడం సిగ్గు చేటని, కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డి నీట్ విద్యార్థులకు జరిగిన అన్యాయం పై మాట్లాడకపోవడం సరికాదని వారు పరీక్ష మళ్ళీ నిర్వహించేలా కేంద్రం పై రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర మంత్రులు ఒత్తిడి తేవాలని లేనిపక్షంలో వారిని రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు.జిల్లా అధ్యక్షుడు రామరావు వెంకటేష్, జిల్లా కోశాధికారి ఆలువాల విష్ణు, నాయకులు అనిల్ కుమార్ , తౌకీర్, అనిల్ రెడ్డి, సాయి,వంశీ , గణేష్ పాల్గొన్నారు.





మంథనిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు




వేములవాడలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు..

# భావిభారత ప్రధాని రాహుల్

## ఊరూరా ఘనంగా జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ఊరూరా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు వేడుకల్లో పాల్గొని కట్ చేశారు. భారత్ జూడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ విశేష జనాదరణ పొందరన్నారు. వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాహుల్ గాంధీ పాటుపడతారని కొనియాడారు.వీణవంక మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు. దేశ సేవ కోసం వారి కుటుంబ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసిన గొప్ప కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని కొనియాడారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ముస్తాబాద్ మండల కేంద్రంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు వేడుకల్లో పాల్గొన్నారు. చొప్పదండి మండలకేంద్రంలో జరిగిన వేడుకల్లో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ముద్దం తిరుపతి, మునిసిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజలు పాల్గొన్నారు మేడిపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ఎన్ ఆర్ ఐ గల్ఫ్ కన్వీనర్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, బోయిన్‌పల్లి మండల కేంద్రంలో ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి పాల్గొన్నారు. మల్లాపూర్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కారమ్ చెందు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సైదాపూర్ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, రామగిరి మండలం సెంటెనరికాలనీ టౌన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీటీసీ కొప్పుల గణపతి పాల్గొన్నారు.



వీణవంకలో..



బోయినిపల్లిలో..



చొప్పదండిలో..



మల్లాపూర్‌లో..



మేడిపల్లిలో..



ముస్తాబాద్‌లో..



రామగిరిలో..



సైదాపూర్‌లో..



సిరిసిల్ల టౌన్‌లో..

## అవినీతిపై విచారణ అంటే
# ఉలికిపాటు ఎందుకు?

- మంత్రి పొన్నంపై మేయర్ సునీల్ రావు ఆరోపణలు సరికాదు
- ఖండించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** బల్దియాలో గత అయిదు సంవత్సరాలుగా జరుగుతున్న అవినీతి పై ఎన్నో సార్లు నగర కాంగ్రెస్ పక్షాన ప్రశ్నించడం జరిగిందని సాక్షాధారాలతో నిరూపించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ అవినీతి పై విచారణకు ఆదేశిస్తే మేయర్ సునీల్ రావు పరిస్థితి దొంగ దొంగా అంటే భుజాలు తరుముకున్నట్టు ఉందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంత్రులకు పరిధులు నిర్ణయించే స్థాయి మేయర్ సునీల్ రావుకు లేదని నరేందర్ రెడ్డి అన్నారు. బాధ్యతగల పదవిలో ఉన్న సునీల్ రావు మంత్రి విచారణకు ఆదేశించిన వాటికి సహకరరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. అప్పటి ఎంపి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభివృద్ధికి సహకరిస్తలేదని ఎన్నోసార్లు ఆరోపణలు చేసిన సునీల్ రావు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి కాగానే అభివృద్ధిలో బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఏఎండకు ఆ గొడుగు పట్టడం సునీల్ రావు నైజం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజోద్దీన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్, సయ్యద్ ఖమ్రొద్దిన్, కొట్టే ప్రభాకర్, అస్తపురం రమేష్, బషీర్, మహమ్మద్ భారీ, ఇమ్రాన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

### మేయర్ విచారణ ఎదుర్కోవాలి
**- కాంగ్రెస్ కార్పొరేటర్ల సవాల్..**

మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించడం పట్ల సునీల్ రావు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని అభివృద్ధి పనులలో అవినీతి చోటు చేసుకుందని ఒక మాజీ మేయర్ బీఆర్ఎస్ నేత ఇచ్చిన ఫిర్యాదు మేరకే విచారణ జరుగుతుందన్నారు. అవినీతి బయటపడితే ఎక్కడ జైలుకు వెళ్ళవలసి వస్తుందోనని సునీల్ రావుకు భయం పట్టుకుందని సునీల్ రావు సచ్చిలుడైతే విచారణ ఎదుర్కోవాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు సవాల్ విసిరారు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగరపాలక సంస్థలో అవినీతి జరుగుతుందని పనులలో నాణ్యత లోపించిందని మీ పార్టీకి చెందిన మాజీ మేయర్ రవీందర్ సింగ్, ప్రస్తుత కార్పొరేటర్లు సోను సింగ్ , బండారి వేణు విజిలెన్స్ విచారణ జరిపించాలని ఫిర్యాదు చేసిన విషయం మీకు తెలవదా ? మీరు చేసిన అభివృద్ధి పైన కానీ బిఆర్ఎస్ కార్పొరేటర్ల పై నమ్మకం గాని మీకు ఉంటే వెంటనే మేయర్ పదవికి రాజీనామా చేసి విశ్వాస తీర్మానం పెట్టి మీ విశ్వసనీయతను చాటుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లత ప్రకాష్ కార్పొరేటర్లు కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల నర్మదా నర్సన్న, ఆకుల లత ప్రకాష్ , చాడగొండ బుచ్చిరెడ్డి, నెతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్ర శేఖర్, పిట్టల వినోద శ్రీనివాస్, సరిల్ల ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు మాచర్ల ప్రసాద్, జక్కని ఉమాపతి, యం.డి ఆరీఫ్, పడిశెట్టి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.




# బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకుందాం

సింగరేణి సంస్థను కాపాడుకుందాం • కార్మిక సంఘాల జేఏసీ ఏర్పాటు చేస్తాం
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి



**గోదావరిఖని, జూన్ 19, (జనం సాక్షి):** బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను అడ్డుకొని సింగరేణి సంస్థను కాపాడుకుందామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల తో పాటు, ఇతర ఏ ఖనిజ నిల్వలను కూడా వేలం వేయకుండా కాపాడిన విషయాన్ని కార్మికులు గమనించాలని ఆయన కోరారు. బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో పాల్గొనాలని తెలంగాణలో అధికారం చలాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నదని, అందుకు సింగరేణి యాజమాన్యం వంత పాడుతుండదని ఆయన విమర్శించారు. సింగరేణిలో ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితులలో అనుమతించబోమని గత అసెంబ్లీ, సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి గెలుపొందిన ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాలు కూడా బొగ్గు బ్లాకుల వేలం పాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని ప్రచారం చేస్తున్న తీరును కార్మికులు గమనించాలని ఆయన కోరారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకుల వేలంపాటలో సింగరేణి సంస్థకు కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు బిడ్డింగులో బొగ్గు బ్లాకు దక్కితే చాలా కష్టాలు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రస్తుతం ఓపెన్ కాస్ట్ గనులలో ఓవర్ బర్డన్ తొలగింపు పనులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కంపెనీలలో పని చేసే కార్మికులకు ఇస్తున్న జీతాలు, కల్పిస్తున్న సౌకర్యాలను ఒక్కసారి పరిశీలించాలని ఆయన కోరారు. శ్రమను దోచుకుని కాంట్రాక్టర్లు బాగుపడతారు తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనము ఉండదని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో కొత్తగా ఉద్యోగాలలో చేరిన 20వేల మంది కార్మికుల భవిష్యత్తు కూడా గందరగోళంలో పడుతుందని,విశాల ప్రయోజనాల దృష్ట్యా సింగరేణి గుర్తించిన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే అప్పగించే విధంగా కార్మిక సంఘాలు పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. కలిసి వచ్చే కార్మిక సంఘాలతో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి బొగ్గు బ్లాకుల వేలానికి వ్యతిరేకంగా పోరాడుతాం అని పేర్కొన్నారు. కేంద్ర బొగ్గు గనులు, ఖనిజాల శాఖ మంత్రిగా ఉన్న జి.కిషన్ రెడ్డిని కలిసి సింగరేణి సంస్థకే తెలంగాణలోని బొగ్గు బ్లాకులను ఇవ్వాలని కోరుతామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కార్మిక నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవి, కె.సురేందర్ రెడ్డి ,పెట్టం లక్ష్మణ్, పల్లె సురేందర్, పులిపాక శంకర్, భేతి చంద్రయ్య పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడిన ఆపిల్‌వాచ్

ముందస్తు గుండెపోటు ప్రమాద హెచ్చరిక చేసిన చేతిగడియారం
అప్రమత్తమై ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న బీజేపీ నాయకుడు ప్రతాప రామకృష్ణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సమాజానికి అనుగుణంగా రోజు రోజుకూ టెక్నాలజీ కూడా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్లతో పాటు, స్మార్ట్ వాచ్ ల హవా నడుస్తోంది. కాలానికి అనుగుణంగా సరికొత్త ఫీచర్లతో స్మార్ట్ వాచ్ లు మార్కెట్లోకి అడుగుపెడుతున్నాయి. ఇక చాలామంది తమ ఆరోగ్యం కోసం, హార్ట్ రీడింగ్స్ కోసం ప్రముఖ యాపిల్ బ్రాండ్ స్మార్ట్ వాచ్లు వినియోగిస్తుంటారు. యాపిల్ వాచ్ లలో ఉండే అడ్వాన్స్ ఫీచర్లు చాలా మంది ప్రజల ప్రాణాలను కాపాడాయి. ఈ ఖరీదైన వాచ్‌లు ధరించిన వారి ఆరోగ్య పరిస్థితిని కచ్చితంగా అంచనా వేస్తున్నాయి. వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తూ.. సకాలంలో చికిత్స అందేలా చూస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి ఘటనే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో చోటు చేసుకుంది. అసలేం జరి గిందంటే... రాజన్న సిరి సిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ కొద్ది కా లంగా ఆపిల్‌వాచ్ వాడుతు న్నారు.తాజాగా ఆయన ఆ



వాచ్ చేసిన అలర్ట్ ద్వారా ముందస్తు గుండెపోటు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఇటీవల కాలంలో అయన కొంతదూరం నడిస్తే ఆయాసం, ఛాతిలో మంటలా ఉన్నప్పటికీ లైట్గా తీసుకున్నాడు.గుండెకు సంబంధించిన ఇబ్బంది ఉన్నదని,తక్షణమే వైద్యుల సలహా తీసుకోవాలని ఆపిల్ వాచ్ సోమవారం అలర్ట్ చేసింది. అప్రమత్తమైన ఆయన వరంగల్ వైద్యులను సంప్రదించారు. పరీక్షించిన డాక్టర్లు గుండెకు సంబంధించిన రెండు రక్తనాళాలు మూసుకుపోయాయని విస్తుపోయే నిజాలు తెలిపారు. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని సూచించారు.అక్కడి నుండి అయన హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ వైద్య సేవలు పొందారు. గత కొద్ది కాలంగా ఆయన వాడుతున్న ఆపిల్ వాచ్ తన ప్రాణాలను కాపాడింది.

## నకిలీ బెదిరింపులపై
# సీరియస్

**దోషులుగా ఐదేళ్ల విమాన ప్రయాణంపై నిషేధం**
**ఏవియేషన్ సెక్యూరిటీ నిర్ణయం**

బీసీఏఎస్ వెల్లడించింది. ఈ ప్రతిపాదనను పౌర విమానయాన మంత్రిత్వశాఖ ముందు ఉంచనున్నట్లు తెలిపింది. ఈ విషయంలో ప్రస్తుతం మూడు నుంచి ఆరు నెలల నిషేధం మాత్రమే ఉంది. నిందితులు ఏ ఎయిర్‌లైన్‌కు అయితే బెదిరింపులు చేశారో.. దానివరకు మాత్రమే ఆ నిబంధన వర్తిస్తోంది. అయితే అన్ని సంస్థల విమానాలకు దీనిని వర్తింపజేయాలని బీసీఏఎస్ చూస్తోంది. ఇదిలాఉంటే.. నిన్న దేశవ్యాప్తంగా 41 విమానాశ్రయాలకు ఒకే రోజు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఈ బెదిరింపుల కారణంగా కొన్ని గంటలపాటు విమానాశ్రయాల్లో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. మధ్యాహ్న సమయంలో ఒకే మెయిల్ ఐడీ నుంచి హైదరాబాద్ సహా అన్ని విమానాశ్రయాలకు మెయిళ్లు వచ్చాయి. 'కేఎన్ఆర్' అనే ఆన్‌లైన్ గ్రూపు ఈ బెదిరింపు మెయిళ్ల వెనక ఉన్నట్లు అధికారులు అనుమాని స్తున్నారు. చెన్నై నుంచి ముంబయి వెళ్లే ఇండిగో విమానానికి కూడా ఈ తరహా కాల్ వచ్చింది. అయితే అవన్నీ ఉత్తుత్తివే అని అధికారులు తేల్చారు.

# సామాజిక సేవలో జిల్లా పోలీసులు

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో,మూఢ నమ్మకాలను రూపు మాపడంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు ముందున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారము వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో రాజన్న ఆలయ నిధులతో రూ 10 లక్షలతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపు తుందని, ఈ క్రమంలోనే పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువకులను సన్మార్గంలో నడిపించేందుకు డి-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ముఖ్యమని అందుకే స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు,వ్యాపారులు, దాతలు ముందుకు వచ్చి కెమెరాలు ఆయా వార్డులో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.డిఎస్పి నాగేంద్ర చారి, సీఐ, రాజన్న ఆలయ డిఈ రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయం..

- ఆర్ఎఫ్‌సీఎల్‌లోని శ్రీచైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి..
- ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం..





**గోదావరిఖని(జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్‌లోని శ్రీచైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్‌లోనే పాఠ్యపుస్తకాలను, యూనిఫాంను తీసుకోవాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆయన అన్నారు.ధనర్జనే ధ్యేయంగా అధిక రేట్లకు పాఠ్యపు స్తకాలను విక్రయిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని మండల, జిల్లా విద్యాధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా విద్యాధికారులు చేస్తున్నారని ఆయన అన్నారు.వాళ్ళు ఇచ్చే ముడుపులకు ఆశపడి విద్యాధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆసాంతం మంత్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, లంచ్ రూమ్, స్పోర్ట్స్ వింగ్, ల్యాబ్, గ్రంథాలయం, టాయిలెట్స్ ను మంత్రి తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల కల్పన పనుల వివరాలను మంత్రి ఆరా తీశారు. అనంతరం అక్కడ నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక అవసరాలు కల్పించే దిశగా ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నామని అన్నారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యకు సంబంధించిన ప్రతి అంశంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో ఉండాలని, దానికి అవసరమైన సంస్కరణలు తీసుకుని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే అవసరమైన మౌళిక వసతులు కల్పించి రూపురేఖలు మార్చే దిశగా కృషి చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం కలెక్టర్ నుంచి పాఠశాల సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల పనితీరును కలెక్టర్ రెగ్యులర్ గా సమీక్షించాలని మంత్రి సూచించారు. పిల్లల పై అధికంగా శ్రద్ధ వహించే తల్లులకే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించిన ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని అన్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, ఎంపీపీ కొండ శంకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి ఆర్ డి ఓ రవీందర్ రాథోడ్, మంథని మున్సిపల్ కమిషనర్ జి.మల్లికార్జున స్వామి, జెడ్పీ సీఈవో నరేందర్, తహసిల్దార్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బీ.రజినీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వారెవ్వా.. స్మృతి

మహిళా క్రికెట్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధానా జోరు కొనసాగుతోంది. బ్యాటింగ్‌లో వరుస సెంచరీలతో చెలరేగుతున్న ఈ క్రికెట్ బ్యూటీ.. బౌలింగ్‌లోనూ ఖాతా తెరిచింది. స్పెషలిస్ట్ బ్యాటర్ అయినస్మృతి మంధాన.. తాజాగా బౌలింగ్ చేయడం కూడా ప్రారంభించింది. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బెంగళూరు వేదికగా జరుగుతున్న రెండో మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన స్మృతి మంధాన.. బౌలింగ్‌లో ఓ వికెట్ తీసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో తొలిసారి బౌలింగ్ చేసినస్మృతి మంధాన తన రెండో బంతికే వికెట్ సాధించింది.



# ఐసీసీ టీ20 ర్యాకింగ్స్... సూర్యకుమార్

టీ20 ప్రపంచకప్ కొనసాగుతుండగా.. ఐసీసీ తాజాగా టీ20 ర్యాకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఆఫ్ఘన్ ఆటగాడు మహ్మద్ నబీని అధిగమించి ఆస్ట్రేలియాకు చెందిన స్టోయినిస్ నెంబర్ వన్ ఆల్ రౌండ్‌గా నిలిచాడు. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో స్టోయినిస్ ఆరు వికెట్లు తీయడమే కాకుండా బ్యాట్‌తోనూ రాణించాడు. నబీ మూడు స్థానాలు కోల్పోయి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. శ్రీలంక కెప్టెన్ వనిందు హసరంగ రెండో స్థానంలో, బంగ్లాదేశ్ వెటరన్ షకీబ్ అల్ హసన్ మూడో స్థానంలో ఉన్నారు. జింబాబ్వే ఆల్ రౌండర్ సికందర్ రజా ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు.
టీమిండియా ఆల్ రౌండర్ హర్దిక్ పాండ్యా ఏడో స్థానంలో కొనసాగు తున్నాడు. మూడు మ్యాచ్‌ల్లో అద్భుతమైన బౌలింగ్‌తో పాండ్యా ఒక ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. టాప్-10 ఆల్ రౌండర్లలో కేవలం టీమిండియా నుంచి కేవలం పాండ్యాకే చోటు దక్కింది. ఇక టీ20 బౌలర్స్ ర్యాంకింగ్ ఇంగ్లండ్‌కు చెందిన ఆదిల్ రషీద్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వెస్టిండిస్ లెఫ్టార్మ్ స్పిన్నర్ అఖిల్ హుస్సేన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఏకంగా ఆరుస్థానాలను మెరుగుపరుచుకొని రెండో స్థానానికి చేరాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగ మూడో స్థానంలో ఉండగా.. ఆఫ్ఘన్ బౌలర్ రషీద్ ఖాన్ నాలుగో స్థానంలోకి చేరాడు.
దక్షిణాఫ్రికా బౌలర్ అన్రిచ్ నోర్టేజే ఐదోస్థానం, ఆఫ్ఘన్ బౌలర్ ఫజల్హాక్ ఫారూఖీ ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇక భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. టీ20 బ్యాట్స్‌మెన్‌లలో సూర్యకుమార్ యాదవ్ నెంబర్‌వన్ స్థానంలో ఉన్నారు. ఫిల్ సాల్ట్, బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ రెండు, మూడు, నాలు గు స్థానాల్లో ఉన్నారు. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకొని ఐదో ర్యాంక్‌కు చేరుకోగా, వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నికోలస్ పూరన్ 11వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. వెస్టిండీస్‌కు చెందిన షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ 43 స్థానాలు ఎగబాకి 42వ స్థానంలో ఉన్నాడు.



# రోహిత్‌తో గొడవ..

### బంగ్లా బౌలర్ తంజీమ్ సకీబ్‌పై ఐసీసీ కొరడా

అప్పుడప్పుడే క్రికెట్‌లోకి అడుగుపెట్టిన యువ ఆటగాళ్లు 'యాటిట్యూడ్' పేరుతో కాస్త దురుసుగా ప్రవర్తిస్తుంటారు. ట్యాలెంట్ టన్నులకొద్దీ ఉంటుంది కానీ.. అంతకుమించి పొగరు చూపించి విమర్శపాలవు తుంటారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చేతిలో అనవసరంగా మొట్టికాయలు తింటారు. ఇప్పుడు బంగ్లాదేశ్ యువ పేసర్ తంజీమ్ సకీబ్ కూడా ఎదురుదెబ్బలు తిన్నాడు. ప్రత్యర్థి ఆటగాడి పట్ల అతిగా ప్రవర్తించి నిబంధనలు ఉల్లంఘించినందుకు.. ఐసీసీ అతనిపై కొరడా ఝుళిపించింది. ఇంకోసారి ఇలాంటి పని చేయొద్దంటూ గట్టిగా హెచ్చరించింది కూడా! పూర్తి వివరాల్లోకి వెళ్తే..
టీ20 వరల్డ్‌కప్‌లో భాగంగా కింగ్‌స్టౌన్ వేదికగా.. బంగ్లాదేశ్, నేపాల్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ సందర్భంగా.. మూడో ఓవర్ చేసిన తంజీమ్ నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడేల్ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. తన బౌలింగ్‌లో డిఫెన్స్ షాట్స్ ఆడుతుండటంతో తంజీమ్ సహనం కోల్పోయి రోహిత్‌పై దూసుకెళ్లాడు. తొలుత అతనివైపు గుర్రుగా చూసిన తంజీమ్.. ఆ తర్వాత 'ఏంట్రా' అన్నట్టు అతని మీదకి వెళ్లాడు. అతనిని ఢీకొట్టి, కవ్వింపు మాటలతో చెలరేగిపోయాడు. ఐసీసీ రూల్స్ 2.12 ప్రకారం.. ఎవరైనా ఇలా అనుచితంగా ప్రవర్తిస్తే శిక్ష తప్పదు. కాబట్టి.. ఇక్కడ తంజీమ్ రూల్స్ ఉల్లంఘించడంతో ఐసీసీ అతనికి గట్టి షాక్ ఇచ్చింది. తంజీమ్ తప్పు చేశాడని ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పాటు థర్డ్, ఫోర్త్ అంపైర్లు రిపోర్ట్ ఇవ్వడంతో.. ఐసీసీ అతని ఫీజులో 15 శాతం కోత విధించింది. ఇదిలావుండగా.. ఈ మ్యాచ్‌లో నేపాల్‌పై బంగ్లాదేశ్ ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బంగ్లా విజయంలో తంజీమ్ ప్రధాన పాత్ర పోషించాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 7 పరుగులే ఇచ్చి, 4 వికెట్లు తీసి నేపాల్ బ్యాటింగ్ పతనాన్ని శాసించాడు. రోహిత్ పౌడల్ వికెట్‌ని సైతం తంజీమ్ తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు.. మ్యాచ్ ముగిసిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ.. తనకు, తంజీమ్‌కి మధ్య నెలకొన్న వివాదం అక్కడితోనే సమసిపోయిందని క్లారిటీ ఇచ్చాడు. అంతేకాదు.. తంజీమ్ చాలా గొప్పగా బౌలింగ్ వేశాడని ప్రశంసలూ కురిపించాడు.

# కోహ్లీ, రోహిత్‌పై వేటు!

### ఫార్మాట్‌కు ఒక జట్టు.. : గౌతమ్ గంభీర్

టీమిండియా తదుపరి హెడ్ కోచ్‌గా మాజీ ఓపెనర్, కేకేఆర్ మెంటార్ గౌతమ్ గంభీర్‌ను నియమించినట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో కొత్త కోచ్ నియామకంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. గౌతమ్ గంభీర్‌ను మంగళవారం బీసీసీఐ నియమించిన క్రికెట్ అడ్వైజరీ కమిటీ(సీఏసీ) ఇంటర్వ్యూ చేసినట్లు తెలుస్తోంది.
అశోక్ మల్హోత్రా ఛైర్మన్‌గా జతిన్ పరాంజపే, సులక్షణ నాయక్‌లతో కూడిన సీఏసీ.. గంభీర్‌ను సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇంటర్వ్యూకు సంబంధించి బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకున్నా.. నేషనల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. టీమిండియా కోచింగ్ స్టాఫ్‌కు సంబంధించిన విషయాలతో పాటు సీనియర్ ఆటగాళ్లను కొనసాగించే విషయంపై, ఐసీసీ ట్రోఫీ గెలవకపోవడంపై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది.
అయితే టీమిండియా ఐసీసీ టైటిల్ గెలవాలంటే ఫార్మాట్‌కో టీమ్ సిద్ధం చేయాలని గంభీర్ ప్రతిపాదించినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20, వన్డే, టెస్ట్‌లకు మూడు వేర్వేరు జట్లను రెడీ చేయాలని, అప్పుడే ఐసీసీ టైటిల్ గెలవగలమని గంభీర్ సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. సీనియర్ ఆటగాళ్లను టెస్ట్ క్రికెట్‌కుపరిమితం చేసి కుర్రాళ్లను టీ20ల్లో.. కాస్త అనుభవం కలిగిన ఆటగాళ్లను వన్డే ఫార్మాట్‌లో కొనసాగించాలని గంభీర్ సూచించినట్లు సమాచారం.
అంతేకాకుండా టీమ్ సమష్టి ప్రదర్శనకు తప్పా వ్యక్తిగతంగా ఏ ఆటగాడికి ప్రాధాన్యత ఇవ్వకూడదని కూడా చెప్పినట్లుగా తెలుస్తోంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్ భారత క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. 35 ఏళ్ల విరాట్ కోహ్లీ, 37 ఏళ్ల రోహిత్ శర్మలకు కూడా గుడ్ బై చెప్పేందుకు గంభీర్ రెడీ ఉన్నట్లు సమాచారం.
గతంలో ధోనీ చేసిన మార్పుల తరహాలోనే సీనియర్ ఆటగాళ్లకు ఉద్వాసన పలికి భారత జట్టును కుర్రాళ్లతో నింపేయాలనే ఆలోచనతో గంభీర్ ఉన్నట్లు తెలుస్తోంది. టీమిండియా హెడ్ కోచ్‌గా ఆటగాళ్ల విషయంలో గంభీర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరి గంభీర్ తీసుకొచ్చే మార్పులు ధోనీ తరహాలో సంచలన విజయాలు అందిస్తాయో.. లేక గ్రేగ్ చాపెల్ తరహాలో విపత్కర పరిస్థితులు ఎదురవుతాయా? అనేది కాలమే సమాధానం చెప్పాలి.
నిజానికి.. ఐపీఎల్-2024కి ముందు 'తదుపరి హెడ్ కోచ్ ఎవరు' అనే ప్రస్తావన వచ్చినప్పుడు, గంభీర్ పేరు పెద్దగా వినిపించలేదు. కొందరు భారత మాజీలతో పాటు విదేశీ ఆటగాళ్ల పేర్లు వినిపించాయి. కానీ.. ఎలాగైతే గంభీర్ మెంటార్‌గా వ్యవహరించిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఫైనల్ దిశగా వెళ్తూ వచ్చిందో, క్రమంగా గంభీర్ పేరు మార్మోగడం ప్రారంభమైంది. ఇక ఫైనల్‌లో కేకేఆర్ టైటిల్ సాధించగానే.. గంభీర్ హెడ్ కోచ్ అవ్వడం పక్కా అనే కామెంట్లు గట్టిగా వినిపించాయి. ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తుంటే.. అతనే హెడ్ కోచ్‌గా ఎంపికయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.



### ఏ వ్యక్తినైనా అగౌరవపరిచే

# హక్కు ఎవరికీ లేదు

### పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్

పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్ అమెరికాలో ఓ అభిమానితో గొడవపడడం, ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం చకచకా జరిగిపోయాయి. టీ20 ప్రపంచకప్ 2024లో పాక్ పేలవ ప్రదర్శనతో గ్రూప్ దశలోనే నిష్క్రమించడంతో.. అమెరికాలో తన సతీమణితో కలిసి వెళ్తున్న రవూఫ్‌పై ఓ అభిమాని తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో ఆగ్రహించిన రవూఫ్.. ఆ అభిమాని మీదికి దూసుకెళ్లాడు. అభిమాని మీద దాడి చేయబోతున్న రవూఫ్‌ను అతడి భార్య సహా చుట్టూ ఉన్న వాళ్లు ఆపారు. ఈ ఘటనపై పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ స్పందిస్తూ తన సహచరుడు హారిస్ రవూఫ్‌కు మద్దతుగా నిలిచాడు. 'హారీస్ రవూఫ్‌ను అగౌరవపరిచిన వ్యక్తి పాకిస్తాన్‌కు చెందిన వాడా? లేదా భారత్‌కు చెందిన వాడా? అనేది అప్రస్తుతం. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఆ వ్యక్తికి విలువలు, సంస్కారం లేవు. ముఖ్యంగా కుటుంబసభ్యుల ముందు ఏ వ్యక్తినైనా అగౌరవపరిచే హక్కు ఎవరికీ లేదు. ఇలాంటి దుర్మార్గపు ప్రవర్తనకు స్వస్తి పలకాలి. ప్రస్తుత రోజుల్లో సహనం, గౌరవం, కరుణ చాలా అరుదుగా కనిపిస్తున్నాయి' అని రిజ్వాన్ ఎక్స్‌లో పేర్కొన్నాడు.
పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది సహా షహీన్ అఫ్రిది, హసన్ అలీ, షాదాబ్ ఖాన్, అహ్మద్ షెహజాద్ కూడా హారిస్ రవూఫ్‌కు మద్దతుగా నిలిచారు. అభిమానులు ఇలాంటి చర్యలకు దిగడం అస్సలు ఆమోదయోగ్యం కాదన్నారు. కుటుంబంతో ఉన్నప్పుడు ఏ వ్యక్తి కూడా ఇతరులతో ఇలా వ్యవహరించొద్దని సూచించారు. పీసీబీ ఛైర్మన్ మొహసీన్ నక్వీ కూడా రవూఫ్‌కు బాసటగా నిలిచారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నమని, ఇలాంటి వాటిని తాము సహించబోమన్నారు. ఈ విషయంతో ప్రమేయం ఉన్నవారు వెంటనే రవూఫ్‌కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### కెప్టెన్సీ నుంచి తప్పుకున్న

# కేన్ విలియమ్‌సన్

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కేన్ విలియమ్ సన్ తప్పుకున్నాడు. కివీ స్ తరపున 91 వన్డేలు, 75 టీ20లకు నాయక త్వం వహించాడు. 2024-25 సీజన్‌కు సంబం ధించి జాతీయ కాంట్రాక్టు నుంచి కూడా అతను వైదొలిగాడు. తాజాగా జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్ నుంచి గ్రూప్ స్టేజ్‌లోనే న్యూజిలాండ్ నిష్క్రమించిన విషయం తెలిసిందే. చివరి మూడు టీ20 వరల్డ్ కప్స్‌లో న్యూజిలాండ్ జట్టు సెమీస్ వరకు వెళ్లింది. 2021లో ఫైనల్స్ లోనూ ఆడింది. కివీస్ తరపున దాదాపు 350 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అతను.. మూడు ఫార్మాట్లలోనూ క్రికెట్‌ను కొనసాగించనున్నాడు. ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ కూడా జాతీయ కాంట్రాక్టు నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పాడు.



### కోరిక తీర్చలేదని

# కూతురిని హతమార్చిన ఉన్మాదపు తండ్రి

**శేరిలింగంపల్లి, జూన్ 19 (జనంసాక్షి) :**
మానవత్వం మంటగలిసి... సభ్య సమాజం తలదించుకునేలా... మహిళా లోకం నివ్వెరపోయేలా ఓ ఉన్మాదపు తండ్రి 12 ఏళ్ల తన కూతురిని శారీరక వాంఛను తీర్చమని దబాయించడం... కాదన్న పాపానికి నేలకేసి కొట్టి అతి కిరాతకంగా హత్య గావించిన ఉదంతం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మియాపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నరసింహారావు వెల్లడించిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన నరేష్, శారద దంపతులు బ్రతుకుతెరువు నిమిత్తం పొట్ట చేత పట్టుకొని ఈ మధ్యనే నగరానికి వచ్చి శేర్లింగంపల్లి నియోజకవర్గం నడిగడ్డ తండాలో నివాసిస్తున్నారు. కాగా సెల్ ఫోన్ లో అశ్లీల చిత్రాలకు బానిసగా మారిన నరేష్ ఏం పనిచేయకుండా నిత్యం సెల్‌ఫోన్ చూస్తూ అశ్లీల చిత్రాలను చూస్తూ గడిపేవాడు. దీంతో నరేష్ వావి వరసలు మరిచి కన్న కూతురు పైనే కన్నేశాడు. కూతురుపై వాంఛను తీర్చుకోవడానికి అదనుకోసం ఎదురు చూశాడు. బాలిక బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని తల్లితో చెప్పడంతో బస్సు ఎక్కించి వస్తానని మాయమాటలు చెప్పి నడిగడ్డ తాండ ప్రాంతంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తన కోరిక తీర్చాల్సిందిగా కూతురిని బెదిరించాడు. దీంతో భయపడిన సదరు బాలిక తనని ఏమైనా చేస్తే తల్లికి చెపుతానని ఎదురు తిరగడంతో ఆందోళనకు లోనైన నరేష్ తన 12 ఏళ్ల కూతురిని విచక్షణ మరిచి నేలకేసి గట్టిగా బాధడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం భార్య శారదతో కలిసి ఏమి ఎరగనట్టుగా మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో తన కూతురు మిస్సయిందని ఫిర్యాదు చేయడం, పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతన లేని సమాధానా లు చెప్పడంతో నరేష్‌ను అనుమానించిన సదరు పోలీసులు మియాపూర్ ఇన్స్పెక్టర్ దుర్గా రామలింగ ప్రసాద్ నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి కేసు మిస్టరీని ఛేదించారు. మొదటి నుండి పోలీసులు అనుమానించిన విధంగానే బాలిక తండ్రి నరేష్ కేసులో ప్రధాన నిందితుడని తేల్చారు. తమదైన శైలిలో నరేష్‌ను పోలీసులు విచారించడంతో చేసిన ఘనకార్యాన్ని పోలీసులకు వివరించాడు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్సై రాజు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కారించాలి

**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం (టిహెచ్‌డబ్ల్యూఓఎస్) ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల జిల్లా అదికారులకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి గుడికందుల.జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలిసి వసతి గృహాల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. అన్ని వసతి గృహాల్లో మైనర్ రిపేర్లు చేపించాలని, శానిటేషన్ కొరకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చాలని, వసతి గృహాలకు కలర్లు (వైట్ వాష్) ఏపించాలని, ఎలక్షన్ డ్యూటీ చేసిన వారికి నిబంధనల ప్రకారం ఈఎల్ఎస్ మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిహెచ్‌డబ్ల్యూఓఎస్ ఫోరం, జిల్లా అధ్యక్షులు, కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి.నాగేశ్వరరావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఎం.వీరయ్య, కోశాధికారి కె.తిరుపతిరావు, కల్చరల్ సెక్రటరీ ఎన్.విజయ, ఈసీ మెంబర్ ఎం.వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా కోసం పనిచేసిన వారికి లక్షల్లో జీతాలు

### ప్రభుత్వ సొమ్ముతో వైకాపా నిర్వాకం

### ఒక్కొక్కటిగా బయటపడుతున్న జగన్ అవినీతి

**అమరావతి,జూన్19(జనం సాక్షి):**
గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని పార్టీ కార్యక్రమా లకు వినియోగించుకున్న తీరు నివ్వెరపరు స్తోంది. వైకాపా కోసం పని చేసిన కొన్ని వేల మందికి ప్రభుత్వం నుంచి లక్షల్లో జీతాలు అందాయి. ప్రభుత్వ పెద్దల సిఫార్సులతో ఈ ప్రగతి, ఆర్టీజీ విభాగాల్లో పెద్దఎత్తున నియామ కాలు జరిగాయి. ఏపీ డిజిటల్ కార్పొరేషన్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో వైకాపాకు అనుకూలంగా పని చేసే వ్యక్తులు.. ఉద్యోగులుగా చోటు సంపాదించారు. వీరిలో చాలా మంది అసలు ఆఫీసుకే వెళ్లలేదు. అయినా ఠంచనుగా వైకాపా సర్కారు వీరికి జీతాలు చెల్లించింది. వారంతా వైకాపా సోషల్ మీడియా కోసం పనిచేస్తూ కాలం గడిపారు. కొన్ని చోట్ల అసలు ఉద్యోగులే లేకుండా జీతాలు డ్రా చేసినట్లు తెలుస్తోంది. తప్పుడు రిపోర్టులు, రికార్డులతో కార్పొరేషన్ నుంచి జీతాలు స్వాహా చేసినట్లు సమాచారం. సొమ్ము దోచిపెట్టేందుకు జగన్ సర్కారు ఏకంగా ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం. నాటి అక్రమ నియామకాలు, చెల్లింపుల వివరాలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఎక్కడెక్కడో ఉన్నవారి పేర్ల మీద జీతాలు ఇవ్వడంపై వివరాలను సేకరిస్తోంది. పలు శాఖల్లో పొరుగుసేవల పేరిట జరిగిన అక్రమాలపై నివేదికలు సిద్ధం చేస్తోంది. మొత్తం వ్యవహారంపై లోతుగా దర్యాప్తు నిర్వహిస్తోంది.

# ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు



**ఖమ్మం, (జనం సాక్షి):** ఖమ్మం జిల్లా కలెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ముజామిల్ ఖాన్ ని టీఎన్జీవో ఖమ్మమ్ జిల్లా నాయకత్వం గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆర్ .వి .ఎస్ సాగర్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నందగిరి శ్రీనివాస్, కేంద్ర సంఘం కార్యదర్శి జి.ఎస్ .ప్రసాదరావు, టౌన్ అధ్యక్షులు ఎస్కే.నాగుల్ మీరా, జిల్లా ప్రచార కార్యదర్శి వై. శ్రీనివాసరావు, వైరా యూనిట్ అధ్యక్షురాలు జే .నాగ శివ సప్న, మెడికల్ ఫోరం అధ్యక్షులు బుద్ధ. రామకృష్ణ, జిల్లా నాయకులు ధరావత్ భాస్కర్, విద్యాశాఖ ఫోరం అధ్యక్షులు ఎండి .యూసుఫ్ అహ్మద్, ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ సూపర్డెంట్ శాంత కుమారి, టీఎన్జీవోస్ మహిళా వింగ్ గౌరవ అధ్యక్షురాలు జి .స్వర్ణలత, మహిళా నాయకురాళ్లు కె శశి కుమారి, స్వర్ణలత, దేవేందర్, వినయ్ తదితరులు ఉన్నారు.



# కుక్కల దాడిలో జింక మృతి

**శంషాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని పాలమకుల గ్రామంలో కుక్కల దాడికి జింక మృతి చెందింది. పాల మాకుల గ్రామంలో అడవి ప్రాంతం నుంచి తప్పిపోయి పాలమాకుల గ్రామంలోకి రావడంతోనే కుక్కలు ఒకసారిగా జింక దుప్పి పై దాడి చేయడంతో అక్కడికక్కడే చనిపోయి ందని స్థానికులు తెలిపారు. గ్రామాలలో కుక్కలు చిన్నపిల్లలపై దాడి చేసే ప్రమాదం ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# హర్యానాలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

### కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిన కిరణ్ చౌదరి



**చండీఘడ్,జూన్19(జనం సాక్షి):**
హర్యానా అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగను న్నాయి. అలాంటి వేళ ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కిరణ్ చౌదరి, ఆమె కుమార్తె శృతి చౌదరి భారతీయ బుధవారం జనతా పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్.,హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ సమక్షంలో వారిద్దరు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు విలేకర్ల సమావేశం లోమాట్లాడారు. బీజేపీ విధి విధానాలు రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాయని వారు పేర్కొన్నారు. ప్రధాని మోదీని వరుసగా ప్రజలు ఎన్నుకుంటున్నారని చెప్పారు. బీజేపీ.. ఎలా దినదినాభివృద్ధి చెందుతుందో చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలన్నారు. బీజేపీని తాము మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. హర్యానా కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకోన్న విపరీత ధోరణలను ఈ సందర్భంగా వారు సోదాహరణగా వివరించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం.. హర్యానా వికాస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ జెండాను వదిలి.. బీజేపీ జెండాను చేతిలోకి తీసుకోవాలంటూ ఈ సందర్భంగా తమ మద్దతుదారులకు వారు పిలుపునిచ్చారు. హర్యానాలో వరుసగా మూడోసారి బీజేపీ గెలిపించేందుకు సిద్ధం కావాలంటూ మద్దతుదారులకు కిరణ్ చౌదరి, శృతి చౌదరి సూచించారు. మరోవైపు కిరణ్ చౌదరి.. హర్యానా మాజీ సీఎం బన్సీలాల్ కోడలు. ప్రస్తుతం ఆమె బివానీ జిల్లాలోని తోషమ్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇక హర్యానా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా శృతి చౌదరి ఉన్నారు. అయితే వీరిద్దరు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం విధితమే. ఈ మేరకు రాజీనామా లేఖను ఆ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు పంపారు.

# ఆర్టీసీ ఆర్ఎంగా బాధ్యతలు స్వీకరించిన సరిరామ్

**ఖమ్మం, (జనం సాక్షి):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా ఏ.సరిరామ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆర్ ఎం గా పనిచేసిన సిహెచ్ వెంకన్న ఉద్యోగున్నతి పై చీఫ్ మెకానికల్ ఆఫీసర్ గా కేంద్ర కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కొత్తగా ఉద్యోగున్నతిపై ఖమ్మం రీజినల్ మేనేజర్ గా వచ్చిన సరి రామ్ కు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసీని ఆదరించాలని కోరారు.



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20 జూన్ 2024

## కరీంనగర్ బస్ స్టేషన్‌లో పుట్టిన
# చిన్నారికి జీవితకాలం ఉచిత బస్‌పాస్





- ప్రకటించిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం
- డెలివరీ చేసి మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బందికి ఘన సన్మానం

**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. కరీంనగర్ బస్ స్టేషన్ లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్‌భవన్‌లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ నెల 16న కూమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్ కు వచ్చారు. ఆమెకు బస్‌స్టేషన్ లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్పూర్తితో వ్యవహారించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ లెసన్స్ ప్రసారానికి చేసేందుకు టి-సాట్ సిద్ధం

- జూన్ 20 నుండి 30వ తేదీ వరకు విద్య ఛానల్ లో ప్రసారాలు
- తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు
- జూలై మొదటి వారంలో ప్రారంభం కానున్న రెగ్యులర్ పాఠాలు
- టి.సాట్-సాఫ్ట్ నెట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ లోని పాఠశాల విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు టి-సాట్ సిద్ధమైంది. ఈ నెల 20వ తేదీ గురువారం నుండి డిజిటల్ పాఠాలు టి-సాట్ విద్య ఛానల్ లో ప్రసారం కానున్నాయి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:05 గంటల వరకు ప్రసారాలు కొనసాగనున్నాయి. టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రసారాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కు ఆధునిక సాంకేతికతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనలో భాగంగా డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్రిడ్జి కోర్స్ లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆదివారం మినహాయించి తొమ్మిది రోజుల పాటు పాఠ్యాంశ ప్రసారా లుంటాయన్నారు. అరగంట నిడివిగల పాఠ్యాంశాలు ఉదయం పది గంటలకు మూడవ తరగతి విద్యార్థుల నుండి ప్రారంభమై పదవ తరగతి విద్యార్థుల వరకు డిజిటల్ పాఠాలు కొనసాగుతాయని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. డిజిటల్ లెసన్స్ మ్యాథ్స్, హిందీ, ఇంగ్లీష్, సైన్స్ తో పాటు మిగతా సబ్జెక్ట్ ల్లో రోజుకు మూడు గంటలు తొమ్మిది రోజులు పాటు 27 గంటలు ప్రసారమౌతాయన్నారు. మూడు భాషల్లో సిద్ధమైన లెసన్స్ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలోని సైట్ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ) తయారు చేసిన పాఠ్యాంశాల షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా పాఠశాలలకు చేరిందని గుర్తు చేశారు. ఆఫ్ లైన్ లో రెగ్యులర్ గా ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు అనుబంధంగా ఈ డిజిటల్ పాఠ్యాంశాల ప్రసారాలు కొనసాగను న్నాయని సీఈవో స్పష్టం చేశారు. జూన్ మొదటి వారంలో పాఠశాల విద్యాశాఖ అందించే రెగ్యులర్ షెడ్యూల్ పాఠ్యాంశా లకు సంబంధించిన వివరాలను అందించ నున్నామని, విద్యార్థులు- వారి తల్లిదం డ్రులు డిజిటల్ పాఠ్యాంశాల ప్రాధాన్యతను గుర్తించాలని సీఈవో సూచించారు.

# సర్వీస్ నుండి ఎస్ఐ భవాని సేన్ తొలగింపు

- మహిళా కానిస్టేబుల్ పై లైంగిక దాడి ఘటనపై అధికారుల సీరియస్..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** మహిళా పోలీస్ కానిస్టేబుల్‌పై లైంగిక దాడులకు పాల్పడినందుకు గాను కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఏ.వి.రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న పీ.వీ.ఎస్ భవాని సేన్, కాళేశ్వరం పోలీస్ స్టేషన్ బిల్డింగ్లో రెండో అంతస్తులో నివాసం ఉంటున్నాడు, అదే పిఎస్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో మహిళ హెడ్ కానిస్టేబుల్ నివాసం ఉంటుంది. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ బిల్డింగ్ అనేది లక్ష్మీ పంప్ హౌస్ వద్ద ఉంది. ఈ నెల 15న దాదాపు రాత్రి 10 గంటలకు బాధిత మహిళా హెడ్ కానిస్టేబుల్ తన విధి నిర్వహణ ముగించుకొని ఇంటికి వెళ్లింది. అదే రోజు సుమారు రాత్రి ఒంటిగంట సమయంలో ఎస్సై భవాని సేన్ అక్రమంగా కిటికీలోంచి మహిళా హెడ్ కానిస్టేబుల్ గదిలోకి చొరబడి, బాధిత మహిళ హెడ్ కానిస్టేబుల్ పై అత్యాచారానికి యత్నించాడు. నిద్రలోంచి మేల్కొన్న బాధితురాలు ఎస్సైని ప్రతిఘటించింది, అయినప్పటికీ వినకుండా తన సర్వీస్ రివాల్వర్ తో బాధితురాన్ని బెదిరించి ఆమెను గాయపరిచి, అత్యాచారానికి పాల్పడి, బయటికి వెళుతూ ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బాధితురాలిని బెదిరించాడు. అంతకుముందు సుమారు 20 రోజుల క్రితం మహిళా హెడ్ కానిస్టేబుతో కలవాలని రాత్రి 10 గంటలకు ఫోన్ చేసి తన కాలు స్లీప్ అయ్యి జారిపడ్డానని, కాలికి గాయం అయిందని, తన గదికి రావాలని అభ్యర్థించగా వెంటనే బాధితురాలు ఎస్ఐ గదిలోకి వెళ్ళింది. ఇదే అదునుగా భావించిన ఎస్సై ఆమెను లైంగికంగా ప్రలోభ పెట్టడంతో, ఎస్సై ఉద్దేశాన్ని గుర్తించిన బాధితురాలు అతని తోసివేసి తన గదిలోకి వెళ్లింది. అనంతరం ఈ వేధింపుల నుంచి తప్పించుకునేందుకు బాధితురాలు అద్దెగది కోసం వెతుకుతున్న క్రమంలో ఈ నెల 15న ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఘటనపై బాధిత మహిళ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కాళేశ్వరం పోలీసు స్టేషన్ లో 449, 376(2)(ఏ) (ఎ) 324, 506, ఐ.పి.సి కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా భూపాలపల్లి ఎస్డీపీఓ సంపత్ రావును జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నియమించారు. ఈ మేరకు డీఎస్పీ ఘటన పై విచారణ జరుపగా, ఆరోపణలు నిజమని తేలడంతో బాధిత మహిళను మెడికల్ ఎగ్జామినేషన్ కోసం ఆసుపత్రికి తరలించారు. ఎస్సై భవాని సేన్ దగ్గర ఉన్న సర్వీస్ రివాల్వర్, పది బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై భవాని సేన్ ను అరెస్టు చేసి, భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ అడిషనల్ కోర్టు ఎదుట హాజరు పరిచారు. ఇదిలా ఉండగా నిందితుడు భవాని సేన్ ఇంతకుముందు ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పని చేస్తున్న సమయంలో పోలీసు ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతికి మెటీరియల్ ఇప్పిస్తానని ఆఫీసుకు పిలిపించి, ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడగా, యువతి ఫిర్యాదు మేరకు అదే రెబ్బెన పి.ఎస్ లో 354 సెక్షన్ ప్రకారం కేసు నమోదు అవ్వగా, ఉన్నతాధికారులు విచారణ జరిపి, ఎస్సై భవాని సేన్ ను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆ కేసు ఆసిఫాబాద్ కోర్టులో ట్రయల్ లో ఉంది. కాళేశ్వరం మహిళా హెడ్ కానిస్టేబుల్ అత్యాచార ఘటనపై చట్టపరమైన చర్యలకై మల్టీజోన్ - 1 ఐజి ఏ.వి రంగనాథ్ కి ఎస్పీ కిరణ్ ఖరే సమగ్ర నివేదిక పంపగా, సదరు ఎస్. ఐ తన హోదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్ల పై లైంగిక దాడులకు పాల్పడినట్లుగా ఆరోపణలు రావడంతో పాటు ఎస్.ఐ తరుచుగా లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠ దిగజార్చే విధంగా ఉండడంతో ఎస్. ఐ పై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుండి శాశ్వతంగా తొలగిస్తునట్లుగా మల్టీ 1జోన్ ఐజీ ఏ. వి. రంగనాథ్ వెల్లడించారు.

# నెహ్రూ జూపార్క్ తరలింపు పుకార్లే

- పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ చీఫ్ మోహన్ పర్గేన్

**హైదరాబాద్, జూన్19 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను షాద్ నగర్‌కు తరలిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అది పూర్తి అవాస్తవమని పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ చీఫ్ మోహన్ పర్గేన్ తెలిపారు. జూపార్క్ తరలింపు ప్రక్రియ అంత సులువుగా జరగదని, ఈ ఊహాగానాలన్నీ పుకార్లు మాత్రమేనని కొట్టిపారేశారు. వాటికి సంబంధించిన నూతన స్థల ప్రతిపాదనల అనుమతులు, నిర్ణయాలు సెంట్రల్ జూ అథారిటీ ఢిల్లీ నుంచి తీసుకోవాలన్నారు. జూను తరలించడం ఆచరణాత్మకంగా చాలా సవాలుతో కూడుకున్నదని చెప్పారు. 1963లో స్థాపించిన ఈ జూ పార్క్ ఇటీవలే 60 ఏళ్లు పూర్తి చేసుకున్నదని తెలిపారు. ఇప్పటివరకు లక్షల మంది సందర్శకులకు ఆహ్లాదం పంచిన ఈ పార్క్ ప్రస్తుతమున్న చోటినుంచి మరే ఇతర ప్రదేశానికి తరలించాలనే ప్రతిపాదన కూడా తమకు లేదన్నారు.

# కోట్లలో వసూళ్లు చేసి బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ

**హైదరాబాద్, జూన్19 (జనంసాక్షి) :** సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసి ఓ కంపెనీ బోర్డు తిప్పేసింది. ఈ ఘటన గచ్చిబౌలిలో చోటుచేసుకుంది. రైల్ వరల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో దేశవ్యాప్తంగా గచ్చిబౌలితో పాటుగా ఐదు బ్రాంచ్ లు ఓపెన్ చేసింది. ఉద్యోగాలు ఇస్తామంటూ 800 మంది నిరుద్యోగుల దగ్గర సెక్యూరిటీ డిపాజిట్లు వసూలు చేసింది. ఒక్కో ఉద్యోగి దగ్గర రూ.40 నుంచి 50వేల రూపాయలు వసూలు చేసింది ఈ సంస్థ. ఒక్క గచ్చి బౌలిలోనే దాదాపుగా 40 లక్షల రూపాయల వసూలు చేసింది. రూ. 5 కోట్ల రూపాయలు వసూలు కాగానే కంపెనీ బోర్డు తిప్పేసింది. కంపెనీ క్లోజ్ చేశామంటూ యాజమాన్యం నిరుద్యోగులకు షాకిచ్చింది. కంపెనీ చేసిన మోసంతో దాదాపుగా 100 మంది ఉద్యోగులు రోడ్డు మీద పడ్డారు. దీంతో బాధితులంతా రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్‌ఎండీ నుంచి అక్రమ మట్టి దందా

- మంత్రి మౌనం వెనుక అంతర్యమేంటి?
- బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, జూన్ 19 (జనం సాక్షి) : కరీంనగర్ తలాపున ఉన్న లోయర్ మానేర్ డ్యామ్ నుండి దళారులు, కాంట్రాక్టర్ అక్రమంగా మట్టిని తరలిస్తూ అందులో రోజు వచ్చే ఆదాయం నుండి స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఎస్.అర్.ఎస్.పి అధికారులకు దళారులు ముడుపులు ముట్టజెప్పి బేరం కుదుర్చుకొని మట్టిని అక్రమంగా తరలిస్తూ మట్టి దందాకు తెరలేపి ప్రతి రోజు లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. కరీంనగర్ లోని మెడికల్ కాలేజీ పనుల కోసమై మట్టి అవసరం కాగా సదరు దళారిలు, కాంట్రాక్టర్ సంబందిత ఇరిగేషన్ శాఖ అధికారులతో పర్మిషన్ తీసుకొని ఎల్.ఎం.డి నుండి మట్టిని తరలించేందుకు ఒప్పందం చేసుకున్నారని, ఆ దళారిలు ఒక కాంట్రాక్టర్ తో చేతులు కలిపి మెడికల్ కాలేజీకి ఎంతైతే మట్టి అవసరం ఉందో అంత మట్టిని తరలించాక కూడా ఇంకా అదనంగా ప్రతి రోజు మట్టిని తరలిస్తూ దళారిలు, కాంట్రాక్టర్ జేబులు నింపుకోవడమే కాకుండా ఎస్.అర్.ఎస్.పి అధికారులైన ఈ.ఈ , ఏ.ఈ లకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రతి రోజు ముడుపులు ముట్టజేప్పుతూ బేరం కుదుర్చుకొని దళారులు, కాంట్రాక్టర్ దందా కొనసాగిస్తూ అక్రమంగా ప్రతి రోజు లక్షలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని మంత్రి పొన్నం ప్రభాకర్ మౌనంగా ఉండడం వెనుక అనేక అనుమానాలు రేకేతిస్తున్నాయని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కనుసన్నల్లో అతని అనుచరులు మట్టి దందాను నడిపి అక్రమంగా కోట్లు సంపాదించిన విషయం అందరికి విదితమేనని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కనుసన్నల్లో మట్టి దందా నడుస్తుంటే చూస్తూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని బేతి మహేందర్ రెడ్డి వాపోయారు. మెడికల్ కాలేజీ పనుల కోసం మట్టి పర్మిషన్ తీసుకున్నది గోరంత అయితే అక్రమంగా మట్టిని తరలిస్తున్నది మాత్రం కొండంత అని, ఇలాగే ఎల్.ఎం.డి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయంలో సదరు దళారీలు, కాంట్రాక్టర్, ఎస్.అర్.ఎస్.పి అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా మట్టి దందాను తక్షణమే నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని, లేనిపక్షంలో కోర్టులను ఆశ్రయించి బీజేపీ ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తానని హెచ్చరించారు.

# డబ్బులివ్వకుండానే వృద్ధుడి భూమి రిజిస్ట్రేషన్

- పెద్దపల్లి ఏసీపీ తీరుపై ఆందోళన





**టేకుమట్ల, జూన్ 19 (జనంసాక్షి) :** డబ్బులివ్వకుండానే ఓ వృద్ధుడి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న పెద్దపల్లి ఏసిపి టేకుమట్ల మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు ఇటుకాల రాయమల్లు సర్వే నెంబర్ 63/అ/1-62/ఇ/1లో ఉన్న 39 గుంటల భూమిని రూ.13.65 లక్షలకు పెద్దపల్లి ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న అదే గ్రామానికి చెందిన గజ్జి కృష్ణ(ఏసిపి) తన భార్య రాధిక పేరుతో కొనుగోలు చేశారు. ఒప్పందం ప్రకారం మొదట రూ.7 లక్షలు చెల్లించి, రిజిస్ట్రేషన్ సమయంలో మిగతా రూ.6.65 లక్షలు ఇవ్వాల్సి ఉంది.కాగా రిజిస్ట్రేషన్ రోజు డబ్బులు తీసుకు వచ్చారు కానీ,వృద్ధుడికి ఇయ్యలేదు.సంతకం పెట్టిన తర్వాత ఇస్తామని చెప్పి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఇంటికి వచ్చి ఇస్తామని చెప్పి బోర్ రిపేర్ చేసిన తర్వాతనే అన్ని డబ్బులు ముట్టచెప్తానని చెప్పగా బాధితులు మళ్లీ డబ్బులు ఇయ్యమని ఇంటికి పోతే మొదట ఇస్తా అన్నడు.. తర్వాత ఇవ్వనుపో అన్నడు...పోలీసులకు ఎమ్మెల్యేకు పలుమార్లు కలిసి వాళ్ళ బాధ చెప్పుకున్న కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదనతో బంధువులతో కలిసి పురుగుల మందు డబ్బాతో బాధిత వృద్ధుడి ధర్నా చేశారు.తమకు న్యాయం చేయాలనీ బాధితుడు రాయమల్లు కోరారు.బాధితుడు రాయమల్లు కు టేకుమట్ల మండల రైతులు, ప్రజలు మద్దతు తెలిపారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- వరుస ఘటనలే ఇందుకు నిదర్శనం
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, జూన్ 19 (జనంసాక్షి) :** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనేటందుకు వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గడిచిన వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్‌లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నది. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్‌ను భక్షించే దుర్ఘటన భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్‌ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.




# విద్యతోనే అంతరాలు దూరం

- మెదక్ జిల్లాలో బడిబాటలో మంత్రి కొండా

**మెదక్, జూన్ 19 (జనంసాక్షి) :** బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్‌బుక్స్, దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యతోనే సమాజంలోని అంతరాలు పోతాయన్నారు. ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించేది విద్య మాత్రమేనని స్పష్టం చేశారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పుః ప్రారంభమైన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశామన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370